



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

శ్రమశక్తి విధానంలో మనుస్మృతి ప్రస్తావన... 'రాజ్యాంగానికే అవమానం'

ట్రంప్‌ను ఎదుర్కొనే ధైర్యం మోదీకి లేదు

చాబహార్ పోర్ట్‌పై 6 నెలల గడువు పెంపు 05

సంపుటి 28, సంచిక: 130 | శుక్రవారం | 31-10-2025 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00

# జలదిగ్బంధంలో వరంగల్





## మున్నేరుకు వరదముప్పు

● మొంథా తుఫాన్ ధాటికి వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, నల్లగొండ, ఖమ్మం అతలాకుతలం ● నేలకొరిగిన కోతకొచ్చిన పంటలు ● రైతుకు తీవ్ర నష్టం ● ప్రాథమిక అంచనాల ప్రకారం 4,47,864 ఎకరాల్లో పంటనష్టం ● కోతకు గురైన రహదారులు.. పలుచోట్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ● నీటమునిగిన మెదక్ జిల్లాలోని వనదుర్గాదేవి ఆలయం

**నేడు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే**

ప్రజాపక్షం/హైదరాబాద్/హనుమకొండ/ఖమ్మం

మొంథా తుఫాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు తెలంగాణలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. ఈ వానల కారణంగా ఉమ్మడి జిల్లాలైన వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, నల్లగొండ, ఖమ్మం తదితర జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ఈ వర్షపు నీరు చేరడంతో ఆయా ప్రాంతాల్లోని రహదారులు జలమయం అయ్యాయి. మరోవైపు కోత దశకు వచ్చిన పంటలు నేలకొరిగాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక అంచనాల ప్రకారం 4,47,864 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లింది. మరికొన్ని చోట్ల రహదారులపై వరద చేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వరంగల్ జలదిగ్బందంలో చిక్కుకుంది. హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లోని పలు కాలనీల చెరువులను తలపిస్తున్నాయి. ఖమ్మంలో మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. 28 అడుగులకుపైగా ప్రవాహం పెరగడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ఉధృతికి పరిసర ప్రాంతాల్లోని పలు కాలనీలు ముంపునకు గురయ్యాయి. మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గామాత ఆలయం మళ్లీ నీటమునిగింది. భారీ వర్షాలకు వరంగల్ నగరం జలదిగ్బంధంలో చిక్కుకుపోగా, వరంగల్ హనుమకొండను అనుసంధానం చేసే హంటర్ రోడ్డులో బొంది వాగు ఉప్పొంగడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు రోడ్డు వద్ద నాలా ఉధృతంగా ప్రవహించడంతో వరంగల్ హనుమకొండకు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.హన్మకొండలోని ఊర చెరువు తెగడంతో సంతోషిమాత కాలనీ డికె నగర్, ఎన్ఎన్ నగర్, మైసయ్య నగర్, సమ్మయ్య నగర్,

తరువాయి 2లో



## జిన్‌పింగ్‌తో భేటీ అద్భుత విజయం

● చైనాపై విధించిన సుంకాలు తగ్గిస్తా
● అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన

**ఎయిర్ ఫోర్స్ వన్ (ప్రయాణిస్తున్న సమయంలో) :** చైనాపై విధించిన సుంకాలను తగ్గించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. చైనా అధ్యక్షుడు క్సీ జిన్‌పింగ్‌తో జరిగిన ముఖాముఖి భేటీని అద్భుత విజయంగా వర్ణించారు. అరుదైన భూలోహాలను ఎగుమతి చేయడానికి, అలాగే అమెరికన్ సోయాబీన్ల కొనుగోళ్లను తిరిగి ప్రారంభించడానికి బీజింగ్ అంగీకరించిందని ట్రంప్ గురువారం తెలిపారు. ఎయిర్ ఫోర్స్ వన్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ, ఫెంటానిల్ తయారీలో ఉపయోగించే రసాయనాలను విక్రయించినందుకు ప్రతిగా, ఈ ఏడాది ప్రారంభంలో విధించిన 20 శాతం సుంకాన్ని 10 శాతానికి తగ్గిస్తామని చెప్పారు. దీంతో చైనాపై ఉన్న మొత్తం సుంకాల భారం 57 శాతం నుండి 47 శాతానికి పడిపోతుందని వివరించారు. 'ఉత్తమమైన భేటీలకు 0 నుండి 10 వరకు స్కేల్‌ను నిర్ణయిస్తే, ఈ సమావేశానికి నేను 12 పాయింట్లు ఇస్తాను' అని ట్రంప్ అన్నారు. తాను వచ్చే ఏప్రిల్‌లో చైనాకు వెళతానని, ఆ తర్వాత జిన్‌పింగ్ అమెరికా వస్తారని పేర్కొన్నారు. అలాగే, అధునాతన కంప్యూటర్ చిప్స్ ఎగుమతిపై చర్చించామని, ఈ విషయంపై నీవిడియా సంస్థ చైనా అధికారులతో చర్చలు జరపనుందని వివరించారు. చైనాతో వాణిజ్య ఒప్పందంపై సంతకం చాలా త్వరలోనే జరగవచ్చని ట్రంప్ అన్నారు. ఇందుకు చెప్పుకోదగిన అడ్డంకులు ఏవీ లేవని ట్రంప్ అన్నారు. ఇలావుంటే, దక్షిణ కొరియాలో జిన్‌పింగ్‌తో 100 నిమిషాల పాటు

తరువాయి 12లో

## ముంపు ప్రాంతాల్లో శాశ్వత చర్యలు చేపట్టాలి

● ప్రభుత్వం వెయ్యి కోట్లు కేటాయించాలి : సిపిఐ డిమాండ్
● వరంగల్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

ప్రజాపక్షం/హనుమకొండ

వరంగల్ నగరంలోని ముంపు ప్రాంతాల్లో శాశ్వత చర్యలు చేపట్టాలని అందుకు ప్రభుత్వం వెయ్యి కోట్లు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన నగరంలోని పలు ప్రాంతాలను సిపిఐ బృందం గురువారం సందర్శించింది. నగరంలోని హనుమకొండ బస్టాండ్, ములుగు రోడ్, హనుమాన్ నగర్, పలువేల్పుల, గోపాల్ పూర్, సమ్మయ్య నగర్,

తరువాయి 2లో





## ప్రాణనష్టం జరగనీయొద్దు

● తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు
● ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యం
● కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మొంథా తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ కూడా ప్రాణనష్టం జరగకుండా చూడాలని, పశువులకు ఆపద రాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, ముంపు గ్రామాలు, కాలనీల్లో ఉంటున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన సహాయం అందించాలని ఆదేశించారు. మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ రెడ్డి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డిజిపి బి.శివధర్ రెడ్డి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి,

తరువాయి 2లో

## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం నేడు

ప్రజాపక్షం/హైదరాబాద్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భారత క్రికెట్ జట్టు మాజీకెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ శుక్రవారం మధ్యాహ్నం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఆయన తొలి మంత్రి కాబోతున్నారు. మధ్యాహ్నం 12:15 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఇందుకు సంబంధించి రాజ్‌భవన్‌లో ఏర్పాట్లు చేశారు. తెలంగాణలో 18 మంది మంత్రులకు అవకాశం ఉండగా ప్రస్తుతం 15మంది ఉన్నారు. మరో ముగ్గురికి అవకాశం ఉన్నప్పటికీ మూడవ దఫా జరుగుతున్న మంత్రి వర్గం విస్తరణలో కేవలం అజారుద్దీన్ మాత్రమే మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అజారుద్దీన్‌తో పాటు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్‌లను ఎంఎల్‌సిగా ప్రభుత్వం నామినేట్ చేయగా, గవర్నర్ ఆమోదించాల్సి ఉంది.

**అజాహర్‌పై బిజెపి కుట్రలు : భట్టి**

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్‌ను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకోకుండా బిజెపి కుట్రలు చేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క విమర్శించారు. కుట్రలో భాగంగా ఎన్నికల కమిషన్‌కు బిజెపి ఫిర్యాదు చేసిందన్నారు. 'అజారుద్దీన్ దేశ క్రికెట్ జట్టుకు సుదీర్ఘ కాలం కెప్టెన్‌గా వ్యవహరించారు. క్రికెట్‌లో

తరువాయి 2లో




## కొత్త సిజెఐ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం

● 53వ సిజెఐగా ప్రమాణం చేయనున్న జస్టిస్ సూర్యకాంత్



**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి అవసరమైన ప్రక్రియ పూర్తయ్యింది. సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో సుప్రీంకోర్టు 53వ సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. నవంబరు 24న సిజెఐగా ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టబోతున్న తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ నిలవనున్నారు. జస్టిస్ సూర్యకాంత్‌కు అభినందలు తెలుపుతూ కేంద్ర న్యాయమంత్రి

తరువాయి 12లో

## రాష్ట్రంలో బిజెపి ఆటలు సాగవు

● గత బిఆర్ఎస్ ప్రభుత్వ అప్పులు, కేంద్ర సర్కార్ కుట్రలతో తెలంగాణకు తిప్పలు
● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




ప్రజాపక్షం/హుజూర్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడానికి గత ప్రభుత్వాలు చేసిన అప్పులు ఒక కారణమైతే, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అనాథగా చేసేందుకు కుట్రలు పన్నుతుండటం మరో కారణమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రాష్ట్రంలో వారి ఆటలు సాగవని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి సిపిఐ పూర్తి మద్ధతు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని


తరువాయి 2లో

### ప్రజా ఉద్యమాల పునరుజ్జీవంతోనే మార్పు

సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి

ప్రస్తుతం దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న రాజకీయ సవాళ్లు మతోన్మాదం, పెట్టుబడి ఆధిపత్యం, కార్పొరేట్ శక్తుల దోపిడీ వంటి వాటికి పరిష్కారం కమ్యూనిజం మాత్రమేనని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. సామ్రాజ్యవాద లౌకిక శక్తులన్నీ ఐక్యంగా ప్రజా ఉద్యమాలను పునర్జీవింప చేయడమే మార్పుకు కారణం అవుతుందని

తరువాయి 2లో





## చిన్నారుల నిర్బంధం పోలీస్ కాల్పుల్లో నిందితుడు హతం

**ముంబయి :** ముంబయిలో ఆడిషన్స్ కోసం వచ్చిన చిన్నారులను ఓ వ్యక్తి బంధించాడు. ఈ ఘటనలో 17 మంది చిన్నారుల సహా 19 మందిని పోలీసులు రక్షించగా.. ఈ క్రమంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నిందితుడు హతమయ్యాడు. రెస్క్యూ ఆపరేషన్ సమయంలో నిందితుడు కాల్పులు జరిపాడని, దీంతో ఎదురు కాల్పులు జరపాల్సి వచ్చిందని పోలీసులు వెల్లడించారు. తీవ్ర గాయాలైన అతడిని ఆసుపత్రికి

తరువాయి 12లో

## దారి మార్చారని బీమా తిరస్కరించొద్దు

● ప్రమాదం జరిగినప్పుడు యజమాని లేదా ఆపరేటర్‌ను ప్రత్యక్ష బాధ్యత నుంచి రక్షించడమే బీమా పాలసీ ఉద్దేశ్యం
● సుప్రీంకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ :** ప్రమాదానికి గురైన వాహనం మార్గం విచలనం (రూట్ డీవియేషన్) కారణంతో, అది పర్మిట్‌ను ఉల్లంఘించిందని బీమా కంపెనీలు ప్రమాద బాధితులకు పరిహారాన్ని తిరస్కరించలేవని గురువారం సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రస్తుత విషయంలో బీమా పాలసీ ఉద్దేశ్యం అటువంటి ఊహించని లేదా దురదృష్టకర సంఘటన జరిగినప్పుడు యజమాని లేదా ఆపరేటర్‌ను ప్రత్యక్ష బాధ్యతనుండి రక్షించడమేనని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కరోల్, ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం చెప్పింది. 'ప్రమాదం పర్మిట్ పరిధికి

తరువాయి 12లో




## హెచ్-1బి వీసా ఆటోమేటిక్ పొడిగింపు రద్దు

భారత వలసదారులు, ఐటి ఉద్యోగులు, విదేశీ కార్మికులపై తీవ్ర ప్రభావం




**వాషింగ్టన్:** హెచ్1బి వీసా ఫీజును 1 లక్ష డాలర్లకు పెంచిన కొన్ని వారాలకే, అమెరికా ప్రభుత్వం విదేశీయుల పని అనుమతుల ఆటోమేటిక్ పొడిగింపును రద్దు చేసింది. ఈ నిర్ణయం భారత వలసదారులు, ఐటి ఉద్యోగులు, విదేశీ కార్మికులపై తీవ్ర ప్రభావం చూపనుంది. అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం (డిహెచ్ఎస్) విడుదల చేసిన ప్రకటనలో, విదేశీయుల ఉద్యోగ అనుమతులు పొడిగించే ముందు తగిన విధంగా పరిశీలన, భద్రతా ధృవీకరణ జరగడం అవసరమని పేర్కొంది. కొత్త నిబంధనల ప్రకారం,

తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS

## బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో 18 ఉగ్రవాదుల కాల్చివేత

**క్వెట్టా :** నిరసనలు, ప్రదర్శనలు, హింసాత్మక ఘటనలతో అట్టుడుకుతున్న బలోచిస్తాన్ ప్రావిన్స్‌లో జరిగిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 18 మంది ఉగ్రవాదులను హతమార్చినట్లు పాకిస్తాన్ సైన్యం గురువారం ప్రకటించింది. నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ఆపరేషన్లను నిర్వహించినట్లు తెలిపింది. సైన్యంలోని ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పిఆర్) విడుదల చేసిన ప్రకటనలో, బుధవారం రాత్రి క్వెట్టా జిల్లాలోని చిల్తాన్ పర్వత ప్రాంతంలో, అదే విధంగా కేచ్ జిల్లాలోని బులేదా ప్రాంతంలో రెండు వేర్వేరు ఇంటెలిజెన్స్ ఆధారిత ఆపరేషన్లు జరిగాయి. ఉగ్రవాదులు తమతమ స్థావరాల్లో ఉన్నప్పుడు భద్రతా బలగాలు దాడి చేశాయి. ఉగ్రవాదులు ఎదురుకాల్పులకు దిగారు. కాల్పుల అనంతరం చిల్తాన్‌లో 14 మంది ఉగ్రవాదులు, కేచ్‌లో మరో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ ప్రాంతాల నుంచినుండి ఆయుధాలు, మందుగుండు సామగ్రి మరియు పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పాకిస్తాన్ సైన్యం తెలిపింది. ఆ ప్రాంతంలో ఇంకా దాగి ఉన్న ఉగ్రవాదులను పూర్తిగా నిర్మూలించేందుకు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు పేర్కొంది.



## విద్యుత్ వ్యవస్థలపై రష్యా దాడులు

### ఉక్రేన్ ఆరోపణ.. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కీవ్ :** తమ విద్యుత్ మౌలిక సదుపాయాలపై రష్యా భారీ డ్రోన్, క్షిపణి దాడులు కొనసాగిస్తున్నదని ఉక్రేన్ ఆరోపిస్తున్నది. తాజా దాడి కారణంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలు, పరిమితులు తప్పలేదని పేర్కొంది. ఈ దాడులను వ్యవస్థీకృత 'ఇంధన ఉగ్రవాదం'గా అభివర్ణించింది. తీవ్ర చలి కాలం సమీపిస్తున్న వేళ రష్యా దాదాపు ప్రతిరోజూ ఉక్రేన్ విద్యుత్ వ్యవస్థపై దాడులు చేస్తోందని ఉక్రేన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ విమర్శించారు. కాగా, తాజా దాడుల్లో కనీసం ఇద్దరు మరణించగా, 2 నుండి 16 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు సహా 17 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. వారి ప్రకటనను అనుసరించి, ప్రకారం, రష్యా ఈ దాడిలో 650కి పైగా డ్రోన్లు, 50కిపైగా వివిధ రకాల క్షిపణులు ప్రయోగించింది. ఉక్రేన్ నగరాలు నీటి సరఫరా, కాలువలు, వేడి వ్యవస్థలు వంటి మౌలిక సదుపాయాలను నిర్వహించడానికి కేంద్రీకృత ప్రజా వ్యవస్థలను ఉపయోగిస్తాయి. విద్యుత్ అంతరాయం వాటి పనితీరును పూర్తిగా నిలిపేస్తుంది. అందుకే, విద్యుత్ వనరులను దెబ్బతీయడానికి రష్యా ప్రయతిస్తున్నదని ఉక్రేన్ ఆరోపిస్తున్నది. ప్రజల మనోధైర్యాన్ని దెబ్బతీయడం, అలాగే ఆయుధ తయారీ, యుద్ధ సంబంధిత కార్యకలాపాలను అడ్డుకోవడమే రష్యా ప్రధాన లక్ష్యంగా పేర్కొంటున్నది. రష్యా తన పొరుగు దేశంపై పూర్తి స్థాయి ఆక్రమణ ప్రారంభించి దాదాపు నాలుగేళ్లు కావస్తున్న విషయం తెలిసిందే.

## ఆండ్రూస్ నివేదిక తప్పులతడక

### ఐక్యరాజ్య సమితిలో భారత్ విమర్శ.. ఆధారరహిత ఆరోపణలు చేశారని ఆగ్రహం



**జనరల్ అసెంబ్లీ, ఐక్యరాజ్యసమితి:** మయన్మార్‌లో మానవ హక్కుల పరిస్థితిపై ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి థామస్ ఆండ్రూస్ సమర్పించిన నివేదికను తప్పులతడకగా భారత్ అభివర్ణించింది. ఇందులో ఆధారరహిత ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆగ్నేయాసియా దేశం నుండి వచ్చిన శరణార్థులు పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని ఆ నివేదికలో పేర్కొన్నారు. అయితే, పక్షపాతంతో కూడిన దృష్టితో చేసిన విశ్లేషణగా దీనిని భారత్ పేర్కొంది. ఈ నివేదికను ఖండిస్తున్నట్లు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలోని సాధారణ సభ మూడవ కమిటీలో జరిగిన ఇంటరాక్టివ్ చర్చలో మయన్మార్‌లో మానవ హక్కుల పరిస్థితిపై భారతదేశం తరఫున పార్లమెంటు సభ్యుడు దిలీప్ సైకియా ప్రకటన చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఆండ్రూస్ తన నివేదికలో ప్రస్తావిస్తూ, జమ్మూకశ్మీర్‌లో హిందూ పర్యాటకులపై జరిగిన ఆ దాడి అనంతరం, మయన్మార్ శరణార్థులు భారత్‌లో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని ఆరోపించారు. నిజానికి ఆ దాడిలో మయన్మార్ పౌరులు ఎవరూ పాల్గొనకపోయినా, వారు తీవ్ర వివక్షకు గురవుతున్నారని పేర్కొన్నారు. భారత్‌లోని శరణార్థులను అధికారులు పదేపదే పిలిపించి, నిర్బంధించి, విచారణ పేరుతో వేధించారని, జైలుశిక్ష తప్పదని భయపెట్టారని ఆండ్రూస్ నివేదిక తెలిపింది. ఈ ఆరోపణలను ఖండిస్తున్నట్లు, పహల్గామ్ ఉగ్రదాడి మయన్మార్ నుండి తరలివచ్చిన ప్రజలపై ప్రభావం చూపిందని చెప్పడం పూర్తిగా అసత్యమని సైకియా అన్నారు. ఇలాంటి పోల్చికలతో కూడిన, ఏకపక్ష విశ్లేషణను తిరస్కరిస్తున్నామని, నిజానికి వివిధ దేశాల నుంచి వస్తున్న శరణార్థుల్లో తీవ్రవాదం ప్రమాదకర స్థాయిలో ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి సహజంగానే చట్టం, శాంతి, భద్రతాపరమైన అంశాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఎవరూ ధ్రువీకరించని అంశాలపైగాని, వాస్తవాలను వక్రీకరించే ఒక వర్గం మీడియా కథనాలపైగాని ఆధారపడి నివేదికలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. భారత్‌లో అన్ని మతాల వారు నివసిస్తున్నారని, వారిలో ముస్లింలు 20 కోట్ల మంది ఉన్నారని సైకియా అన్నారు. ఇది ప్రపంచ ముస్లింలలో దాదాపు 10 శాతమని వివరించారు. మయన్మార్‌తో భారత్‌కు దశాబ్దాలుగా సత్సంబంధాలు ఉన్నాయని, అక్కడ శాంతి, స్థిరత్వం, ప్రజాస్వామ్యానికి దారి చూపే అన్ని చర్యలను మద్దతు ఇస్తూనే ఉందని అన్నారు. ఈ ఏడాది మార్చిలో భూకంపం సంభవించిన వెంటనే, భారత్ 'ఆపరేషన్ బ్రహ్మ'ను ప్రారంభించి, 1,000 మెట్రిక్ టన్నులకుపైగా సహాయక సామగ్రిని పంపించిందని, వైద్య బృందాలను పంపిందని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య అనుమానాలు రేకెత్తించే రీతిలో నివేదికలు దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

## 2030 నాటికి చంద్రుడిపైకి చైనా వ్యోమగాములు



**జియుక్వాన్ (చైనా) :** చంద్రుడిపై, 2030 నాటికి వ్యోమగాములను దింపేందుకు చేసిన ప్రణాళికలు సమయానుసారంగా సాగుతున్నాయని చైనా గురువారం ప్రకటించింది. అంతరిక్ష పరిశోధనలో ప్రపంచ నాయకత్వం సాధించాలనే దేశ లక్ష్య భాగంగా, తన అంతరిక్ష కేంద్రానికి వెళ్ళబోయే తదుపరి వ్యోమగాముల బృందాన్ని కూడా పరిచయం చేసింది. చంద్రుడిపైకి మనిషిని పంపే పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలన్నీ సజావుగా సాగుతున్నాయని చైనా మానవ సహిత అంతరిక్ష కార్యక్రమ ప్రతినిధి ఝాంగ్ జింగ్‌బో తెలిపారు. ఆయన లాంగ్ మార్చ్10 రాకెట్, చంద్ర ల్యాండింగ్ సూట్లు, పరిశోధన వాహనం వంటి పరికరాలను ఆ ప్రాజెక్టులో విజయవంతమైన దశలుగా పేర్కొన్నారు. 2030 నాటికి చంద్రుడిపై చైనా వ్యోమగామిని దింపాలన్న తమ స్థిరమైన లక్ష్యం దృఢంగానే ఉందని అన్నారు. చైనా ప్రస్తుతం తన విస్తృత అంతరిక్ష ప్రణాళికలో భాగంగా తియాంగోంగ్ (ఆకాశభవనం) అంతరిక్ష కేంద్రంలో మిషన్లను కొనసాగించేందుకు కొత్త వ్యోమగాముల బృందాన్ని పంపేందుకు సిద్ధమవుతోంది. ప్రతి బృందం ఆ కేంద్రంలో ఆరు నెలలు గడుపుతూ వివిధ శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహిస్తుంది. తాజా బృందంలో ఝాంగ్ లూ, వూ ఫేయి, ఝాంగ్ హోంగ్‌ఝాంగ్ ఉన్నారు. వీరు చైనా కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి 11:44 గంటలకు జియుక్వాన్ ప్రయోగ కేంద్రం నుండి బయలుదేరుతారు. ఝాంగ్ లూ ఇంతకుముందు షెన్‌ఝౌ 15 మిషన్‌లో పాల్గొన్నారు. అయితే, వూ ఫేయి, ఝాంగ్ హోంగ్‌ఝాంగ్‌లకు ఇది మొదటి అంతరిక్ష ప్రయాణం అవుతుంది. ఈ ప్రయాణంలో వ్యోమగాములు నలుగురు తమ వెంట రెండు ఆడ, మరో రెండు మొగ ఎలుకలను కూడా తీసుకువెళతారు. గురుత్వాకర్షణ ఏమాత్రం లేని వాతావరణం, పరిమిత స్థల జీవన పరిస్థితులు జంతువులపై ఎలాంటి ప్రభావం చూపుతాయనే విషయంపై వీరు అధ్యయనం చేస్తారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్‌ఎస్) ప్రాజెక్ట్‌లో అమెరికా జాతీయ భద్రతా కారణాల వల్ల చైనాకు అనుమతి ఇవ్వలేదు. దీనితో చైనా తన స్వంత అంతరిక్ష కేంద్రం తియాంగోంగ్ (అంటే దివ్య ప్రాసాదం) నిర్మాణాన్ని ప్రారంభించింది.

## పొడిగింపు రద్దు (మొదటి పేజీ తరువాయి)

ఈనెల 30వ తేదీ లేదా ఆ తర్వాత తమ 'ఎంప్లాయిమెంట్ అథరైజేషన్ డాక్యుమెంట్' (ఇఎడి) పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసే విదేశీయులకు ఆటోమేటిక్ పొడిగింపు లభించదు. అయితే దీనిని సాధారణ జాగ్రత్త చర్య మాత్రమేనని యుఎస్‌సిఐఎస్ డైరెక్టర్ అధికారి స్పష్టం చేశారు. అమెరికాలో పనిచేయడం హక్కు కాదని, అది ఒక సౌభాగ్యమని వ్యాఖ్యానించారు. కాగా, ఈ మార్పు వల్ల అమెరికాలో ఉద్యోగ అనుమతులకు దరఖాస్తు చేసే విదేశీయులపై మరింత లోతైన భద్రతా పరిశీలనలు జరుగుతాయి. ఈ నిర్ణయంతో ప్రభావితమయ్యే వారిలో హెచ్1బి, ఎల్, ఇ– వీసా కలిగిన ప్రధాన వలసదారుల జీవిత భాగస్వాములు, అలాగే శరణార్థులు, ఆశ్రయం పొందిన వారు ఉంటారు. ఇలావుంటే, డిహెచ్ఎస్ విదేశీయులను హెచ్చరిస్తూ, తమ ఇఎడి గడువు ముగియడానికి కనీసం 180 రోజుల ముందు పునరుద్ధరణ దరఖాస్తు సమర్పించాలని సూచించింది. అయితే, ఈనెల 30వ తేదీకి ముందు ఆటోమేటిక్‌గా పొడిగించిన పని అనుమతులపై కొత్త నిబంధనల ప్రభావం ఉండదని వివరించింది. మునుపటి బైడెన్ పరిపాలనలో అమలులో ఉన్న నిబంధన ప్రకారం, సమయానికి ఫామ్ I 765 దాఖలు చేసిన విదేశీయులకు 540 రోజుల పాటు ఆటోమేటిక్ పొడిగింపు లభించేది. కాగా, ఈ ఏడాది సెప్టెంబర్ 19న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన ఉత్తర్వు ద్వారా హెచ్1బి వీసా ఫీజు సంవత్సరానికి 1 లక్ష అమెరికన్ డాలర్లుగా పెంచారు. యుఎస్ జనగణన బ్యూరో గణాంకాల ప్రకారం, 2022 నాటికి అమెరికాలో సుమారు 48 లక్షల మంది భారతీయ మూలాలున్న అమెరికన్లు నివసిస్తున్నారు.

## పునరుజ్జీవంతోనే మార్పు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అదాని గ్రూపుకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టి ప్రజల సొమ్మును మోదీ ప్రభుత్వం దారాదత్తం చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వాల హయాంలో కేంద్రంలో ఏర్పాటు చేసిన సంస్థలన్నింటిని ప్రైవేట్ పరం చేస్తూ బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు లాభం చేకూరుస్తుందన్నారు. నష్టాలు వస్తున్నాయనే వంకతో కేంద్రంలోని సంస్థలను కార్పోరేట్ వ్యక్తులకు అప్పగించి వారికి రుణాలు మాఫీ చేయడం, రాయితీలు ఇవ్వడం, సహాయం చేయడంపై కేంద్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు.ఎల్ఐసి లాంటి సంస్థల్లో కూడా ప్రైవేట్ సంస్థలకు లాభం చేకూర్చేలా మార్పులు చేస్తూ కార్పోరేట్ శక్తులకు జాతీయ సంపదను దోచిపెట్టేందుకు మార్గం ఏర్పాటు చేశారన్నారు. కేంద్రంలోని ఎన్నికల సంఘం పారదర్శకంగా పనిచేయవల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల జాబితాను సవరిస్తూ అర్హులైన అణగారిన వర్గాల ఓట్లను తొలగిస్తుందని తెలిపారు.

## బిజెపి ఆటలు సాగవ్

(మొదటి పేజీ తరువాయి)

విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో గురువారం సిపిఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని ప్రసంగిస్తూ దేశంలో సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో డిసెంబర్ 26న భారీ బహిరంగ సభను 5 లక్షల మందితో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్భాటాల కోసం 100 వసంతాల బహిరంగ సభ నిర్వహించడం లేదని, గత త్యాగాల చరిత్రను ప్రజల ముందు ఉంచేందుకు సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన దేశంలో మతోన్మాదం పెరుగుతుందని అన్ని రంగాల్లో మత ప్రాధాన్యత ఉంటుందని దేశాన్ని మత రాజ్యంగా మార్చేందుకు బిజెపి కుయుక్తులు పన్నుతున్నదని విమర్శించారు. సామ్యవాద లౌకిక భావాలను పెంపొందించేందుకు సామాజిక మార్పు తెచ్చేందుకు కమ్యూనిస్టులు కృషి చేస్తారని తెలిపారు. అధికారంలోకి రాకున్నా కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు త్యాగాలు బలిదానాల వలన 100 సంవత్సరాలు ప్రజల గుండెల్లో ఉందన్నారు.

### ఆంక్షలు విధించకుండా పంట కొనుగోళ్లు : నెల్లికంటి

తుఫాన్‌తో రాష్ట్రంలో పత్తి, వరి తదితర పంటలకు అపార నష్టం జరిగిందని, రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం అన్నారు. రాష్ట్రంలో వరి, పత్తి లాంటి వ్యవసాయ ఉత్పత్తులను ఎటువంటి ఆంక్షలు విధించకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేసి, రైతులను ఆదుకోవాలని కోరారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపకుండా నష్టపోయిన రైతులందరికి వెంటనే సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రధాని వి.పి.సింగ్ మండల్ కమిషన్‌ను అమల్లోకి తెచ్చినప్పుడు కూడా బిసి ప్రజలను పక్కదారి పట్టించింది, మోసం చేసింది బిజెపి పార్టీనే అని విమర్శించారు. 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లు నోటితో మద్దతు పలికి, నొసటితో విమర్శించినట్లు ఉంది బిజెపి పార్టీ విధానం అన్నారు. బిసిల ప్రథమ శత్రువు బిజెపి ప్రభుత్వం పార్టీనేనని తెలంగాణ ప్రజలు గ్రహించారన్నారు. సిపిఐ పార్టీ 100 వసంతాల బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్ ప్రసంగించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు స్వాగత ఉపన్యాసం చేయగా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ అమరుల సంతాపతీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరం మల్లేశ్వరి, ధూళిపాల ధనుంజయ నాయుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉస్తెల నారాయణరెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, సాయిబ్ అలి, మేకల శ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## శాశ్వత చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

వరంగల్‌లోని హంటర్ రోడ్ తదితర ప్రాంతాలను సిపిఐ నాయకులు సందర్శించి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముంపు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ ఏటా వర్షాకాలంలో భారీ వర్షాలకు వరంగల్ నగరం అతలాకుతలం అవుతున్న దని, లోతట్టు ప్రాంత కాలనీలతో సహా రోడ్లు అన్నీ నీట మునుగుతున్నాయని అన్నారు. ఈ సారి మొంథా తుపాన్ ప్రభావం కారణంగా అత్యంత భారీ వర్షాలు కురియడంతో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రైసిటీస్ పూర్తిగా నీట మునిగి ప్రజలు ఇండ్లలో నుండి బయటికి రాలేని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. గతంలో వరంగల్‌ను రెండవ రాజధానిగా చేస్తామని ప్రగల్భాలు పలికిన పాలకులు నగరాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రతీ ఏటా కాలనీలు నీట మునుగుతున్నా గత ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం కోసం నిధులను కేటాయించలేదని, దాంతో అదే పరిస్థితి ప్రతి ఏటా పునరావృతం అవుతున్నదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా ముంపు ప్రాంతాల శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, అందుకు రూ. 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ సిటి, హెరిటేజ్ సిటీగా ప్రకటించిన కేంద్రం ప్రకటనలకే పరిమితం అయింది తప్ప నిధుల కేటాయింపులో సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ వస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు అశోక్ స్టాలిన్,మునిగాల బిక్షపతి, ఏదునూరి వెంకట్రాజం, బాషబోయిన సంతోష్, బత్తిని సదానందం, గుంటి రాజేందర్, అలువాల రాజు, జూకంటి పద్మ, పొనుగోటి రాములు, గోపాల్ చారి, పూజారి అమృతయ్య, రమ తదితరులు పాల్గొన్నారు.

## జలదిగ్బంధంలో వరంగల్

(మొదటి పేజీ తరువాయి)

సంతోషి మాతకాలనీ, సాయి గణేష్ కాలనీలోని ప్రవహించడంతో ఇళ్లలోకి వరద నీరు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ తూర్పులో ఆరు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతాల వాసులను పడవల సహాయంతో పునరావాస కేంద్రాలకు తరలించారు. హనుమకొండలోని ప్రగతి నగర్, వివేక్ నగర్, 100 ఫీట్ రోడ్, కాపువాడ,పోచమ్మ కుంట కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. తెల్లవారుజామున 4:30 నుండి ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ ప్రజలు గడుపుతున్నారు. కరెంటు లేక వాటర్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం ఎవరు పట్టించుకోవడం లేదంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రొక్లయిన్ ల ద్వారా పలు చోట్ల నాలాలు తెంపుతూ వరద నీటిని తరలిస్తున్నారు.అలాగే ప్రధాన రహదారులపై కూడా నీరు నిల్వ ఉండడంతో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో ఆర్టీసి సైతం ముఖ్యమైన రూట్లకు కూడా బస్సులను నిలిపి వేసింది. ఈ క్రమంలో రహదారులపై కూడా నీరు నిల్వఉండకుండా అధికారులు చర్యలు చేపట్టారు.జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ,వరంగల్ ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యేలు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్‌లు సత్యశారధ, స్నేహ శబరీష్, పలు పార్టీల నాయకులు గురువారం వరద కారణంగా నీట మునిగిన పలు కాలనీలను, ప్రధాన రహదరులను,లోతట్టు ప్రాంతాలను సందర్శించారు.

### 118 కాలనీలను ముంచిన మొంథా..!

వరంగల్‌హనుమకొండ జిల్లాలను మొంథా తుఫాన్ ముంచెత్తింది. నగర వ్యాప్తంగా దాదాపు 118 కాలనీలు జలమయమయ్యాయి. కాపువాడ, 100 ఫీట్ల రోడ్డు పరిసర కాలనీలు, హంటర్ రోడ్డు, వివేక్ నగర్, ప్రగతి నగర్, రామన్నపేట, ఉర్సు, సమ్మయ్య నగర్, టీఎన్జీవో కాలనీ, పోతన రోడ్డు ప్రాంతాలు నీట మునిగాయి. పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.ముఖ్యంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వరంగల్,హనుమకొండలోని పలు ప్రాంతాలలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి అవసరమైన నిత్యావసర వస్తువులను అందిస్తున్నారు.

### మున్నేరుకు వరద పోటు

భారీ వర్షాలతో ఖమ్మం జిల్లాలోని మున్నేరుకు వరద పోటెత్తింది. మున్నేరు పరివాహక ప్రాంతంలోని మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో బుధవారం సాయంత్రం నుంచి క్రమేపి పెరిగిన మున్నేటి వరద గురువారం ఆరు గంటల సమయానికి 28 అడుగులకు చేరుకుంది. ఎగువ ప్రాంతంలో కాస్త స్థిరంగా ఉన్నప్పటికీ దిగువ ప్రాంతంలో నెమ్మదిగా పెరుగుతుండడం గమనార్హం. మున్నేరుకు భారీగా వరద రావడంతో నగరంలోని పలు కాలనీలు నీట మునిగాయి. మున్నేరుకు ఇరువైపులా ఉన్న కాలనీల్లోకి నీరు చేరడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిరంతరం వరద పరిస్థితులను పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మున్నేరు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు. మున్నేరు వరద ఖమ్మం బోనకల్ రోడ్డుపైకి చేరడంతో ఖమ్మం బోనకల్ మధ్య రాకపోకలను నిలిపివేశారు. అర్ధరాత్రి నుంచి మున్నేరుకు వరద తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### నీట మునిగిన వనదుర్గామాత ఆలయం

మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గామాత ఆలయం మళ్లీ జలదిగ్బంధంలో చిక్కుకుంది. మొంథా తుఫాన్ ధాటికి ఎగువన కురుస్తున్న వర్షాలకు మంజీరా నదికి వరద పెరిగింది. దీంతో గర్భగుడి ఎదుట ఉన్న నదిపాయ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో తాత్కాలికంగా ఆలయాన్ని మూసివేశారు. రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేసి భక్తులకు దర్శనాన్ని కల్పిస్తున్నారు.

## ప్రమాణ స్వీకారం (మొదటి పేజీ తరువాయి)

దేశానికి ఎంతో సేవ చేశారు. దేశ కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన క్రీడాకారులలో అజారుద్దీన్ ఒకరు. అజారుద్దీన్ లాంటి విఖ్యాత క్రీడాకారుడికి మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తుంటే బిజెపి అడ్డుకుంటోంది' అని భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రాజస్థాన్‌లో శ్రీగంగానగర్ జిల్లా శ్రీకరణ్‌పూర్ నియోజకవర్గం ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థిగా ఉన్న సురేంద్ర పాల్ సింగ్‌ను మంత్రివర్గంలోకి తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. అజారుద్దీన్‌పై బిజెపి, బిఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని, బిజెపి, బిఆర్ఎస్ తెర వెనుక బంధం గురించి ఇప్పటికే కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారని, రెండు పార్టీల తెర వెనక బంధాన్ని ఆమె బయటపెట్టారని భట్టివిక్రమార్క అన్నారు. గతంలో పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సహకారంతోనే బిజెపి రాష్ట్రంలో 8 సీట్లు గెలుచుకుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజెపి గెలిచే అవకాశం లేదని తెలిసినందునే బిఆర్ఎస్‌కు లాభం చేసేందుకు చాలా ఆలస్యంగా బలహీనమైన అభ్యర్థిని బిజెపి ప్రకటించిందన్నారు. జూబ్లీహిల్స్‌లో మైనారిటీలు ఎవరూ బిజెపికి ఓటు వేయబోరని, జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్‌కు లాభం కలిగించడం కోసమే అజారుద్దీన్‌ను మంత్రి కాకుండా బిజెపి అడ్డుకుంటోందన్నారు. అజారుద్దీన్‌తో ప్రమాణ స్వీకారం చేయించకుండా రాష్ట్ర గవర్నర్‌పై బిజెపి ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం ఉందని, తనకున్న సమాచారం ప్రకారం గవర్నర్ గొప్ప వ్యక్తి అని, అలా చేయబోరని భావిస్తున్నానని డిప్యూటీ సిఎం చెప్పారు.

**బిజెపి ద్వంద ప్రమాణాలకు నిదర్శనం :** గతంలో రాజస్థాన్‌లో ఉప ఎన్నిక అభ్యర్థిని మంత్రివర్గంలోకి తీసుకుని, ఉప ఎన్నికకు 20 రోజుల ముందు ఆ యనతో ప్రమాణ స్వీకారం చేయించిన బిజెపి తెలంగాణాలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోకుండా అడ్డుకోవడం బిజెపి ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని భట్టి విక్రమార్క అన్నారు. కేవలం మైనారిటీ అనే ద్వేషంతోనే బిజెపి అజారుద్దీన్ ప్రమాణస్వీకారాన్ని అడ్డుకుంటోందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ కుట్రలను మైనారిటీలు అర్థం చేసుకోవాలన్నారు.

## ప్రాణనష్టం జరగనీయొద్దు

(మొదటి పేజీ తరువాయి)

స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఓఎస్‌డి వేముల శ్రీనివాసులు, విపత్తుల నిర్వహణ విభాగం స్పెషల్ సెక్రెటరీ అరవింద్ కుమార్, హైదరాబాద్ జలమండలి ఎండి అశోక్ రెడ్డితో పాటు తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఈ కాన్ఫరెన్సలోపాల్గొన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రధానంగా వరి, పత్తి పంటకు నష్టం వాటిల్లిందని మంత్రులు, కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాతో పాటు, హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద నష్టం ఎక్కువగా ఉందని అంచనాకు వచ్చారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మొంథా తుపాను వల్ల ఉత్పన్నమైన పరిస్థితులను గమనంలోకి తీసుకుని ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. అన్ని చోట్ల వరి కోతలు మొదలయ్యాయని, అనుకోని ఉపద్రవం ఏది వచ్చినా రైతులకు ఆవేదన మిగులుస్తుందని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు తగినట్లుగా పౌరసరఫరాల విభాగం కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. వర్షంతో చాలా చోట్ల ధాన్యం తడిసిపోయిందని, ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొట్టుకుపోవడంతో రైతులు నష్టం జరగడం ఆందోళన కలిగించిందని అన్నారు. కళ్లాల్లో, ఐకెపి కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే దగ్గరలోని గోదాములు, మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను సిఎం ఆదేశించారు. మిల్లుల, గోదాములు అందుబాటులో లేని చోట దగ్గరలో ఉన్న ఫంక్షన్ హాళ్లలో నిల్వ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికో ఇన్‌చార్జి అధికారిని నియమించాలని, ఇప్పుడున్న ఇన్‌ఛార్జీలు నిర్లక్ష్యంగా ఉంటే వెంటనే వేరే వారిని నియమించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతీ ఐకెపి సెంటర్ నుంచి ఏరోజుకు ఆరోజు సాయంత్రం రిపోర్టు తెప్పించుకోవాలని, రిపోర్ట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను అప్రమత్తం చేశారు. అధికారులు, ఉద్యోగుల సెలవులు రద్దు చేసి అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించేలా, ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాలకు ధాన్యం తడవకుండా తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి. విధానపరమైన నిర్ణయాలు అవసరమైతే వెంటనే సివిల్ సప్లయిస్ కమిషనర్, సిఎస్ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వరద తగ్గిన తర్వాత వ్యవసాయ, రెవెన్యూ విభాగం అధికారులు సంయుక్తంగా సర్వేలు చేసి నష్టం అంచనాలు తయారు చేయాలని నివేదించారు.

### జిల్లా ఇంచార్జ్ మంత్రులు ఎప్పటికప్పుడు సమీక్షించాలి

తుఫాను, వర్షాల ప్రభావమున్న జిల్లాల్లో చేపడుతున్న సహాయక చర్యలు, రోడ్లు, రహదారుల పునరుద్ధరణ చర్యలు ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు జిల్లా ఇంచార్జ మంత్రులు సమీక్షించాలని సిఎం కోరారు. తమ సొంత జిల్లాల్లో క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, ఇన్‌ఛార్జిగా ఉన్న జిల్లాల్లో ప్రజలను ఆదుకునే చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని చెప్పారు. ఎంతటి విపత్తు వచ్చినా ప్రజలను ఆదుకునేందుకు జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సిఎం సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిందని సిఎం అధికారులను అప్రమత్తం చేశారు.

### విద్యుత్, వైద్య సేవలు, రోడ్డు రవాణాకు అంతరాయం కలగవద్దు

వర్షాలతో పాటు ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, వెంటనే విద్యుత్తు పునరుద్ధరించే విధంగా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వర్షాలతో ఖమ్మం జిల్లాలో ఒక డిసిఎం వ్యాన్, డ్రైవర్ వాగులో కొట్టుకుపోవటం దురదృష్టకరమని సిఎం అన్నారు. అన్ని రోడ్లు, రహదారులపై ఉన్న బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్‌వేలు, కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉంటే ఇలాంటి ఘటనలను నివారించవచ్చని సిఎం అన్నారు. రోడ్లు, రహదారులపైకి వరద నీళ్లు వచ్చే ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాలు అటువైపు వెళ్లకుండా పోలీసులు నిషేధాజ్ఞలు అమలు చేయాలన్నారు. స్థానిక సిఐ, రెవెన్యూ అధికారులు వాహనాలు అటువైపు వెళ్లకుండా రెండు వైపులా బారికేడ్లు పెట్టాలన్నారు. దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయాలని, కుంభవృష్టి కురిసే సమయంలో ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యారోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరంగల్ లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పోలీసుల సేవలను వినియోగించుకోవాలని, అవసరమైతే హైదరాబాద్ నుంచి హైడ్రా టీమ్‌లను, అవసరమైన సామగ్రిని పంపించాలని సిఎస్, డిజిపిలను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వరంగల్‌లో తక్షణ సహాయక చర్యలకు అవసరమైనన్ని పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాలలో అందుబాటులో ఉన్న ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందిని తక్షణమే తరలించాలని సిఎస్, డిజిపిని ఆదేశించారు. హైదరాబాద్ నుంచి హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. ఇప్పటికే 9 రిలీఫ్ క్యాంప్‌లను ఏర్పాటు చేసి రెండు వేల మందిని వరంగల్‌లో వరద ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగునీటితో పాటు, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని సూచించారు. వరంగల్‌లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, 24 గంటలు పరిస్థితిని పర్యవేక్షించేందుకు వీలుగా కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ హెల్ప్ సెల్‌ను ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలోనూ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి వర్షాలు, వరదలు, విపత్తులు వచ్చినప్పుడు వెంటనే స్పందించే విధంగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

### సిఎం ఏరియల్ సర్వే

వరంగల్, హుస్నాబాద్ వరద ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే చేపట్టనున్నారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలు, పంట నష్టం వాటిల్లిన ప్రాంతాలను సిఎం పరిశీలిస్తారు. గురువారం ఉదయమే వరద ప్రభావిత జిల్లాలకు వెళ్లేందుకు రేవంత్ రెడ్డి సిద్ధపడ్డారు. ఆఖరి నిమిషంలో సిఎం పర్యటన రద్దయింది. వాతావరణం అనుకూలించకపోవటంతో హెలికాప్టర్ ప్రయాణం వీలు కాదని ఏరియల్ సర్వేకు అధికారులు అనుమతించలేదు. గురువారం వాతావరణం అనుకూలించకపోవటంతో తాను రాలేకపోయానని, శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వేకు వస్తానని వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం ప్రకటించారు.



# జనరల్

STATE & REGIONAL NEWS

## న్యాక్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ

### అభ్యర్థులకు సర్టిఫికెట్, ఉద్యోగావకాశాలు కల్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్‌ఎసి) ఆధ్వర్యంలో, వారధి ట్రస్ట్ సహకారంతో ఉద్యోగావకాశాలతో కూడిన నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, ఎన్‌ఎసి వైస్ చైర్మన్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సివిల్ సూపర్వైజర్‌తో పాటు ఎలక్ట్రిషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, శిక్షణతో పాటు ఉచిత భోజనం, నివాసం మరియు వసతి సదుపాయాలు కల్పించబడతాయన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగావకాశాలు అందించబడుతాయని, ఈ శిక్షణ కార్యక్రమం నవంబర్ 3 నుండి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్‌ఎసి) హైదరాబాద్‌లో ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు. శిక్షణకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం నంబర్లు: 8008937800 / 9032504507 సంప్రదించాలని తెలిపారు.

## మొంథా తుఫాన్ ప్రభావంతో ...

## ప్రాథమిక అంచనా ప్రకారం 4,47,864 ఎకరాల్లో పంట నష్టం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో చోటు చేసుకున్న పంట నష్టంపై పూర్తి స్థాయి సర్వే చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. తుపాన్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పంట నష్టంపై ప్రాథమిక నివేదికను గురువారం మంత్రి వెల్లడించారు. తుఫాన్ ప్రభావంతో 12 జిల్లాల్లో 179 మండలాల్లో 2,53,033 మంది రైతులకు చెందిన 4,47,864 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఇందులో వరి 2,82,379 ఎకరాలు, పత్తి 1,51,707 ఎకరాల్లో నష్టపోయినట్లు నివేదికలో తెలిపారు.....పంట నష్టం ఎక్కువగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో చోటు చేసుకుందని, 1,30,200 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా ,తరువాత స్థానంలో ఖమ్మం జిల్లా 62,400 ఎకరాల్లో, నల్గొండ జిల్లాలో 52,071 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక నివేదిక అందని వెల్లడించారు. పూర్తి స్థాయి సర్వే చేపట్టి తక్షణమే నివేదిక అందజేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

**నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటాం : మంత్రి తుమ్మల**

మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. వరద ప్రభావిత జిల్లాల్లో సిఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తారని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించారు. ఎకరాకు ఎంత పంట నష్ట పరిహారం ఇవ్వాలో సిఎం రేవంత్ రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## ఓవర్సీస్ స్కాలర్ షిప్ బకాయిల నిధులు

# రూ.304కోట్లు విడుదల

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పెండింగ్‌లో ఉన్న ఓవర్సీస్ స్కాలర్‌షిప్ నిధులు రూ.304 కోట్లు విడుదల చేశామని ఎస్‌సిఎస్‌టి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని నిధులు విడుదలచేశామని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాల విద్యార్థులందరికీ విద్య ద్వారా సమాన అవకాశాలు వారి ఉజ్వల భవిష్యత్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఒక్క విద్యార్థికి ఓవర్సీస్ నిధులు 20 లక్షలు ఇచ్చామని తెలిపారు. 2,288 మంది విద్యార్థులకు అక్టోబర్‌లో సుమారు రూ.304కోట్లు నిధులు విడుదల చేశామని అన్నారు. ఇప్పటివరకు మొత్తం 3642 మంది విద్యార్థులకు గాను రూ.463 కోట్లు విడుదల చేశామని పేర్కొన్నారు. 2022 నుంచి ఈ రోజు వరకు బకాయిలను విడుదల చేశామని పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమవుతుందన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను కొనసాగిస్తున్న తెలంగాణ విద్యార్థులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నిధుల విడుదల ద్వారా విద్యార్థుల కలలను నెరవేర్చడంతో పాటు వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదనను మా ప్రభుత్వం అర్థం చేసుకుంది. యూకే,అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాతో పాటు పలు దేశాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మా ప్రభుత్వం ఊరట కల్పించింది.ప్రస్తుతం విదేశాల్లో అననూకూల పరిస్థితుల కారణంగా మన రాష్ట్ర విద్యార్థులు పడుతున్న ఇబ్బందులకు ఈ నిధుల ద్వారా వారికి ఉపశమనం లభిస్తుంది. సంక్షేమ హాస్టల్స్‌లో (ఎస్‌సి,ఎస్‌టి,బిసి, మైనార్టీ) హాస్టల్స్ తక్షణ ఇబ్బందులను అధిగమించేందుకు రూ. 60 కోట్లు విడుదల చేశామని తెలిపారు.

ఈ నిధులు జిల్లా కలెక్టర్లు, సెక్రటరీ పరిధిలో ఉంచామని స్పష్టం చేశారు. సిఎం సహాయ నిధి నుంచి సంక్షేమ హాస్టల్ పిల్లలకు నిదులు అందించామని తెలిపారు. 119 నియోజకవర్గాల్లో సుమారు రూ. 200 కోట్ల బడ్జెట్ తోని యంగ్ ఇంటి గ్రేటేడ రెసిడెన్షియల్ పాఠశాలలకు సిఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో ఏ సమస్య ఉన్న తక్షణ పరిష్కారం కోసం నిధులు మంజూరు చేశామన్నారు. గత 10 ఏళ్లు పరిపాలించిన వారు సంక్షేమ హాస్టల్స్ పిల్లల డైట్ కోసం ఆలోచన చేయలేదన్నారు. సిఎం, డిప్యూటీ సిఎం చొరవతో డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. తమ అధికారులందరూ సంక్షేమ పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థులకు ఏ సమస్య ఉన్న తక్షణం పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తున్నారన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి అర్హత ఉన్న వారికే ఇస్తాం .... అనర్హులకు ఇవ్వం అని స్పష్టం చేశారు. ఈ నిధుల విడుదలకు కృషి చేసిన మా సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క కు ధన్య వాదాలు తెలిపారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి గోష్, ఎస్ సి డి డి చీఫ్ సెక్రటరీ బుద్ధ ప్రకాష్, కమిషనర్ క్షితిజ, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అదనపు డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జ్యుడీషియల్ రిమాండ్‌కు యాదగిరిగుట్ట ఇన్‌చార్జి ఎస్ఇ

### రూ.11.90 లక్షల బిల్లుకు 20 శాతం కమిషన్ డిమాండ్

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు చిక్కిన ఇన్‌చార్జి ఎస్ఇ ఊడెపు రామారావును జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎసిబి డిఎస్పీ జగదీశ్ చందర్ తెలిపారు. యాదగిరిగుట్టలో ఇవాళ విలేకరులతో మాట్లాడారు. రామారావు ప్రస్తుతానికి దేవాదాయ శాఖలో ఎలక్ట్రిసిటీ ఇన్‌చార్జి ఎస్ఇగా వ్యవహరిస్తున్నారు. యాదగిరిగుట్టకు చెందిన ఒక కాంట్రాక్టర్ గుట్ట దేవస్థానంలో లడ్డూ మిషనరీని మూడు నెలల క్రితం టెండర్ ద్వారా సప్లై చేశాడు. దీనికి సంబంధించి రూ.11.90లక్షల బిల్లు అయింది. అయితే ఈ బిల్లు మంజూరు చేయడానికి టెంపుల్ ఇఇ రామారావు బిల్లులో 20 శాతం లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అయితే అంత ఇచ్చుకోలేనని చెప్పడంతో రూ.1.90లక్షలు ఇవ్వడానికి అంగీకరించాడు. అయితే లంచం ఇవ్వడం ఇష్టం లేక వెంటనే నల్లగొండ ఎసిబి అధికారులను సంప్రదించాడు. దీంతో ఎసిబి అధికారులు రంగంలోకి దిగి రామారావుపై నిఘా పెట్టారు. ప్రస్తుతం మేడారం జాతర ఇన్‌చార్జి ఎస్ఇగా రామారావు వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం మేడారంకు వెళ్లి తిరిగి వస్తూ ఫిర్యాదుదారుడైన కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి హైదరాబాద్ బోడుప్పల్‌లో కలవమని చెప్పాడు. కాంట్రాక్టర్ అక్కడ కలిసిన తర్వాత ఆయన నుంచి రామారావు రూ.1.90లక్షలు తీసుకున్నాడు. వెంటనే అక్కడే ఉన్న ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా రామారావును అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. రామారావును నాంపల్లి ఎసిబి కోర్టులో ప్రవేశపెట్టి అక్కడి నుంచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎసిబి అధికారులు వెల్లడించారు.

### ఎసిబికి పట్టుబడ్డ మెదక్ ట్రాన్స్‌కో డిఇ



**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ ట్రాన్స్‌కో డివిజనల్ ఇంజినీర్ షేక్ షరీఫ్ చాంద్ బాషా ఎసిబికి పట్టుబడ్డాడు. రూ.21వేల నగదు తీసుకుంటుండగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎసిబి డిఎస్పీ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పట్టుకున్నారు. డిఎస్పీ వివరాల ప్రకారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కొత్త పౌల్ట్రీ ఫారం ఏర్పాటు చేసుకొనుటకు అందుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చుటకు డిఇ 40 వేల రూపాయలు డిమాండ్ చేయగా, 30వేల ఇచ్చుటకు ఒప్పందం కుదిరింది. ముందుగా తొమ్మిది వేలు చెల్లించగా, గురువారం 21 వేల రూపాయలు లంచం ఇస్తుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## హెచ్‌ఆర్సీ ఉత్తర్వులపై స్టే

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** విద్యార్థుల సర్టిఫికెట్లు, ఇతర డాక్యుమెంట్స్ షరతులు విధించకుండా ఇవ్వాలంటూ పలు కాలేజీలకు స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే ఆదేశాలను జారీ చేసింది. కమిషన్ ఆదేశాలను సవాల్ చేస్తూ సుల్తాన్ ఉల్ ఉలూం ఎడ్యుకేషనల్ సొసైటీ, సెయింట్ పాల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ వేసిన పిటిషన్లను చీఫ్ జస్టిస్ ఎకె.సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ డివిజన్ బెంచ్ గురువారం విచారించింది సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు హెచ్‌ఆర్సీ యాక్ట్‌ని సెక్షన్ 2(డీ) పరిధిలోకి రావని చెప్పి స్టే విధిస్తున్నట్లు ప్రకటించింది. కౌంటర్ వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యార్థులకు నోటీసులు జారీ చేసింది. విచారణను వాయిదా వేసింది.

## ఇద్దరు పిల్లల నిబంధనపై పిటిషన్ డిస్మిస్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలన్న నిబంధనను సవాల్ చేసిన పిటిషన్ను హైకోర్టు కొట్టేసింది. ఈ నిబంధనను ఎత్తివేతకు ఆదేశాలు జారీ చేయలేమని స్పష్టం చేసింది. ఎన్నికల్లో పోటీ చేయడం వ్యక్తుల ప్రాథమిక హక్కు కిందకు రాదని గుర్తు చేసింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21 (3) నిబంధనను కొట్టివేతకు నిరాకరించింది. ఈ నిబంధనను ఎత్తివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ అందుకు అనుగుణంగా గవర్నర్ ఆమోదం లభించలేదని, ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని చెప్పింది. ఈ నిబంధన ప్రకారం ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలున్న వ్యక్తులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధన రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కంది మండలానికి చెందిన వీరన్న వేసిన పిటిషన్ను చీఫ్ జస్టిస్ ఎకె.సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ డివిజన్‌బెంచ్ కొట్టివేసింది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో దాఖలు చేసిన నామిషన్లను ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించడాన్ని సవాల్ చేసిన పిటిషన్లను కూడా డివిజన్ బెంచ్ కొట్టేసింది. ఎన్నికల ప్రక్రియ మొదలైన తర్వాత కోర్టుల జోక్యానికి వీల్లేదని సుప్రీం కోర్టు తీర్పుల మేరకు పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. నామినేషన్ల తిరస్కరణపై ఎలక్షన్ పిటిషన్లు దాఖలు చేసుకోవచ్చునని సూచన చేసింది.

## నర్సింగ్ స్కూళ్లు, కళాశాలల అవకతవకలపై..

# పూర్తి స్థాయి విచారణ జరిపించాలి

### ఎఐవైఎఫ్ డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నర్సింగ్ స్కూళ్లు, కళాశాలల అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యుతలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, వలి ఉల్లా ఖాద్రీ. ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. నర్సింగ్ స్కూళ్లు, కళాశాలల అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టడంతో పాటు డీఎంఈ, నర్సింగ్ రిజిస్ట్రార్, సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కోఠిలోని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం డైరెక్టర్ నరేంద్ర కుమార్ పేషీలో ఎఐవైఎఫ్ రాష్ట్ర బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం సంబంధిత చిరునామాల్లో నర్సింగ్ స్కూల్స్, కళాశాలలు నిర్వహించకుండా ఇతర ప్రాంతాల్లో, జిల్లాల్లో నిర్వహిస్తున్నారన్నారు. అలాగే ఒకే భవనంలో 2 నుండి 6 ఇన్స్టిట్యూషన్స్ నిర్వహించడం, భవనాలు, ఫ్యాకల్టీ, మౌలిక వసతులు, విద్యార్థులు క్లినికల్ సైడ్ ప్రాక్టీస్ చేస్తున్నారా లేదా అనే విషయాల పట్ల బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థుల భవిష్యత్తును, ప్రభుత్వ వ్యవస్థని భ్రష్టు పట్టించిన ఈ అధికారుల పైన, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో నర్సింగ్ ఎడ్యుకేషన్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దాసు, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్‌ల పైన ఎసిబి ద్వారా విచారణ చేయించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా నర్సింగ్ కళాశాలల్లో లెక్చరర్ ప్రమోషన్లలో తీవ్ర జాప్యం కారణంగా దాదాపు 200 మందికిపైగా నర్సింగ్ ఆఫీసర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. స్టాఫ్ నర్సులుగా పనిచేస్తూ ఎంఎస్ నర్సింగ్ చేసిన వారికి ఈ పదోన్నతులు ఇవ్వాల్సి ఉండగా.. అధికారుల అలసత్వం కారణంగా ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదని వారు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 560 లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉండగా, ఇటీవల 93 మందికి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించారని, దీంతో ఖాళీల సంఖ్య 653కు చేరిందని తెలిపారు. అదేవిధంగా నర్సింగ్ ఆఫీసర్లకు లెక్చరర్ పోస్టులు ఇప్పిస్తానని చెప్పి డిఎంఇ కార్యాలయంలో పని చేసే ఓ మహిళా అధికారి గతంలో 100 మంది వద్ద ఒక్కొక్కరి నుంచి రూ.10వేలు, ఇటీవల 12 మందికి అర్హత లేకున్నా.. ప్రమోషన్లు కల్పిస్తానని చెప్పిన సదరు మహిళాధికారి ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.2 లక్షలు వసూలు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.

అన్ని అంశాలపై విచారణ జరిపించి బాధ్యుతలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతేపెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్యప్రసాద్, శ్రీమాన్ రాష్ట్ర సమితి సభ్యులు ఆర్.బాలకృష్ణ, పి. శివకుమార్, షేక్ మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు ఇవ్వమంటే ...

# విజిలెన్స్ దాడులు అంటూ బెదిరింపులా?

### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలు విడుదల చేయాలని ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు డిమాడ్ చేస్తూ నవంబర్ 3 నుండి నిరవధిక బంద్ చేస్తామని ప్రకటిస్తే ప్రభుత్వం విజిలెన్స్ దాడులు అంటూ బెదిరింపులకు పాల్పడడం సరికాదని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్‌లు అన్నారు. ప్రభుత్వం ఇది పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడమేనని వారు విమర్శించారు. ముందు ఫీజు బకాయిలు మొత్తాన్ని విడుదల చేసి ఆ తర్వాతే తనిఖీలు నిర్వహించాలని, అక్రమాలకు ప్పాలడిన కళాశాలను నిగ్గు తేల్చివాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫీజులు అడిగితే తప్ప ప్రభుత్వంకు తనిఖీలు గుర్తుకురావా అనివారు ప్రశించారు. రాష్ట్రంలో రూ.8వేల కోట్ల పెండింగ్ ఫీజులు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులు చదువులతో చెలగాటమాడుతోందన్నారు. సిఎంరేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే ఒకే సారీ ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పారని, అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి ప్రతినెల రూ. 500 కోట్ల బకాయిలు విడుదల చేస్తామని చెప్పి హామీ విస్మరించడం సరికాదన్నారు. దసరా పండుగ ముందు సమ్మె చేస్తే దసరా,దీపావళి పండుగ లోపు యాజమాన్యాలకురూ. 1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి మోసగించి ఇప్పటికీ కేవలం రూ.300 కోట్లు మాత్రమే విడుదల చేశారని, ఓవైపు విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక, యాజమాన్యాలు కళాశాల నిర్వహణ చేయలేక సిబ్బందికి జీతాలు ఇవ్వలేక ఇబ్బందులు పడుతూన్నారన్నారు. విజిలెన్స్ తనిఖీల పేరుతో బెదిరింపులకు పాల్పడడం కాకుండ పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు.



## హరీష్‌రావుకు సిపిఐ నేతల పరామర్శ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మాజీ మంత్రి, ఎంఎల్‌ఎ టి.హరీష్‌రావును సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం పరామర్శించారు. హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతి పట్ల తీవ్ర విచారాన్ని, సంతాపాన్ని వ్యక్తం చేసిన పల్లా వెంకటరెడ్డి, నెల్లికంటి సత్యంలు ఆయన చిత్రపటానికి నివాళ్లు అర్పించారు.

## మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దు

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డికి బిజెపి ఫిర్యాదు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడాన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మంత్రివర్గ విస్తరణ అంశం ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందకే వస్తుందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డికి బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్, సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డితో పాటు లీగల్ సెల్ కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తుందని విమర్శించారు. ఓ వర్గం ఓట్ల కోసమే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ చేపట్టారన్నారు. అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్‌లో పోటీ చేశారని అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణ ఆపాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తుందని, కానీ ఈ రెండేళ్లలో మైనార్టీల మీద లేని ప్రేమ ఇప్పుడు ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ కావాలనే మాజీ క్రికెటర్, కాంగ్రెస్ ముస్లిం నేత అజారుద్దీన్‌కు మంత్రి పదవి అప్పగిస్తున్నారని విమర్శించారు.

## మొంథా తుపాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మొంథా తుపాన్‌తో పంటలు నీటిపాలై నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు, ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలను సర్వే చేసి వరికి ఎకరాకు రూ.30వేలు, పత్తికి ఎకరాకు రూ.50 వేల మొక్కజొన్నకు ఎకరాకు 20 వేల రూపాయలు, ఉద్యాన పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొంథా తుపాన్ ప్రభావంతో ఏక ధాటి వర్షాల వల్ల ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం, జిల్లాలలో వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలు నీటిలో మునిగి పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. సుమారు 5 లక్షలకు పైగా ఎకరాలలో పంటలు ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. విపరీతమైన గాలికి చేతికి వచ్చిన వరి పంట వంగిపోవడం పూర్తిగా నీటి పాలు కావడంతో పాటు కామారెడ్డి పెద్దపల్లి జిల్లాలలో మార్కెట్ యార్డులలో ఆరబెట్టిన ధాన్యం కొట్టుకపోయిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి, పత్తి పంటలను కాపాడటానికి తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించడం సంతోషకరమైని వారు పేర్కొన్నారు. గతంలో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం కేంద్ర పాలకులు ఇవ్వలేదు. అదే పరిస్థితి నేడు ఏర్పడకుండా కేంద్రపాలకులపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడిని తీవ్రతరం చేయాలని రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా తుపాన్ వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబానికి రూ.కోటి నష్ట పరిహారం ఇవ్వాలని పశువులు ఇతర జీవాలు ప్రాణాలు కోల్పోతే ఆ బాధిత కుటుంబాలకు నష్టపరిహారంఅ ందించాలని హేమంతరావు, పశ్యపద్మలు విజ్ఞప్తి చేశారు.

# చట్టం, వ్యవస్థల వైఫల్యం కావడం ప్రత్యక్ష నిదర్శనం

### ఘట్‌కేసర్ కాల్పుల ఘటనతో..

### కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఘట్‌కేసర్‌లో గోరక్షక్ సేవకుడు ప్రశాంత్ కుమార్ (సోనుసింగ్)పై మజ్లిస్ పార్టీ నాయకుడు ఇబ్రహీం ఖురేషీ తుపాకీతో కాల్పులు జరిపిన ఘటన రాష్ట్రంలో చట్టం, వ్యవస్థ పూర్తిగా వైఫల్యానికి గురైందనడానికి ప్రత్యక్ష నిదర్శమని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత్‌కు తగిన వైద్యం అందేలా తాము స్వయంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

రాచకొండ కమిషనర్ ముగ్గురిని అరెస్ట్ చేసి, మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని పేర్కొన్నారన్నారు. గోవులను అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, బదులుగా గోరక్షకులపైనే కేసులు బనాయిస్తున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. ఇబ్రహీం ఖురేషీ చత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల్లో నేరాల్లో రాటుదేలిన వ్యక్తి అన్నారు. అతనికి మజ్లిస్ నాయకులతో సహా హైదరాబాదు ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. అక్రమ స్లాటర్ హౌసులకు మజ్లిస్ నేతల మద్దతు ఉందని కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో న్యూ బోయిగూడ, గోల్నాకలో అక్రమ స్లాటర్ హౌసులు నడుస్తున్నాయమన్నారు. వీటిని వెంటనే నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**మజ్లిస్ ఆదేశాలతోనే కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక..**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో కిషన్ రెడ్డి కాంగ్రెస్ మజ్లిస్ సంబంధాలపై కిషన్ విమర్శించారు. యూసుఫ్‌గూడలో కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మజ్లిస్ ఆదేశాలతోనే కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక జరిగిందన్నారు. ఖబ్రస్తాన్ భూముల కేటాయింపులు కూడా రాజకీయ ప్రయోజనాల కోసమే అని ఆరోపించారు. కేవలం మైనారిటీ ఓటర్ల సంతుష్టీకరణ కోసం కాంగ్రెస్ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తోందన్నారు.

అభివృద్ధి కోసం ఈ ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇవ్వాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు బిఆర్ ఎస్ కలిసి అరాచకం చేసిన మజ్లిస్ పార్టీ ఇప్పుడు కాంగ్రెస్‌తో కలిసి చేస్తుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనాల శాఖ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) కార్యాలయం, రంగారెడ్డి డివిజన్.

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ NIT నోటీస్ నెం. 06/RD/DB/HD/D2/2025-26/Short Tender, తేదీ: 29.10.2025

రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) ద్వారా ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఆన్‌లైన్‌లో టెండర్లు స్వీకరిస్తారు. 8 (ఎనిమిది) పనులకు రిజిస్టర్డ్ సంస్థలు / కాంట్రాక్టర్లు క్లాస్-V మరియు అంతకంటే ఎక్కువ నుండి గోషామహల్ 1) రూ.7.59 లక్షలు, 2) రూ.4.74 లక్షలు, 3) రూ.7.01 లక్షలు, 4) రూ.7.68 లక్షలు, 5) రూ.3.02 లక్షలు, 6) రూ.7.36 లక్షలు, 7) రూ.7.36 లక్షలు, 8) రూ.7.54 లక్షలు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ www.'e'Procurement.gov.inలో 04.11.2025న సా.4.00గం.ల నుండి చూడవచ్చు. **టెండర్ల స్వీకరణకు ఆఖరి తేదీ:** 11.11.2025న మ.3.30గం.ల వరకు, **టెండర్లు తెరుచుటకు ఆఖరి తేదీ:** 11.11.2025న సా.4.00గం.లకు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B),
రంగారెడ్డి జిల్లా

DIPR R.O. No. : 9957-PP/CL/ADVT/1/2025-26, Date: 30-10-2025




# జనరల్
STATE & REGIONAL NEWS

# ఐసిసిసి భవనాన్ని పరిశీలించిన డిజిపి



ప్రజాపక్షం/హైదరాబాద్: బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి)భవనాన్ని గురువారం హైదరాబాద్ పోలీసు కమిషనర్ విసి సజ్జనార్, ఐసిసిసి డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డిలతో కలిసి డిజిపి బి.శివధర్‌రెడ్డి సందర్శించారు. భవనంలోని వివిధ అంతస్తులను , కార్యాలయాలను ఆయన పరిశీలించారు. 4వ అంతస్తులో ఉన్న డాటా సెంటర్‌తో పాటు ఇతర అధికారుల చాంబర్లు, 8వ అంతస్తులో గల స్టేట్ కాన్ఫరెన్స్ హాల్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 18వ అంతస్తులో ఉన్న హైదరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయం, 19వ అంతస్తులో ఉన్న హెలిపాడ్ వంటివి కూడా పరిశీలించారు. ఈ పర్యటనలో డిజిపి తో పాటు డిసిపి పుష్ప, కె. అపూర్వా రావు తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్‌లో నేడు సిఎం ప్రచారం

ప్రజాపక్షం/హైదరాబాద్ :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పాల్గొనే ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. రోడ్‌షో, కార్నర్ మీటింగ్స్‌ఏర్పాట్లుపై గురువారం మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, వాకిటి శ్రీహరి స్థానిక నేతలతో రూట్ మ్యాప్ సభల ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా పర్యటన మార్గాన్ని (రూట్‌మ్యాపింగ్) భద్రతా సిబ్బందితో పూర్తి సమన్వయం చేసుకుని, సభా స్థలంతో పాటు రోడ్‌షో మార్గంలో పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు, వెంగళ్ రావు నగర్ డివిజన్ నుండి పెద్ద ఎత్తున ప్రజలను, పార్టీ శ్రేణులను సభకు తరలించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## ఎపిక్ కార్డు లేకపోయినా ఓటు వేయొచ్చు

### జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్

ప్రజాపక్షం/హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతి ఓటరుకి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంటుందని, ఎపిక్ కార్డు (ఓటరు గుర్తింపు కార్డు) లేకపోయినా 12 ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదాన్ని చూపి ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు తెలిపారు. నవంబర్ 11న జరగనున్న పోలింగ్ సందర్భంగా ఓటర్లు తమ గుర్తింపు కోసం కింది 12 ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపవచ్చని చెప్పారు. ఆధార్ కార్డు, ఉపాధిహామీ జాబ్ కార్డు, బ్యాంకు లేదా తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్‌బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు, పిఎస్యూలు లేదా పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ ఐడెంటిటీ కార్డులలో ఎదైనా ఒకటి చూపించి, ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని చెప్పారు.



## సిఆర్ ఫౌండేషన్ సందర్శించిన సిపిఐ నేతలు పాండే, ఈశ్వరయ్య

ప్రజాపక్షం/శేరిలింగంపల్లి : ఇటీవల ఛండీగఢ్‌లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 25వ మహాసభలో జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడుగా ఎన్నికైన కె.. రామకృష్ణ పాండా, సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకార్యదర్శిగా ఎన్నికైన గుజ్జాల ఈశ్వరయ్య హైదరాబాద్ విచ్చేసిన సందర్భంగా చంద్ర రాజేశ్వర్ రావు ఫౌండేషన్ సందర్శించి ఫౌండేషన్‌లో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ వృద్ధ నాయకులు చెన్నమనేని వెంకటేశ్వర్‌రావు, ఐదుకల్లు అరుణకుమారి, ఐఎస్ రాజు, ఝాన్సీ దంపతులను, సీనియర్ పాత్రికేయుడు ఏబికే ప్రసాద్ తదితరులను పరామర్శించారు. రామకృష్ణ పాండా, ఈశ్వరయ్యను సిఆర్ ఫౌండేషన్ కోశాధికారి, వృద్ధాశ్రమ డైరెక్టర్ వి. చెన్నకేశవరావు సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కనపర్తి జ్యోస్నా, రాఘవాచారి, సిఆర్ పాలిక్ క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కూనంనేని రజని, మహిళా సంక్షేమ కేంద్ర సభ్యురాలు వి. లలిత, వృద్ధాశ్రమం సలహాకమిటీ సభ్యులు తమ్మారెడ్డి తన్యా, ఎన్ రాజేంద్రరావు, హోం మేనేజర్ శ్రీనివాస్ వృద్ధాశ్రమ వాసులు పాల్గొన్నారు.



### మద్యం పాలసీపై అధ్యాయం కోసం

## తెలంగాణకు ఎపి ఎక్సైజ్ అధికారుల బృందం

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణలో అమలవుతున్న మద్యం పాలసీపై సమాచార సేకరణకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ బృందం గురువారం నాంపల్లిలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయాన్ని సందర్శించింది. ఎక్సైజ్ శాఖ అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, జాయింట్ కమిషనర్ సురేష్ రాథోడ్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులను ఈ బృందం కలిసి మద్యం పాలసీ విధివిధానలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ మద్యం అమ్మకాలు ఎలా జరుగుతున్నాయని, డిజిటల్ అమ్మకాలు ఎలా జరుగుతున్నాయనే విషయాలపై ఎపి ఎక్సైజ్ శాఖ గుంటూరు డిప్యూటి కమీషనర్ డాక్టర్ కె. శ్రీనివాస్ , పలనాడు డిపిఇఒ మణికంఠలు అడిషనల్ కమిషనర్ ఖురేషిని అడిగి తెలుసుకున్నారు. రిటేల్ మద్యం షాపుల నుంచి డిజిటల్ రూపంలో చెల్లింపులు ఎలా జరుగుతున్నాయని, ఎలాంటి సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నారని, పేమేంట్స్‌ను డిజిటల్‌లో ఎలా సమకూర్చుతున్నారనే విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఎపి నుంచి వచ్చిన ఎక్సైజ్ అధికారులు అడిగిన సమాచారాన్ని అడిషనల్ కమిషనర్ ఖురేషి సమాచారాన్ని అందించారు.ఎపిలో కొత్త మద్యం పాలసీని తీసుకరావడానికి తెలంగాణతో పాటు హర్యానా, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, మహరాష్ట్ర రాష్ట్రాల్లో మద్యం పాలసీలు ఎలా ఉన్నాయనే సమాచారం కోసం ఇతర బృందాలను ఎపి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చెరుకూరి పంపించారని సమాచార సేకరణకు వచ్చిన ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో గెలుపు కాంగ్రెస్‌దే

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా



ప్రజాపక్షం/హైదరాబాద్ : జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో అంతిమ విజయం కాంగ్రెస్ పార్టీదే నని నీటిపారుదల శాఖమంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అన్నీ సర్వేలు హస్తం వైపే ఉన్నాయని నవీన్ యాదవ్ గెలుపు లాంఛనమే ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ శాసన సభ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నియోజకవర్గ పరిధిలోని యూసుఫ్ గూడ డివిజన్ కృష్ణానగర్ లో సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో షాద్ నగర్ శాసనసభ్యులు ఇదూలపల్లి శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ నేత అజారుద్దీన్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి,ఎస్.టి కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్,ఎఐసిసి కార్యదర్శి సంపత్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత ముదిరాజ్ ,బొల్లు కిషన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 10 ఏళ్ల బిఆర్‌ఎస్‌పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలు నిర్లక్ష్యానికి గురయ్యారని విమర్శించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు ఒక్కటంటే ఒక్క తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయలేక పోవడమే ఇందుకు నిదర్శనమన్నారు.కేవలం 20 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలకు 89 లక్షల నుండి కోటి 15 లక్షలకు తెల్ల రేషన్ కార్డులు పెంచామన్నారు. ఒక్క జూబ్లిహిల్స్ నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలకే 40 వేల తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేశామని ఆయన గుర్తుచేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ల నేతృత్వంలోనీ రాష్ట్ర ప్రజలకు సంపూర్ణమైన నమ్మకం కుదిరిందని,ఆ నమ్మకం తోటే ఇక్కడి ప్రజలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టబోతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ ఏకమైయ్యాయని ఆరోపించారు.ఆ రెండు పార్టీల కుట్రలను ఛేదించాడానికి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు.

### రూ.2 కోట్లు లంచంతో నేరస్థుడిని వదిలిన కేసులో

# టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ సస్పెన్షన్

ప్రజాపక్షం/హైదరాబాద్: చీటింగ్ కేసులో ముంబాయిలో పట్టుబడిన ఘరానా దంపతుల వద్ద నుంచి రూ.2 కోట్లు లంచం తీసుకుని వదిలిపెట్టిన సెంట్రల్ జోన్ ఎస్ఐ పరుశురామ్‌ను హైదరాబాద్ పోలీసు కమిషనర్ విసి సజ్జనార్ సస్పెండ్ చేశారు. పరారీలో ఉన్న దంపతుల కోసం గాలించేందుకు ఆరు ప్రత్యేక పోలీసు బృందాలను కమిషనర్ రంగంలోకి దించారు. ముంబాయి, గోవా, బెంగుళూరులలో ఈ బృందాలు గత నాలుగు రోజుల నుంచి గాలిస్తున్నాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా మామిడిపల్లికి చెందిన డాక్టర్ వినయ్ కుమార్ (67) మెస్సర్స్ విజయ్ శ్రావ్య ఇన్‌ఫ్రా డెవలపర్స్, నాస్కాన్ అసోయియోట్స్ ఎల్‌ఎల్‌పి ఈ రెండు సంస్థ యజమానులు అధిక లాభాలు వస్తాయని నమ్మించడంతో 2019 నుంచి 2022 మధ్య కాలంలో తన కుటుంబ సభ్యులైన పుంజాల శాశ్వత్ రామ్ శంకర్, అలేఖ్య పుంజాల, పుంజాల దేవాన్ష్ కృష్ణ శంకర్ పేర్లపై రూ.15,21,00,000 పెట్టుబడి పెట్టాడు. మరో బాధితులు కోలీపద్మ రూ.6,50,000, ఫరాన్ షఫీ రూ.1,39,00,000 పై రెండు సంస్థల్లో డిపాజిట్లు పెట్టారు. ఈ రెండు సంస్థలకు యజమానులుగా ప్రసెన్‌కుమార్ పువ్వాడ, శిల్పా బండా యజమానులుగా ఉన్నారు. అయితే వినయ్‌కుమార్ కుటుంబ సభ్యులకు 2023 వరకు రిటర్న్‌లు వచ్చాయి. ఆ తరువాత నిలిచిపోయాయి.

**విష ప్రయోగంతో చంపేశారు..**

ఇదే సమయంలో పథకం ప్రకారం శిల్పా బండ తన భర్త సతీష్ ఉప్పలపాటి దంపతులు కంపెనీ నిధులు గోల్‌మాల్ చేసేందుకు మెస్సర్స్ విజయ్ శ్రావ్య ఇన్‌ఫ్రా డెవలపర్స్, నాస్కాన్ అసోయియోట్స్ ఎల్‌ఎల్‌పి యజమాని ప్రసేన్‌కుమార్‌పై విష ప్రయోగం చేశారు. అపస్మారక స్థితిలో ఉన్న ప్రసేన్‌కుమార్‌ను తన కుటుంబ సభ్యుల సహకారంతో జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చేరిన కొద్ది రోజులకే చనిపోయాడు. ఇతని కంపెనీ నిధులను శిల్పా, సతీష్‌లు తాము కొత్తగా ఏర్పాటు చేసుకున షెల్‌కంపెనీలకు మళ్లించారు. మెస్సర్స్ విజయ్ శ్రావ్య ఇన్‌ఫ్రా డెవలపర్స్, నాస్కాన్ అసోయియోట్స్ ఎల్‌ఎల్‌పి కార్యాలయం మూసివేశారు. విషయం గ్రహించిన బాధితులు ఆరా తీయగా శిల్ప, సతీష్‌లు మోసగించారని తెలుసుకున్నారు. దీంతో బాధితులు సిసిఎస్ పోలీసులకు గత నెల 18న ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ కేసులను సిసిఎస్ ఆర్థిక నేరాల విభాగం (6) సిఐ చుక్కపల్లి పరశురాం దర్యాప్తు చేస్తున్నారు.

**రూ. 2 కోట్లు లంచం...**

నిందితులు శిల్ప, సతీష్‌ల కోసం సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తన సిబ్బందితో కలిసి ముంబాయికి వారం రోజుల క్రితం వెళ్లాడు. కారులో వెళ్తున్న శిల్పా, సతీష్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఒక వాహనంలో ఎస్ఐ, శిల్పా, సతీష్‌లు, మరో వాహనంలో పోలీసు సిబ్బంది హైదరాబాద్‌కు వస్తుండగా జహీరాబాద్ వద్దకు రాగానే సతీష్ వద్ద నుంచి రూ.2 కోట్లు లంచం డబ్బులు తీసుకున్న ఎస్ఐ సదరు నిందితులను అక్కడే వదిలివేశాడు. దీంతో వారు అక్కడి నుంచి పారిపోయాడు. డాబా దగ్గర టీ కోసం వాహనం ఆపితే తమకళ్లుగప్పి నిందితులు పారిపోయారని ఎస్ఐ తన ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాడు. అతని వాలకంపై అనుమానం కలగడంతో ఉన్నతాధికారులు మిగతా పోలీసు సిబ్బందిని ప్రశ్నించడంతో అసలు విషయం తేలిపోయింది. దీంతో ఆగ్రహం చెందిన హైదరాబాద్ పోలీసు కమిషనర్ సివి ఆనంద్ ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్‌ను సస్పెండ్ చేశారు. ఈ ఉదంతంపై ఉన్నతాధికారులు విచారణ జరుపుతున్నారు. మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లపై వేటు పడే అవకాశాలు ఉన్నాయి.



## కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

### జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్,ఎంఎల్‌ఎలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సిహెచ్ విజయ రమణ రావు,ఇతర ముఖ్య నాయకులతో కలిసి గురువారం ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గడిచిన రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, 'రైజింగ్ తెలంగాణ' కోసం భవిష్యత్తు ప్రణాళికలను ప్రజలకు వివరించారు. ప్రతిపక్షాలు పనిగట్టుకొని కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే అజెండాగా పని చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి స్థానికంగా పాల్గొననున్న 'కార్నర్ మీటింగ్' ఏర్పాట్లపై స్థానిక నాయకులతో కలిసి సమీక్షించారు. పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతి వ్యూహాలపై కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు.



### ఒయు ఇంజనీరింగ్ విభాగంలో

## పిహెచ్‌డి పూర్తి చేసిన గ్యార నరేష్

ప్రజాపక్షం/హైదరాబాద్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్‌ఎఫ్) కార్యకర్తగా విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న గ్యార నరేష్ ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి పూర్తి చేశారు. ఈ మేరకు గురువారం ఒయు ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారికంగా పత్రిక ప్రకటన విడుదల చేసింది. గ్రామీణ నేపథ్యం నుంచి, సా మాన్య కుటుంబంలో పుట్టి, కష్టాలను జయిస్తూ ఉన్నత విద్యలో డాక్టరేట్ స్థాయికి చేరడం ఎంతోమందికి ప్రేరణనిచ్చే విషయమని ప్రకటనలో పేర్కొంది. విద్యార్థి ఉద్యమం నుండి పరిశోధన రంగం వరకు కృషి చూపిన ఈ విజయ గాథ, యువతకు ఒక ఆదర్శంగా నిలుస్తుందని తెలిపింది. నరేష్ విజయానికి ఎఐఎస్‌ఎఫ్ నాయకత్వం తో పాటు ఉస్మానియా విద్యార్థి సమాజం హర్షం వ్యక్తం చేసింది. సమాజ అభ్యున్నతి కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

## రోడ్ల భద్రతకు జిహెచ్‌ఎంసి కొత్త యాప్

### 'పీరియాడిక్ పబ్లిక్ సేఫ్టీ ఇన్స్పెక్షన్ అప్లికేషన్' ప్రారంభం

ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్ నగర రోడ్‌లపై తరచూ కనిపించే ఓపెన్ మ్యాన్‌హోళ్లు, తవ్విన రోడ్లు, బయటికి చొచ్చుకొచ్చిన రాళ్లు, తెరిచి ఉన్న ఎలక్ట్రికల్ బాక్సులు వంటి సమస్యలు ప్రజా భద్రతకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇటువంటి సమస్యలు ప్రమాదాలకు దారి తీసే వరకు సాధారణంగా ఎవరూ పెద్దగా పట్టించుకోరు. ఈ నేపథ్యంలో మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) ప్రజల ఫిర్యాదుల కోసం వేచి ఉండకుండా, ముందస్తుగా భద్రతా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కొత్త యాప్‌ను ప్రారంభించింది. 'పీరియాడిక్ పబ్లిక్ సేఫ్టీ ఇన్‌స్పెక్షన్ అప్లికేషన్' పేరుతో ప్రారంభించిన ఈ మొబైల్ యాప్ ద్వారా ప్రతి వార్డులోని అసిస్టెంట్ ఇంజనీర్లు, వారివద్ద పనిచేస్తున్న ఇన్‌స్పెకటర్లు తమ పరిధిలోని రోడ్లను పర్యవేక్షించి, ప్రమాదకరమైన పరిస్థితులను ఫొటోలు తీసి జియోట్యాగ్ చేసి అప్లోడ చేయనున్నారు. యాప్ ద్వారా నమోదైన సమస్యలను కేంద్రీకృత డ్యాష్‌బోర్డులో ఉన్నతాధికారులు రియల్‌టైమ్‌లో పరిశీలించి, వాటి పరిష్కారంపై చర్యలు తీసుకునేందుకు అవకాశం లభిస్తుంది. దీని వల్ల వేగవంతమైన తనిఖీలు, పారదర్శక నివేదికలు, మెరుగైన బాధ్యతాయుత వ్యవస్థ ఏర్పడుతుందని జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్ అనురాగ్ జయంతి తెలిపారు. ప్రతి చిన్న సమస్యకూ ప్రజలు కార్యాలయాలను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా, భద్రతతో కూడిన రోడ్లను అందించడం తమ లక్ష్యం అన్నారు. అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించలేకపోయినా, ఈ యాప్ ద్వారా వాటిని సకాలంలో గుర్తించి నిర్వహణను మెరుగుపరచవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ప్రతి సారి తనిఖీ చక్రం పూర్తయ్యాక మళ్లీ కొత్త చక్రం ప్రారంభమయ్యే విధంగా ఈ ప్రక్రియ పునరావృతం అవుతుందని తెలిపారు. దీని వల్ల రోడ్డు భద్రతా చర్యల్లో సమర్థత, బాధ్యత, పారదర్శకత గణనీయంగా పెరుగుతాయని చెప్పారు.

## మైనారిటీ ఓట్ల కోసం అజారుద్దీన్‌కు మంత్రి పదవి

### టిడిపి నేత సాయిబాబా ఆరోపణ



ప్రజాపక్షం/హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో మైనారిటీ ఓట్లను ఆకర్షించాలనే ఉద్దేశంతోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి ప్రకటించిందని టిడిపి నేత పి. సాయిబాబా ఆరోపించారు. దోమల్‌గూడ నగర పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి పనికిరారని భావించి కాంగ్రెస్ పార్టీ ఆ అభ్యర్థిని పక్కన పెట్టి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి చేతులు దులిపేసుకుందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీగా ఎన్నుకునే ప్రక్రియ ఇంకా ఫైల్ దశలో ఉండగా, గవర్నర్ ఆమోదం రాకపోయినా అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి చేర్చడం వెనుక మైనారిటీ ఓట్లను సాధించాలనే రాజకీయ ఉద్దేశం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా మైనారిటీలపై చిత్తశుద్ధి ఉంటే, సీనియర్ నేత మాజీ మంత్రి షబ్బీర్ అలీని ఎందుకు పక్కన పెట్టిందని, రెండు సంవత్సరాల తర్వాత అకస్మాత్తుగా మైనారిటీలపై చూపుతున్న ప్రేమ కపట ప్రేమే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లెల్ల కిషోర్, పి. బాల్‌రాజ్ గౌడ్, భాను ప్రకాష్, కిరణ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఇంధన రంగంలో కొత్త మైలురాయి

### తమిళనాడులో 250 మెగావాట్ల ప్లాంట్ స్వాధీనం చేసుకున్న ఎంఇఐ ఎల్

### అబుదాబి సంస్థ నుంచి వంద శాతం వాటా కొనుగోలు

### లిగ్నైట్ ఆధారంగా 250 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనున్న టి ఏ క్యూ ఏ నేవేలి

### ఇంధనరంగంలో వ్యూహాత్మక మార్పు దిశగా మరో కీలక అడుగు వేసిన ఎంఇఐఎల్



ప్రజాపక్షం/హైదరాబాద్: తమిళనాడులో నేవేలి వద్ద 250 మెగావాట్ల లిగ్నైట్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) కొనుగోలు చేసింది. అబుదాబి కేంద్రంగా ఉన్న సంస్థ నుంచి వందశాతం వాటాను కొనుగోలు చేసినట్లు ఎం ఈ ఐ ఎల్ గురువారం ప్రకటించింది.ఎంఇఐఎల్ అనుబంధ సంస్థ ఎం ఈ ఐ ఎల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ (ఎంఇఐఎల్ ఎనర్జీ) తమిళనాడులోని నేవేలిలో ఉన్న టిఏ క్యూ ఏ నేవేలీ పవర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (టిఎక్యూఎ నేవేలీ) సంస్థను అబుదాబీ నేషనల్ ఎనర్జీ కంపెనీ పిజెఎస్‌సి ( టి ఏ క్యూ ఏ) నుంచి 100 శాతం వాటాను స్వాధీనం చేసుకుంది. ఈ స్వాధీన ప్రక్రియ ఎం ఈ ఐ ఎల్ గ్రూప్ వ్యూహాత్మక పరిణామంగా చెప్పవచ్చు. ఒక పెద్ద ఈ పీ సి కాంట్రాక్టర్ నుంచి అంతర్గతంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, యాజమాన్యం , నిర్వహణలో నిమగ్నమైన సమగ్ర ఇన్‌ఫ్రా డెవలపర్‌గా మారే దిశలో కీలకమైన అడుగుగా ఎం ఈ ఐ ఎల్ చేసిన ఈ కొనుగోలు నిలుస్తోంది. టిఎక్యూఎ నేవేలీ 250 మెగావాట్ల సామర్థ్యం కలిగిన లిగ్నైట్ ఆధారిత విద్యుత్ కేంద్రాన్ని తమిళనాడులోని నేవేలీ ప్రాంతంలో నిర్వహిస్తోంది. ఈ విద్యుత్ కేంద్రానికి ఆ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థతో దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందం ఉంది. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నిరంతర, నమ్మదగిన విద్యుత్ సరఫరా అందించడంలో ఈ యూనిట్ స్థిరమైన పనితీరు రికార్డును ఇప్పటికే నెలకొల్పింది.ప్రస్తుతం ఇంధన రంగంలో 5.2 గిగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎం ఈ ఐ ఎల్ కలిగి ఉంది. తమిళనాడు ప్లాంట్ కొనుగోలు ద్వారా ఈ రంగంలో తన స్థానాన్ని సంస్థ మరింత బలపరుచుకుంటోంది. అలాగే, దేశంలో విద్యుత్ అవసరాలను తీర్చడంతో పాటు స్థిరమైన, భారీ స్థాయిలో పనిచేసే ఉత్పత్తి ఆస్తుల పోర్ట్‌ఫోలియోను నిర్మించే లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తోంది.టి ఏ క్యూ ఏ నేవేలీని తన ప్రస్తుత విద్యుత్ ఉత్పత్తి ఆపరేషన్లలో సులభంగా సమన్వయం చేయడాన్ని ఎం ఈ ఐ ఎల్ ఎనర్జీ ప్రాధాన్యంగా తీసుకుంటోంది. దీని ద్వారా ఆపరేషనల్ ఎక్సలెన్స్, సమర్థవంతమైన ఆస్తి నిర్వహణ తదితరాలకు సంస్థ కట్టుబడింది. ఈ సందర్భంగా ఎం ఈ ఐ ఎల్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సలిల్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ..ఉన్నత నాణ్యత గల విద్యుత్ ఉత్పత్తి ఆస్తులను స్వాధీనం చేసుకోవడంలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తోంది. ఈపీసీ రంగంలో మా అత్యుత్తమ నైపుణ్యాన్ని మౌలిక సదుపాయాల యాజమాన్యంతో కలిపి వ్యూహాత్మక మార్పు సాధించడానికి ఈ కొనుగోలు తోడ్పడుతుంది. మా ప్రధాన దృష్టి, దేశీయ ఇంధన భద్రతను పెంపొందించే, నమ్మదగిన విద్యుత్ సరఫరా అందించే, భారతదేశ దీర్ఘకాలిక అభివృద్ధికి మద్దతు ఇచ్చే వ్యూహాత్మక పెట్టుబడులపై కొనసాగుతుంది. థర్మల్, హైడ్రో, పునరుత్పాదక శక్తి రంగాలను సమన్వయం చేసే సమతులిత, స్థిరమైన విద్యుత్ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో నిర్మాణానికి మేము కట్టుబడి ఉన్నాము అని అన్నారు.టి ఎ క్యూ ఎ నేవేలీ స్వాధీనం మా ఆర్గానిక్ , ఇనార్గానిక్ వృద్ధి వ్యూహాలకు అనుగుణంగా ఉంది. భారత విద్యుత్ రంగంపై మాకు ఉన్న విశ్వాసాన్ని ఇది ప్రతిబింబిస్తోంది అని అన్నారు. ఎం ఈ ఐ ఎల్ ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి, చమురు, సహజ వాయువు , పునరుత్పాదక శక్తి, మౌళిక సదుపాయాలు, తయారీ , నీటి నిర్వహణ తదితర రంగాల్లో గణనీయమైన పెట్టుబడులు పెట్టింది. భవిష్యత్తులో భారత ఇంధన స్వావలంబన, ఆర్థిక స్థిరత్వంకు తోడ్పడే అవకాశాలను పరిశీలించి ముందుకు సాగుతోంది.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## శ్రమశక్తి విధానంలో మనుస్మృతి ప్రస్తావన...'రాజ్యాంగానికే అవమానం'

### కేంద్రంపై కాంగ్రెస్ ఆరోపణల దాడి

**న్యూఢిల్లీ :** శ్రమశక్తి నీతి ముసాయిదాపై గురువారం కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై దాడిని మరింత తీవ్రతరం చేసింది.మనుస్మృతి వంటి పురాతన గ్రంథాల నుండి ప్రేరణ పొందిందని, అందువల్ల రాజ్యాంగానికి 'అవమానం' చేయడమే కాకుండా బిఆర్.అంబేద్కర్ వారసత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇన్‌చార్జి కమ్యునికేషన్స్ జైరాం రమేశ్ శ్రమశక్తి నీతి2025 ముసాయిదాను ఉటంకిస్తూ మన దేశంలో కులవ్యవస్థ, కులతత్వానికి దోహదపడిన మనుస్మృతి నుండి ఇది ప్రేరణ పొందిందన్నారు. జైరాం రమేశ్ ఇక్కడ 'పిటిఐ'తో మాట్లాడుతూ 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఆమోదించినప్పటి నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) రాజ్యాంగానికి వ్యతిరేకంగానే ఉన్నదని ఆరోపించారు. అది మనుస్మృతి విలువలపై ఆధారపడి లేదని విమర్శించారు. మన రాజ్యాంగాన్ని అవమానించడాన్ని ఖండించాలని ఆయన అన్నారు.

## ట్రంప్‌ను ఎదుర్కొనే ధైర్యం మోదీకి లేదు

### బిహార్ ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ



**నలంద :** భారత్‌-పాక్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించే ధైర్యం ప్రధాని మోదీకి లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. నీతీశ్ కుమార్ పాలనలో బిహార్ పేపర్ లీకేజీలు, పేలవమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలకు నిలయంగా మారిందని ఆరోపించారు. బిహార్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు భూమి లేదని అమిత్ షా అన్న వ్యాఖ్యలపై రాహుల్ మండిపడ్డారు. అదానీ లాంటి వ్యాపారవేత్తలకు రూపాయికే భూమి ఎలా కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు చోరీ ద్వారానే ఎన్‌డిఎ అధికారం చేపట్టిందని రాహుల్ మరోసారి ఆరోపించారు. రెండు భారత్‌దేశాలు ఉన్నాయని, అందులో ఒకటి అదానీ, అంబానీ, మోదీలదే అని విమర్శించారు. మరొకటి తనది, ప్రజలదేని, ఏమి చేసినా ఉద్యోగాలు రావని పేర్కొన్నారు. గురువారం బిహార్‌లోని నలందలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ ప్రధాని మోదీపై ఈ మేరకు విరుచుకుపడ్డారు. 'ఒక హిందూస్థాన్ అదానీ, అంబానీ, ప్రధాని మోదీలది. రెండో హిందూస్థాన్ మీది (ప్రజలు). రెండో దాంట్లో ఏమి చేసినా మీకు (ప్రజలు) ఉద్యోగాలు రావు. ఎందుకంటే ప్రధాని మోదీ అదానీ, అంబానీల చేత చైనా వస్తువులను విక్రయించాలని చూస్తున్నారు. వాటిని దేశ పౌరులతో పాటు బిహారీలు కొనుగోలు చేసేలా చూస్తున్నారు. ప్రధాని మోదీ ఇక్కడకు (బిహార్) వచ్చి యువతకు ఒక్క మాట చెప్పారు. బిజెపి మొబైల్ డేటా ఛార్జీలను తగ్గించిందని చెప్పారు. తద్వారా యువత ఫేస్‌బుక్, ఇన్‌స్టాలో రీల్స్ చేసుకుంటున్నారని చెప్పారు. నేను బిహార్ యువతను ఒక్కటి అడుగుతున్నాను. రీల్స్, ఇన్‌స్టా చూడటం ద్వారా ఏమైనా ప్రయోజనం ఉందా? ఇన్‌స్టా చూస్తే మీ జేబులోకి డబ్బు చేరుతుందా? మీరు ఇన్‌స్టా, ఫేస్‌బుక్ చూస్తే అంబానీ జేబులోకి డబ్బు వెళుతుంది' అని రాహుల్ గాంధీ అన్నారు.

**'ఇందిరా గాంధీ అంత ధైర్యం మోదీకి లేదు'**

ప్రధాని మోదీని భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో పోల్చారు రాహుల్‌గాంధీ. 1971 యుద్ధం సమయంలో ఇందిరాగాంధీ అమెరికా ముందు భయపడలేదని తలవంచలేదని, కానీ ప్రధాని మోదీకి ట్రంప్‌ను ఎదిరించే సామర్థ్యం లేదని అన్నారు.' 1971 బంగ్లాదేశ్ యుద్ధంలో భారత్‌ను బెదిరించడానికి అమెరికా తన విమానాలను, నావికాదళాన్ని పంపింది. ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీ, మీ నావికాదళానికి మేం భయపడం. మీరు చేయాల్సింది చేయండి. మేం చేయాల్సింది మేము చేస్తామని అన్నారు. ఇందిరా గాంధీ ఒక మహిళ. కానీ ఆమెకు ఒక పురుషుడి కంటే ఎక్కువ ధైర్యం ఉంది. నరేంద్ర మోదీ పిరికివారు. ఆయనకు అమెరికా అధ్యక్షుడిని ఎదిరించే సామర్థ్యం లేదు. నేను ఆయనను సవాలు చేస్తున్నా. నరేంద్ర మోదీకి ధైర్యం ఉంటే, బిహార్‌లో జరిగే ఏ సమావేశంలోనైనా , అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబుతున్నారని అని చెప్పాలి. అలాగే ఆపరేషన్ సిందూర్‌ను ఆపలేదని కూడా చెప్పాలి. కానీ ఆయన అలా చేయలేరు. ట్రంప్ ఇప్పటికే 50 సార్లు మోదీని అవమానించారు. కానీ ట్రంప్ అబద్ధం చెబుతున్నారని చెప్పే ధైర్యం మోదీకి లేదు. ట్రంప్‌ను కలిసే ఛాన్స్ మోదీకి వచ్చింది. కానీ, ఆయన భయంతో ఆయనను కలవడం లేదు. ఆయన అజ్ఞాతంలో కూర్చున్నారు. ప్రధానికి అంత ధైర్యం లేదు' అని రాహుల్ గాంధీ విమర్శించారు.

## 'ఛట్ పూజ'ను కాంగ్రెస్, ఆర్‌జెడి అవమానిస్తున్నాయ్


### ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసం చొరబాటుదారులను రక్షిస్తున్నాయి : ప్రధాని మోదీ విమర్శ



**ఛాప్రా/ముజఫర్‌నగర్ :** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ దగ్గరపడుతోన్న వేళ ప్రచార వేడి పెరుగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాగా, ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన ఛట్ పూజను కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలు అవమానించాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసం చొరబాటుదారులను రక్షిస్తున్నాయని మండిపడ్డారు. ఛట్ పూజ సందర్భంగా యమునా నదిలో స్నానం చేయాలని ప్లాన్ చేయడం ద్వారా మోదీ డ్రామా చేసేందుకు ప్రయత్నించారని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించిన విషయం తెలిసిందే. రాహుల్ వ్యాఖ్యలపై బిహార్‌లోని ముజఫర్‌పూర్, చాప్రా పట్టణాల్లో గురువారం జరిగిన ర్యాలీలలో ప్రధాని స్పందించారు. ఛట్ పూజ తర్వాత ఇది తన మొదటి బీహార్ పర్యటన, ఈ పండుగ భక్తికి మాత్రమే కాదు, సమానత్వానికి కూడా నిలయమని, అందుకే తమ ప్రభుత్వం ఈ పండుగకు యునెస్కో వారసత్వ ట్యాగ్ పొందడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తాను ఛట్ పూజకు దక్కాల్సిన గౌరవం లభించేలా చూసుకుంటూ బిజీగా ఉండగా, కాంగ్రెస్, ఆర్‌జెడికు చెందిన వారు ఈ పండుగను తిట్టిపోస్తున్నారు, దీనిని డ్రామా, నౌతంకి అని పిలుస్తున్నారని ఆయన ఏ నాయకుడి పేరును ప్రస్తావించకుండా మోదీ విమర్శలు చేశారు. ఇండియా కాంగ్రెస్ కూటమి, ఆర్‌జెడి-కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప మరేమీ చేయలేకపోయాయి, వాటి కోసం వారు చొరబాటుదారులను రక్షిస్తున్నారని ఆరోపించారు. తమ ప్రత్యర్థులను 'నామ్‌దార్' (వంశపారంపర్య వ్యక్తులు) అని అభివర్ణిస్తూ, టీ అమ్మే వెనుకబడిన తరగతి నాయకుడు ఇంతటి ఉన్నత స్థాయికి చేరుకోవడం ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయని మోదీ అన్నారు. ఆర్‌జెడి-కాంగ్రెస్ మ్యానిఫెస్టో నిజానికి రేటు చార్ట్, వారి వాగ్దానాలు 'రంగ్‌దారీ', విమోచన క్రయధనం, అవినీతి, దోపిడీ కోసమే అని ఆయన ఆరోపించారు. 'ఆర్‌జెడి-కాంగ్రెస్ పాలనను ఐదు పదాల్లో చెప్పొచ్చు. కట్టా (నాటు తుపాకీ), క్రూరతా (క్రూరత్వం), కటుత (దురుద్దేశం), కుశాసన (సుపరిపాలన లేకపోవడం), కరప్షన్ (అవినీతి).. ఇవే ఆ పార్టీల పాలనా విధానాలు. ఆయుధం ఉన్న చోట క్రూరత్వం ఉంటుంది. ఆటవిక రాజ్యం వస్తుంది. ఆర్‌జెడి అధికారంలో ఉన్న సమయంలో షోరూంలో నుంచి వాహనాలను దోచుకెళ్లారు. వారి హయాంలో బిహార్‌లో 35వేల నుంచి 40వేల వరకు కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి' మోదీ మండిపడ్డారు. ఇక, మహాఘట్‌బంధన్‌లో విభేదాల గురించి ప్రస్తావిస్తూ మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్‌జెడి-డీకాంగ్రెస్ పార్టీలది నూనె నీటి లాంటి బంధమని, ఆ రెండూ ఎప్పటికీ కలవవన్నారు. బిహార్‌లో వారు కలిసి చేస్తున్న ర్యాలీలన్నీ ఓట్ల కోసం చేస్తున్న బూటకపు చర్యలే అని ప్రధాని ఎద్దేవా చేశారు. తనను విమర్శించడం అంటే.. కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ, ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్ తమ జన్మహక్కులా భావిస్తున్నారని అన్నారు.

## చాబహార్ పోర్ట్‌పై 6నెలల గడువు పెంపు

### అమెరికా ఆంక్షల నుంచి భారత్‌కు ఊరట



**న్యూఢిల్లీ :** ఇరాన్‌లోని చాబహార్ పోర్టు విషయంలో భారత్‌కు భారీ ఊరట లభించింది. అమెరికా విధించే ఆంక్షలు ఈ పోర్టుపై పడవని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ఆరు నెలల వరకు అమెరికా ఆంక్షల నుంచి దీనికి మినహాయింపు లభించిందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు భారత్ చర్చలు చేస్తూనే ఉందని చెప్పారు. ఇటీవల రష్యా చమురు కొనుగోళ్లపై అమెరికా విధించిన ఆంక్షల ప్రభావంపైనా అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయుల ఇంధన భద్రతే లక్ష్యంగా తమ నిర్ణయం ఉంటుందని వివరించారు. మధ్య ఆసియా దేశాలతో భారత్ వాణిజ్యం చేసేందుకు చాబహార్ పోర్టు ప్రధాన మార్గంగా ఉంది. ఈ పోర్టు అభివృద్ధి, నిర్వహణలో భారత్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టులో భారీగా పెట్టుబడులు పెట్టింది. కజఖిస్థాన్, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, కిర్గిజ్ రిపబ్లిక్, ఉజ్బెకిస్థాన్ వంటి దేశాలకు భారత్ ఇక్కడినుంచి సరకు రవాణా చేయవచ్చు. పాకిస్థాన్‌తో సంబంధం లేకుండా అఫ్గానిస్థాన్‌కు భారత్ అందించే ఆహార ధాన్యాలను కూడా ఈ మార్గంలోనే చేరవేస్తున్నారు.

### 370 మిలియన్ల మేర పెట్టుబడులు

ఈ ఓడరేవులో 10ఏళ్ల పాటు టెర్మినల్ నిర్వహణ కోసం గత ఏడాది భారత్‌-ఇరాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. భారత్‌కు చెందిన ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ సంస్థ 370 మిలియన్ల మేర పెట్టుబడులు పెట్టింది. తొలుత ఆంక్షలు విధించిన అమెరికా, ఆ తర్వాత మినహాయింపును ఇచ్చింది. అయితే, తాజాగా ఆ గడువు ముగిసిన నేపథ్యంలో మళ్లీ ఈ గడువు పొడిగించింది. ఫలితంగా చాబహార్ పోర్ట్‌లోని షహీద్ బెహెష్తీ టెర్మినల్ అభివృద్ధి, నిర్వహణకు భారత్‌కు వీలు కలిగింది. అయితే, ఈ ఒప్పందం తర్వాత భారత్‌కు అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. 'ఇరాన్‌పై అమెరికా కొన్ని ఆంక్షలు విధించింది. వాటి అమలు కొనసాగుతూనే ఉంటుంది. ఏ సంస్థ అయినా, దేశమైనా టెహ్రాన్‌తో వ్యాపార లావాదేవీలు జరిపితే, వారు కూడా వాటి పరిధిలోకి వస్తారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి' అని పేర్కొంది. ఈ ఒప్పందాన్ని సంకుచిత దృష్టితో చూడకూడదని అప్పట్లో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అమెరికాకు కౌంటర్ ఇచ్చారు. 'వాషింగ్టన్ గతంలో ఎన్నడూ ఇలా చేయలేదు. చాబహార్ విషయంలో అమెరికా వైఖరే గమనిచండి. ఆ పోర్టును విస్తృత కోణంలో చూస్తే సరైనదే అని వెల్లడించింది. చాలా కాలం నుంచి పోర్టుపై పనిచేస్తున్నాం. కానీ, ఎప్పుడూ సుదీర్ఘకాలం ఒప్పందం చేసుకోలేదు. దీనికి ఇరాన్ వైపు సమస్యలు, జాయింట్ వెంచర్ భాగస్వామి మార్పులు, నిబంధనలు ఇలా చాల సమస్యలు ఉన్నాయి. వాస్తవానికి దీర్ఘకాలిక ఒప్పందంతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. చివరికి ఎట్టకేలకు సమస్యలు పరిష్కరించుకొని డీల్‌పై సంతకాలు చేశాం. ఇది లేకపోతే రేవు నిర్వహణ కష్టమైపోతుంది. అంతిమంగా చాబహార్ వల్ల ఈ ప్రాంతం మొత్తానికి ప్రయోజనం లభిస్తుంది.' అని జై శంకర్ అభిప్రాయపడ్డారు.

## వివిప్యాట్‌లు ఉపయోగించాలనే నిబంధనేమీ లేదు : ఎస్ఇసి




**ముంబయి :** స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్ (వివిప్యాట్) యంత్రాలను ఉపయోగించడానికి చట్టాలు లేదా నియమాలలో ఎటువంటి నిబంధన లేదని మహారాష్ట్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఇసి) పేర్కొంది. ఓటింగ్ ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడానికి మహారాష్ట్రలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిప్యాట్ యంత్రాలను ఉపయోగించి నిర్వహించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. వివిప్యాట్ యంత్రాల వినియోగం సాధ్యం కాకపోతే, గ్రామీణ, పట్టణ పౌర సంస్థలకు ఎన్నికలు బ్యాలెట్ పత్రాలను ఉపయోగించి నిర్వహించాలని కాంగ్రెస్ శాసనసభ్యుడు (సిఎల్‌పి) నాయకుడు విజయ్ వాడేట్టివార్ అన్నారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌తో సహా రాష్ట్రంలోని వివిధ స్థానిక సంస్థలకు ఎన్నికలు జనవరి 2026 నాటికి పూర్తి కానున్నాయి. కొన్ని మినహాయింపులు మినహా, రాష్ట్రంలోని దాదాపు అన్ని స్థానిక సంస్థల ఎన్నికలు బహుళ సభ్యుల వార్డు వ్యవస్థ కింద నిర్వహించబడుతున్నాయని ఎస్ఇసి బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లతో కూడిన సాంకేతిక మూల్యాంకన కమిటీ (టిఇసి), బహుళ సభ్యుల వ్యవస్థల కోసం వివిప్యాట్ అటాచ్‌మెంట్‌లకు అనుకూలమైన ఓటింగ్ యంత్రాల అభివృద్ధిని అధ్యయనం చేస్తోందని అది తెలిపింది. కమిటీ తుది నివేదిక ఇంకా సమర్పించాల్సి ఉందని, అందువల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిప్యాట్‌లను ఉపయోగించడం ప్రస్తుతం సాధ్యం కాదని ఎస్ఇసి తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఇవిఎంలు) ఉపయోగించాలనే నిబంధనను 2005లో సంబంధిత చట్టాలు, నియమాలలో చేర్చారు. అయితే, వివిప్యాట్‌ల వినియోగానికి సంబంధించి ఎటువంటి చట్టపరమైన నిబంధన లేదని అది పేర్కొంది. మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికలు ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ చట్టం, 1888, బాంబే ప్రావిన్షియల్ మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం, 1949, మహారాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్స్, నగర్ పంచాయతీలు, పారిశ్రామిక టౌన్‌షిప్‌ల చట్టం, 1965, మహారాష్ట్ర జిల్లా పరిషత్‌లు, పంచాయతీ సమితీల చట్టం, 1961, ముంబై గ్రామ పంచాయతీల చట్టం, 1958 నిబంధనల ప్రకారం నిర్వహించబడుతున్నాయని ఎస్ఇసి తెలిపింది. ఈ చట్టాలను లేదా నియమాలను సవరించడం దాని అధికార పరిధిలోకి రాదని కూడా స్పష్టం చేసింది.

## ఓటర్ల జాబితాలో అవకతవకలకు వ్యతిరేకంగా రేపు నిరసన



**ముంబయి :** మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలకు వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమి నవంబరు 1వ తేదీన నిరసన ప్రదర్శన నిర్వహించనుంది. కార్యక్రమానికి శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాక్రే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధినేత శరద్ పవార్, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధ్యక్షుడు రాజ్ థాక్రతో సహా మహా వికాస్ అఘాడీ భాగస్వామ్యపక్షాల అగ్ర నాయకులు నాయకత్వం వహించనున్నారు. నిరసన కార్యక్రమానికి సంబంధించి రోడ్‌మ్యాప్‌ను ఖరారు చేయడానికి గురువారం ముంబయిలోని వైబి చవాన్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నసీమ్ ఖాన్, రైతులు, కార్మికుల పార్టీ (బిడబ్ల్యుపి) జయంత్ పాటిల్, వామపక్షాల నాయకులు సమావేశమయ్యారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో శివసేన (యుబిటి) నాయకుడు అనిల్ పరాబ్ మాట్లాడుతూ దక్షిణ ముంబయిలోని ఫ్యాషన్ స్ట్రీట్ నుండి బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి) ప్రధాన కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 4 గంటల మధ్య నిర్వహించబడుతుందని చెప్పారు. నిరసన ప్రదర్శన వల్ల పౌరులకు ఎటువంటి అసౌకర్యం కలగదని ఆయన అన్నారు. శరద్ పవార్, ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాకరీ సహా రాష్ట్రంలోని మొత్తం ప్రతిపక్ష నాయకత్వం ఈ మార్చ్‌లో పాల్గొంటుందని, ఇది శాంతియుతంగా జరుగుతుందన్నారు. ఓట్ల దొంగతనం, ఓటర్ల జాబితాలలో అవకతవకలు వంటి అంశాలను హైలైట్ చేస్తామని సేన (యుబిటి) ఎమ్మెల్సీ అన్నారు. మహారాష్ట్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఇసి) స్థానిక సంస్థల ఎన్నికలను నియంత్రించే చట్టాలు లేదా నియమాలలో ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్ (వివిప్యాట్) యంత్రాలను ఉపయోగించడానికి ఎటువంటి నిబంధన లేదని పేర్కొనడంపై పరాబ్ స్పందిస్తూ ప్రతిపక్షాలు ఎస్ఇసి ప్రకటనను అధ్యయనం చేస్తున్నాయని చెప్పారు. 2017లో నాందేడ్ వాఘాలా నగర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో వివిప్యాట్ పరీక్ష జరిగినందున ఎస్ఇసి వాదన నమ్మశక్యం కాదని కాంగ్రెస్ ప్రతినిధి సచిన్ సావంత్ అన్నారు. ఈ వాదనకు ఎటువంటి ఆధారం లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ స్వయంగా ఈ అంశాన్ని హైలైట్ చేసినందున కాంగ్రెస్ పూర్తిగా ఉమ్మడి నిరసన ర్యాలీకి మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు. పార్టీ నాయకత్వం ఈ మోర్చాలో పాల్గొంటుందని సావంత్ అన్నారు. జనవరి 31, 2026 నాటికి పూర్తి కానున్న గ్రామీణ, పట్టణ సంస్థల ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలను సరిదిద్దాలని, క్రమరాహిత్యాలను తొలగించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయని, రాష్ట్రంలోని ఓటర్ల జాబితాలో దాదాపు కోటి మంది బోగస్ ఓటర్లు ఉన్నారని వారు పేర్కొన్నారు. ఈ నెల ప్రారంభంలో, శివసేన (యుబిటి), కాంగ్రెస్, ఎన్‌సిపి (ఎస్‌పి), ఎంఎన్‌ఎస్ నాయకులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్, ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి వివిధ చిరునామాలు, అసెంబ్లీ విభాగాలలోని ఓటర్ల జాబితాలో నకిలీ ఓటర్లు ఉన్నట్లు ఎత్తి చూపారు.

## కేంద్ర కార్మిక విధాన ముసాయిదాపై కేరళ ప్రభుత్వం మండిపాటు




**తిరువంతపురం :** కేంద్ర కార్మిక విధాన ముసాయిదాపై కేరళ కార్మిక, విద్యా శాఖ మంత్రి శివన్‌కుట్టి తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిని కార్మిక వ్యతిరేక, రాష్ట్రాల హక్కులను హరించేదిగా ఆయన అభివర్ణించారు. కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 'శ్రమ శక్తి నీతి 2025' అనే కొత్త విధానం రాజ్యాంగబద్ధమైన కార్మిక హక్కులను, సామాజిక న్యాయం అనే భావనను పూర్తిగా తిరస్కరిస్తుందని ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. కార్మికుల హక్కుల గురించి మాట్లాడే విధాన పత్రం ఆధారంగా భారత రాజ్యాంగానికి బదులుగా 'మనుస్మృతి' వంటి పురాతన గ్రంథాలు, 'రాజధర్మ', 'శ్రమధర్మ' వంటి భావనలను ఉదహరించే విధానాన్ని కేరళ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని మంత్రి అన్నారు. ఇది తీవ్రంగా ఖండించదగినదన్నారు. కార్మికులు 'హక్కులు కలిగిన పౌరులు' అని, వారిని లొంగిపోయే బానిసలుగా చేసే ఒక రహస్య ప్రయత్నమని ఆయన మండిపడ్డారు. కుల ఆధారిత కార్మిక విభజనను సమర్థించే అటువంటి ఆలోచనలను తిరిగి తీసుకురావడం సామాజిక న్యాయానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి, కార్మిక సంక్షేమం రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలోని అంశాలు అని మంత్రి అన్నారు. 'కొత్త ముసాయిదా విధానం రాష్ట్రాలను పూర్తిగా విస్మరిస్తుంది. కార్మిక, ఉపాధి విధాన మూల్యాంకన సూచిక వంటి విధానాల ద్వారా రాష్ట్రాలను ర్యాంక్ చేయడానికి, కేంద్రం కార్పొరేట్ అనుకూల విధానాలను విధించడానికి దారితీస్తుందని ఆయన అన్నారు. ఇది సమాఖ్య సూత్రాలను స్పష్టంగా ఉల్లంఘించడమేనన్నారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనం, శాశ్వత ఉపాధి వంటి కార్మికుల ప్రాథమిక అవసరాలపై ఈ విధానం పూర్తిగా మౌనంగా ఉందని శివన్‌కుట్టి అన్నారు. ఇది అమలు యంత్రాంగాలను బలహీనపరుస్తుందని, కార్మిక రంగంలో దోపిడీని పెంచడానికి మాత్రమే ఉపయోగపడుతుందని ఆయన ఆరోపించారు. కార్మికుల సంక్షేమం, హక్కులను పరిరక్షించడంలో కేరళ దేశానికి ఒక నమూనా అని మంత్రి అన్నారు.

## మహిళాశక్తి రాజకీయశక్తిగా మారితే దేశాన్ని తీర్చిదిద్దగలం : ప్రియాంక



**వయనాడ్ :** దేశంలో మహిళలు 50 శాతం ఉన్నారని, ఈ మహిళాశక్తిని రాజకీయ శక్తిగా ఉపయోగిస్తే దేశాన్ని తీర్చిదిద్దగలరని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా పేర్కొన్నారు. మహిళల ప్రయత్నాలనూ తరచూ గుర్తుచడం లేదన్నారు. అయితే వారి కుటుంబానికిగానీ, సమాజానికి కాని సమస్యలు ఎదురైనప్పుడు వారికి అండగా నిలబడేది మహిళలేనని ఆమె ఉద్ఘాటించారు. పదింజరతర పంచాయతీ వయనాడ్‌లో నిర్వహించిన కుటుంబంశ్రీ సిడిఎస్ వార్షిక వేడుకల్లో ప్రియాంకా గాంధీ పాల్గొని మాట్లాడారు. మహిళలు ఒక సమష్టి శక్తిగా తమ బలాన్ని అర్థం చేసుకున్నప్పుడు, ఈదేశాన్ని తీర్చిదిద్దగలరన్నారు. మన మన దేశంలో 50 శాతం మంది మహిళలు ఉన్నారని, ఈ మహిళా శక్తి సమష్టిగా రాజకీయ శక్తిగా ఉపయోగించాలని సూచించారు. అందువల్ల మహిళలు ఎక్కువ శాతం రాజకీయాల్లోకి వస్తారని తాను ఆశిస్తున్నానన్నారు. పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత కార్యక్రమంలో భాగమైన కుడుంబశ్రీలో భాగమైన మహిళలు తమ సొంత కుటుంబాలను పోషించుకోడమే కాకుండా, ఒకరికొకరు సహాయం కూడా చేసుకున్నారని ఆమె అన్నారు.


SHRIRAM Finance **వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీనపరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించబడినది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | AP28TE 6777 | Swathi Boora | TATA LPT 3118 CUMMINS V DIESEL | 2013 |
| 2 | AP02AF 7291 | Venu Gopalrao Marnwni | INNOVA EURO 425 V DIESEL | 2010 |
| 3 | AP36TA 2127 | Nepal Reddy Chandupatla | TOYOTA INNOVA P | 2011 |
| 4 | AP16TY 8555 | Rajesh Thothurla | TATA LPT 3118 CUMMINS FBT | 2011 |
| 5 | TS36T 8197 | Renuka Gollena | AL 2518 FBT-T | 2018 |
| 6 | TS07UA 2153 | Aedla Suresh | CHEVROLET TAVERA NEO-P | 2014 |
| 7 | TS15UB 0533 | Ravindhar Reddy Manchinilla | AL 4923 | 2014 |
| 8 | AP39TH 5579 | Bikshapathi Gorriparthu | TATA LPK 2518 FBT | 2019 |

**AUCTION DATE:01-11-2025**

VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL

గమనిక : వేలం తేది ప్రకటన నుండి బండి అమ్ముడు అయే వరకు వర్తించును

**SHRIRAM FINANCE LIMITED**

D.No:5-11-503 & 504, Kandakatla Gateway 3rd floor, KUC X Road, Hanamkonda - 506009. Cell : 9849955900, 9573787776



**FORMAT – C1**
**(CHAPTER-3 PARA-3.5)**

**Declaration about Criminal Cases**

**(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India & Anr.)**

Name and address of candidate: **ANAND RAO JOLLU,**
**H.No.8-4-369, B23, FF4, Aditya Nagar, Hyderabad-500018.**

Name of political party : **INDEPENDENT**

*Name of Election : **Assembly BYE-Election 2025**

*Name of Constituency : **61-Jubilee Hills**

I **ANAND RAO JOLLU** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A)** Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | **JMFC (Mobile), Sangareddy** | **CC No. 1873/20204 Dt: 07-12-2024** | **386, 447, 427, 504, 34 of IPC** | **Criminal Intimidation (extortion), unlawful trespass, property damage and provocation to breach peace.** |

**(B)** Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | **Maximum Punishment Imposed** |
|---|---|---|---|
| **N/A** | **Not Applicable** | **Not Applicable** | **Not Applicable** |

ప్రజాపక్షం
శుక్రవారం, 31 అక్టోబరు

# ట్రంప్, జిన్‌పింగ్ సర్దుబాటు

ప్రపంచ వాణిజ్యానికి రాజకీయాలకు ఇబ్బందికరంగా తయారైన అమెరికా – చైనా ప్రజారిపబ్లిక్ వాణిజ్య ఉద్రిక్తతలను ఆ రెండు అగ్రరాజ్యాల అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్, జి జిన్‌పింగ్ మధ్య గురువారం బుసాన్(దక్షిణ కొరియా)లో జరిగిన చర్చలు పూర్తిగా సడలించకపోయి ఉండవచ్చు. కాని ఉద్రిక్తతల సడలింపున కు, పరస్పర సహకారాభివృద్ధికి బాట వేశాయనవచ్చు. రెండు దేశాల వాణిజ్య బృందాలు పలుదఫాలు చర్చల ద్వారా తక్షణ అంగీకారాలపై ఏకాభిప్రాయం సాధించిన మేరకు వాటికి అధ్యక్షలిరువురూ ఆమోదముద్ర వేశారు. వచ్చే ఏప్రిల్‌లో ట్రంప్ చైనా పర్యటనకు, ఆ తదుపరి జిన్‌పింగ్ అమెరికా సందర్శనకు మార్గం సుగమమైంది. ఈ అగ్రనేతలిరువురూ కలుసుకోవటం ఆరేళ్ల తదుపరి ఇదే మొదటిసారి. ఉక్రేన్–రష్యా యుద్ధం, తైవాన్ తదితర వివాదాంశాలు చర్చకు వస్తాయని పరిశీలకులు భావించినప్పటికీ తక్షణ వాణిజ్య వివాదాలపైనే వారిరువురు దృష్టి పెట్టారు. సింథటిక్ మత్తు పదార్థం ఫెంటానిల్ తయారీకి అవసరమైన రసాయనాల సరఫరాను నియంత్రించాలన్న అమెరికా విజ్ఞప్తిని చైనా అంగీకరించింది. అలాగే అరుదైన భూగర్భ ఖనిజాల ఎగుమతులపై విధించిన ఆంక్షలు సడలించటానికి కూడా చైనా అంగీకరించింది. ఈ రెండూ స్వదేశంలో రాజకీయాల్లో ట్రంప్‌కు తక్షణ కీలకాంశాలు. ఈ అంశాలపై వివాదం కారణంగానే చైనా నుంచి దిగుమతులపై సుంకాలను ట్రంప్ 47నుంచి 57శాతానికి పెంచారు. ఇప్పుడు ఆ పెంచిన 10శాతాన్ని ట్రంప్ వెనక్కి తీసుకున్నారు. జిన్‌పింగ్‌తో చర్చల ఫలితాల పట్ల ట్రంప్ చాలా ఉత్సాహంగా కనిపించారు. బుసాన్ సమావేశం అమెరికా – చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య ప్రతిష్టంభనను సడలించింది. సంబంధాల పెరుగుదలకు నాంది పలికింది. మిత్రులు, ప్రత్యర్థులపై సమానంగా సుంకాలు విధిస్తూ వివిధ దేశాలను లొంగదీసుకునే ఎత్తుగడలు పాటిస్తున్న ట్రంప్ ఇప్పటికే చైనాతో సుంకాల యుద్ధంలో ఉన్నారు. చైనా దీటుగా నిలబడటంతో అనేక సడలింపులు ప్రకటించారు. అయితే వాణిజ్యంలో ఉద్రిక్తతల సడలింపు చర్యలు ఇరు దేశాలకూ అవసరం. దేశంలో తన ఆత్మహత్యాసదృశ ఆర్థిక విధానాల పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్న ట్రంప్‌కు చైనాతో ఘర్షణ నివారణ అవసరం. సుంకాల పెంపుదలతో అమెరికాకు ఎగుమతులు తగ్గిపోయి, ఆర్థిక మాంద్యంలో పడుతున్న చైనాకు ఆ సుంకాల తగ్గింపు అవసరం. అమెరికా, చైనాలు ప్రపంచంలో వరుసగా ఒకటి, రెండు స్థానాల్లో ఉన్న ఆర్థిక వ్యవస్థలు. వాటి మధ్య ఘర్షణ రెండు దేశాలకు నష్టదాయకం. రష్యా నుండి చైనా, భారత్‌లు క్రూడ్ అయిలు కొనుగోలు చేస్తూ పుతిన్ యుద్ధయంత్రానికి తోడ్పాటు ఇస్తున్నాయన్న ఆరోపణతో ట్రంప్ ఆ రెండు దేశాలపై 40శాతం అదనపు సుంకం విధిస్తున్నారు. అయితే ఆ అంశం జిన్‌పింగ్‌తో చర్చల ఎజెండాలోకి రాలేదు. భారత్‌తో కూడా వాణిజ్య ఒప్పందానికి చేరువలో ఉన్నామని ట్రంప్ ప్రకటించటం గమనార్హం. తమ వ్యవసాయోత్పత్తులకు చైనా, భారత్ మార్కెట్‌ను సంపాదించి, మార్కెట్ మాంద్యాన్ని అరికట్టటం ట్రంప్ ప్రాధాన్యాంశాల్లో ఒకటి. భారత్‌తో వాటిపైనే ఒత్తిడి చేస్తున్నారు. చైనా ఇప్పటికే సోయాబీన్‌ను ఇతర వ్యవసాయోత్పత్తులను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవటం మొదలు పెట్టింది. చైనా నుంచి అరుదైన భూగర్భ ఖనిజాల ఎగుమతిపై ఆంక్షలకు 'ఆటంకం' తొలగిందని ట్రంప్ ప్రకటించారు. కాబట్టి బుసాన్ సమావేశం ఇరుదేశాలకూ లాభసాటి తప్ప ఏ ఒక్కరికో విజయంకాజాలదు. అయితే 'చైనా అభివృద్ధి దార్శనికత అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా చేయాలన్న (ఎంఎజిఎ – మెగా ) ట్రంప్ దార్శనికతతో కలిసి సాగుతుందని ట్రంప్‌తో చర్చల్లో జి వ్యాఖ్యానించినట్లు చైనా మీడియా తెలియజేయటం పరిశీలకులకు ముఖ్యంగా అమెరికాలోని ట్రంప్ వ్యతిరేక వామపక్షవాదులను దిగ్భ్రాంతిపరిచింది. ట్రంప్ మెగాకు వ్యతిరేకంగా వారు ఆందోళన చేస్తున్నారు. జి వ్యాఖ్య నవంబర్ 4న జరిగే న్యూయార్క్ మేయర్ ఎన్నికలపైన, ఇతర రాష్ట్రాల్లో గవర్నర్‌ల ఎన్నికల పైన ప్రభావం చూపుతుందని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రపంచ వ్యవహారాల్లో అమెరికాకు పోటాపోటీగా నిలబడి సమఉజ్జీ అనిపించుకోవటమే చైనా లక్ష్యం.

# సముద్రంలో చైనా డేటా సెంటర్

## నరేంద్ర మోదీ, చంద్రబాబు నిజంగా భవిష్యత్ దార్శనికులా!



ఎం.కోటేశ్వరరావు

సముద్రంలో చైనా నిర్మించిన పదమూడు వందల టన్నుల బరువుగల డేటా సెంటర్ ఆదివారం నాడు (2025 అక్టోబరు26న) ప్రారంభమైంది. ఇది గాలి మరలతో ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను వినియోగించనుంది. హై క్లౌడ్ అనే కంపెనీ మొదటి దశలో భాగంగా 24మెగావాట్ల కేంద్రాన్ని షాంఘై తీరంలో నెలకొల్పింది. న్యూస్ అట్లాస్ వెల్లడించిన సమాచారం ప్రకారం సముద్రం ఒడ్డున నిర్మించిన గాలి మరల విద్యుత్ కేంద్రం నుంచి 95శాతం విద్యుత్‌ను ఈ కేంద్రానికి సరఫరా చేస్తారు, సముద్రపు నీటిని చల్లబరిచేందుకు వినియోగిస్తారు. మొత్తం 22.6 కోట్ల డాలర్ల ఖర్చుతో నిర్మించిన ఈ కేంద్రంలో సాంప్రదాయపు డేటా సెంటర్ల కంటే 23శాతం విద్యుత్ వినియోగం తగ్గుతుంది. సముద్రంలో 114 అడుగుల అడుగున ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలోని ఒక్కో గదిలో 4 నుంచి ఐదు వందల సర్వర్లు ఉంటాయి. సముద్రంలో ఏర్పాటు చేసిన టెలికాం కేబుల్ ద్వారా ఈస్టర్న్ డేటా, వెస్ట్రన్ కంప్యూటింగ్ వ్యూహం ప్రకారం ప్రధాన భూభాగంలోని కేంద్రానికి అనుసంధానం చేశారు. రానున్న రోజుల్లో ఇలాంటివే మరో వందగదులను నిర్మించి విస్తరిస్తారు. మైక్రోసాఫ్ట్ కంపెనీ చైనాలో 2015లో పైలట్ ప్రాజెక్టుగా సముద్రంలో ఒక డాటా కేంద్రాన్ని నిర్మించింది. ప్రాజెక్ట్ నాటిక్ పేరుతో చేసిన ఈ ప్రయోగానికి స్వస్తి పలికి 2024 జూన్‌లో దాన్ని సముద్రంలో మానివేసింది. ఆదివారం నాడు సముద్రంలో తొలి వాణిజ్య డాటా కేంద్రాన్ని నిర్మించి ప్రారంభించిన తొలి దేశంగా చైనా చరిత్రకెక్కింది. ఇలాంటివే మరో రెండు నిర్మాణంలో ఉన్నాయి. ఈ కేంద్రం చైనాలో అతి పెద్ద తొలి స్వేచ్ఛా వాణిజ్య కేంద్రం ఉన్న హైనాన్ సమీపంలో ఉంది. పూర్తిగా విదేశీ పెట్టుబడులతో నిర్మించారు.

విశాఖలో అదానీ, ఎయిర్‌టెల్ కంపెనీలతో కలిసి గూగుల్ నిర్మించనున్న డేటా కేంద్రం ఎంత మందికి ఉపాధి కల్పిస్తుందన్నది చర్చ. లింక్డిన్‌లో వచ్చిన ఒక విశ్లేషణ జర్మనీలోని బిఎఎస్ఎఫ్ రసాయన కంపెనీతో డేటా సెంటర్ల ఉపాధిని పోల్చింది. సదరు జర్మనీ సంస్థ 684మెగావాట్ల విద్యుత్‌ను వినియోగిస్తుంది, 50వేల మందికి పూర్తి స్థాయి ఉపాధి కల్పిస్తున్నది. అదే ఖర్చుతో డాటా కేంద్రం 2,283మెగా వాట్ల విద్యుత్‌ను వినియోగించే చోట పూర్తి కాలపు ఉపాధి 6,849 నుంచి 13,699 మందికి చూపుతుంది. రసాయన ఫ్యాక్టరీ ఒక మెగావాట్‌కు 73 మందికి ఉద్యోగ కల్పన చేస్తుంటే డేటా సెంటర్ ఒక మెగావాట్‌కు 3 నుంచి ఆరు ఉద్యోగాలను ఇస్తున్నది. గూగుల్ ఆధునిక సాంకేతిక ప్రక్రియలను వినియోగిస్తుంది గనుక ఇంకా తగ్గవచ్చు. ఆ లెక్కన చూసినా విశాఖలో నిర్మించే ఒక గిగావాట్(వెయ్యి మెగావాట్లు) కేంద్రం మూడు నుంచి ఆరువేల మందికి పర్మనెంటు ఉద్యోగాలు కల్పిస్తుంది. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పిన అంకెలు దీనికి దగ్గరగా ఉన్నాయి. దానికి భిన్నంగా రాష్ట్ర మంత్రి లోకేష్ చెప్పారు. ఇద్దరికి సమాచార వనరు ఏమిటి ? ఈ విషయాన్ని చెప్పటానికి బిడియపడాల్సిందేముంది. అదే గూగుల్‌ను అడిగితే అందించిన ఇతర విశ్లేషణలు కూడా దీనికి దగ్గరగానే ఉన్నాయి. ప్రైవేటు కంపెనీలన్నీ సాధ్యమైనమేరకు తక్కువ మందితో పని చేయించుకొనేందుకు చూస్తాయి. కన్సల్ట్ మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేసిన సిడ్నీలోని డాటా కేంద్రం 2023లో అకస్మాత్తుగా ఆగిపోయింది. తగినంత మంది సిబ్బంది లేని కారణంగా జరిగిన ఆ అంతరాయం 46 గంటల పాటు సేవల నిలిపివేతకు దారితీసింది. అప్టైమ్ ఇనిస్టిట్యూట్ అనే సంస్థ సిబ్బంది కొరత గురించి పేర్కొన్నది. ప్రపంచ డేటా సెంటర్లలో 2019లో ఇరవైలక్షల మంది పూర్తి కాలపు ఉద్యోగులు ఉంటే 2025 నాటికి కేంద్రాలు పెరిగినా 23లక్షల మంది మాత్రమే ఉన్నారు. ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగులా అన్నది వివరణ లేదు. ప్రపంచంలో ఇప్పుడున్న 122 గిగావాట్ల సామర్థ్యంలో సగటు తీసుకుంటే ఒక్కో గిగావాట్‌కు 18,700 ఉన్నట్లు కనిపిస్తున్నది. విశాఖ గూగుల్ సెంటర్‌కు అందరూ కలసి 20 నుంచి 30వేల



మంది ఉంటారని కూడా పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. డాటా కంపెనీలు సిబ్బందిని చేర్చుకోవటం, నిలుపుకోవటంలో తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నాయి. చిన్న కేంద్రాలు(ఒకటి నుంచి ఐదు మెగావాట్లు) 8 నుంచి 15 మంది, ఐదు నుంచి ఇరవై మెగావాట్ల కేంద్రాలు 15 నుంచి 35 మంది, ఇరవై అంతకు మించిన సామర్థ్యం కలిగినవి 35 మందికి పైగా, 40 మెగావాట్ల సంస్థలు 45 మందిని, వంద మెగావాట్లు అంతకు మించి సామర్థ్యం కలిగినవి కొద్దిమందితోనే నిర్వహిస్తున్నాయి, ఎందుకంటే యాంత్రీకరణ మరియు నిర్వహణ ప్రమాణాలతో ఉండే వ్యవస్థలు అందుకు దోహదం చేస్తాయి. నియమించుకుంటున్నాయి. డేటా సెంటర్లలో మొత్తం 230 రకాల సిబ్బంది అవసరం అని చెబుతున్నారు. అయితే చిన్న సంస్థలు అంతమందిని నియమించవు, అవి అవసరమైనపుడు పొరుగు సేవలను ఉపయోగించుకుంటాయి. నగర డేటా సెంటర్ల అవసరమైన నిపుణులు దొరక్క ఇబ్బందులు పడుతున్నాయి.

రెండును రెండుతో కలిపినా, హెచ్చవేసినా ఫలితం నాలుగే. ఇది చెప్పటానికి గణితమేధావులతో పనిలేదు. డేటా సెంటర్లతో కలిగే పర్యావరణహాని, విషపూరితమైన వ్యర్ధాల వంటి ఇతర దుష్ఫలితాల గురించి వైఎస్ జగన్మోహనరెడ్డి చెప్పినా(అఫ్ కోర్స్ అధికారంలో ఉన్నపుడు ఈ పెద్దమనిషి వీటి గురించి చెప్పలేదు, ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా నోరు విప్పరు) ఆ రంగం గురించి అధ్యయనం చేసినవారు చెప్పినా విషయం ఒకటే. ఎవరైనా రాజకీయాలతో నిమిత్తం లేని వారు చెబితే చూశారా రాష్ట్ర అభివృద్ధిని వ్యతిరేకించేవారు జగన్‌తో చేతులు కలిపి అవే వాదనలు చేస్తున్నారంటూ ప్రచార దాడికి దిగుతున్నారు. అంటే నోరు మూయించేందుకు ఇదొక రకం నియంతృత్వపోకడతప్ప మరొకటి కాదు. తేమ కారణంగా యంత్రాలు పనికి రాకుండా పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున అమెరికాలోని డేటా కేంద్రాలన్నీ పొడివాతావరణం ఉండే ప్రాంతాల్లోనే ఏర్పాటు చేశారని చెబుతున్నారు.పెట్టుబడిలో నాలుగో వంతు సబ్సిడీలు, సంవత్సరాల తరబడి రాయితీ ధరలకు నీరు, విద్యుత్ అందజేస్తున్న తరువాత ఏ పెట్టుబడిదారుడు మాత్రం చంద్రబాబు నాయుడు దరిచేరడు ! డాటా సెంటర్ మాప్ డాట్ కామ్ సమాచారం ప్రకారం గూగుల్‌కు ప్రపంచంలో 113 డాటా సెంటర్లు ఉండగా వాటిలో 68 పని చేస్తున్నాయి, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. వీటిలో ఎందరు ఉద్యోగులు పని చేస్తున్నారని అడిగితే సమాచారం లేదని బదులు వచ్చింది. ప్రపంచంలో గూగుల్ సంస్థలో లక్షా 83వేల మంది పనిచేస్తున్నారనే సమాచారం ఉంది తప్ప ఏ విభాగంలో ఎందరు అన్నది లభ్యం కావటం లేదు. ఎవరికైనా దొరికితే ఆ విశ్లేషణ జత చేస్తాను. మానవహక్కుల ఫోరం (హెచ్ఆర్ఎఫ్) సమాచారం ప్రకారం అమెరికాలోని అరిజోనా, టెక్సాస్ మరికొన్ని డాటా సెంటర్ల రెండిటిలోనూ కలిపి ప్రత్యక్షంగా 400 మందికి పరోక్షంగా 3,100 మంది ఉపాధి దొరుకుతున్నట్లు పేర్కొన్నది. లోకేష్ చెప్పినట్లు లక్షా 88వేల ఉద్యోగాల్లో 88వేలు పర్మనెంటు అనుకుంటే మొత్తం గూగుల్ ఉద్యోగులు విశాఖలోనే ఉంటారన్నట్లుగా భావించాలి, అది జరిగేదేనా !

డేటా అనేక విధాలుగా కీలక పాత్ర పోషిస్తున్న పూర్వరంగంలో మనదేశం కూడా వెనుకబడకూడదు. కానీ నరేంద్రమోదీ లేదా రెండింజన్ల పాలనలో ఉన్న ప్రభుత్వాలు గానీ ఎంతో నిర్లక్ష్యం చేశాయన్నది అంకెలే చెబుతున్నాయి.2019లో 350 మెగావాట్ల సామర్థ్యం ఉండగా 2025 నాటికి 1,350 మెగావాట్లకు చేరుతుందని చెబుతున్నారు. ఈ రంగంలో మిగిలిన దేశాలు ఎంతో ముందున్నాయి.దీనికి కూడా నెహ్రూయే కారణం అని చెబుతారేమో తెలియదు. ముందు చూపు లేకపోవటం తప్ప మరొకటి కాదు.చైనాలో గూగుల్, ఫేస్‌బుక్, వాట్సప్‌లు లేవు, మైక్రోసాఫ్ట్ కొన్ని ప్రయోజనాల రంగ సంస్థల్లో తప్ప ప్రభుత్వం వినియోగించటం లేదు.కృత్రిమ మేథ, క్వాంటమ్ కంప్యూటింగ్‌లో చైనా వెనుకబడిందని ఎవరూ కూడా చెప్పటం లేదు.తాజా సమాచారం ప్రకారం 2024నాటికి చైనాలో డేటా వాణిజ్యం విలువ 47.23 బిలియన్ డాలర్లు కాగా 2030 నాటికి అది 97.30బి.డాలర్లకు పెరుగుతుందని రిసర్చ్ అండ్ మార్కెట్స్ సంస్థ పేర్కొన్నది. స్టాటిస్టా సంస్థ విశ్లేషణ మరోవిధంగా ఉంది.అమెరికాలో 2025 నాటికి డాటా సెంటర్ల ఆదాయం 171.9 బిలియన్ డాలర్లు, కాగా చైనాలో 103.19 బిలియన్ డాలర్లని 2030 నాటికి 142.64 బి.డాలర్లకు పెరుగుతుందని అంచనా. మరో సమాచారం ప్రకారం ప్రపంచ డేటా సెంటర్ల సామర్థ్యం 2024నాటికి 122.2 గిగావాట్లు. దీనిలో అమెరికా 53.7(44శాతం) కలిగి ఉండగా చైనా 31.9 గిగావాట్లు కలిగి ఉంది. మూడో స్థానంలో ఒక కూటమిగా ఐరోపా యూనియన్ 11.9 గిగావాట్లు, మనదేశం 3.6గా ఉంది. చైనాలో జత చేసిన సామర్థ్యాన్ని పని చేయించటం లేదని వార్తలు వచ్చాయి. దీన్ని బట్టి అర్ధం అవుతున్నదేమిటి ? దేశం వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాలన్నింటా వృద్ధి చెందితేనే డేటా కేంద్రాలకు చేతినిండా పని ఉంటుంది. గడచిన పదకొండు సంవత్సరాలుగా కబుర్లు తప్ప అభివృద్ధి లేని కారణంగా డేటా సెంటర్ల సామర్థ్యం కూడా పెరగలేదన్నది స్పష్టం.విశ్లేషకులు కొందరు చెబుతున్నట్లు లేకపోతే విశాఖ గూగుల్ సెంటర్ అయినా ఈగలు తోలుకుంటూ కూర్చోవాల్సిందే. దేశాన్ని, రాష్ట్రాన్ని వికసిత్ భారత్‌లో ఎక్కడికో తీసుకుపోతామని ప్రధాని నరేంద్రమోదీ, ఆయన అడుగుజాడల్లో లేదా అడుగులకు మడుగులొత్తుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక మంది దృష్టిలో దేశంలో అతి పెద్ద దార్శనికులు, ఇతరులకు తట్టనిది అనేకం వారికి కనిపిస్తాయని చెబుతారు. ఆ ప్రచారం వలన దేశానికి ఎంత లాభమో తెలియదు గానీ నష్టం కలిగిస్తున్నారంటే ఎవరూ నొచ్చుకోవాల్సిన అవసరం లేదు. పరిశోధన మరియు అభివృద్ధి(ఆర్ అండ్ డి) నేడు ప్రపంచాన్ని ఎలా నడిపిస్తున్నాయో చెప్పనవసరం లేదు.ఈ ప్రపంచంలో పదకొండవ స్థానం నుంచి నాలుగవ స్థానానికి తెచ్చిన ఘనత నాదే అంటారు మోదీ. కాసేపు అంగీకరిద్దాం, ఆ పురోగతి ఇతర రంగాల్లో ఉందా ? వాటిలో కీలకమైన పరిశోధనకు కేటాయింపుల సంగతేమిటి ? 1995–96 నుంచి 2014–15వరకు రెండు దశాబ్దాల వార్షిక సగటు జిడిపిలో 0.73 శాతం ఉంది. యుపిఏ పాలనలో 2008–09లో జిడిపిలో 0.8శాతం నిధులు కేటాయిస్తే మోదీ ఏలుబడిలో 2017–18లో 0.7, ఇప్పుడు 0.64శాతానికి తగ్గించారు. దీనికైతే జవహర్‌లాల్ నెహ్రూ కారణం కచ్చితంగా కాదు. అన్నీ వేదాల్లో ఉన్నాయనే భావజాలంతో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వ పెద్దల ఈ నిర్వాకాన్ని చంద్రబాబు నాయుడు సమర్ధిస్తారా ? 2013 నాటి సైన్స్ మరియు టెక్నాలజీ విధానంలో, 2017–18 ఆర్థిక సర్వేలో కూడా కనీసం రెండు శాతం కేటాయించాలని చెప్పిన అంశం ఎవరికీ తెలియదా ? ఇద్దరు నేతలు దేశ దేశాలు తిరుగుతున్నారు కదా ఎక్కడ ఎంత మొత్తం ఖర్చు చేస్తున్నారో తెలుసుకోరా ? ఎందుకీ నిర్లక్ష్యం ? మన అభివృద్ధి మీద గణనీయమైన ప్రభావం చూపించేది 2047నాటి వరకు కనీసం ఒక శాతం, ఆదర్శవంతంగా(ఐడియల్) ఉండాలంటే మూడుశాతం చొప్పున ఖర్చు చేయాలని నిపుణులు చెబుతున్నారు. పరిశోధన రంగంలో మనం ప్రపంచ బస్‌ను అందుకోకుండా చేసింది ఎవరంటే ఎవరిని చూపాలి ? పరిశోధనలకు మనం తక్కువ కేటాయిస్తున్నా, పరిశోధనా పత్రాలు గణనీయంగానే మనవారు సమర్పిస్తున్నారూ అని సమర్థించుకొనేవారిని చూసి నవ్వాలో ఏడవాలో అర్థం కావటం లేదు ! ఎలాంటి పాలకులను మోస్తున్నాంరా బాబూ అని తల పట్టుకోవాలి !!

# బిజెపి – బిఆర్ఎస్ 'విలీనం' ఒక అంతులేని కథ!



ఎస్.కె. జకీర్

'మోదీ, నిన్ను దేశం నుంచి తరిమేస్తాం. మాకు నిధులు ఇచ్చేటోన్నే తెచ్చుకుంటాం. నీ ఢిల్లీ కోటను బద్దలు కొట్టడానికి కూడా నేను సిద్ధంగా ఉన్నా' అని 2023లో వరంగల్‌లో జరిగిన సభలో కెసిఆర్ గర్జించారు. తర్వాత కొన్నినెలల్లోనే రాష్ట్ర రాజకీయాలు తలకిందులయ్యాయి. రేవంత్ రెడ్డి రూపంలో వచ్చిన సునామీతో తన సిఎం కుర్చీ నుంచి కెసిఆర్ కింద పడిపోయారు.ఆ దెబ్బకు 'జాతిపిత' గంగవెర్రులెత్తారు. ఏమి జరుగుతుందో పూర్తిగా తెలుసుకునే లోపే అధికారం చేజారిపోయింది. 'నన్ను ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటా. నాకు జరిగే నష్టమేదీ లేదు' అని అసెంబ్లీ ఎన్నికల వేళ చెప్పినట్టుగానే ఆయన మాట మీద నిలబడ్డారు. ఎర్రవల్లి ఫార్మ్ హౌజ్‌లోనే మకాం పెటారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిభాషలో చెప్పాలంటే 'కెసిఆర్ తనను తానే బందీ చేసుకున్నారు'. ఫార్ములా ఈ కారు రేసు, కాళేశ్వరం స్కామ్, ఫోన్ ట్యాపింగ్ వంటి అనేక కేసులు కెసిఆర్,బిఆర్ఎస్ ప్రముఖుల చుట్టూ ఉచ్చు బిగుసుకున్నాయి. లిక్కర్ స్కాం లో కవిత అరెస్ట్‌తో కెసిఆర్ అప్పట్లో ఆత్మరక్షణలో పడ్డారు. 'బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేయడానికి రెడీ అయిపోయారు. ప్రస్తుతం చుట్టుముడుతున్న అనేక సమస్యల నుంచి బయటపడాలంటే ఇదే సరైన మార్గమని కెసిఆర్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన చర్చలు రెండు పార్టీల మధ్య సానుకూల వాతావరణంలో సాగుతున్నట్లు సమాచారం ఉంది. తెలంగాణ ఉద్యమాన్ని పద్నాలుగేండ్ల పాటు నడపడంతో పాటు, పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ ఇక చరిత్రగా మిగిలిపోవచ్చును. ఆ పార్టీని బిజెపీలో విలీనం చేయడానికి అధినేత కెసిఆర్ సిద్ధమయ్యారు. ఢిల్లీ ఎన్నికలు ముగిసిన తర్వాతనే ఈ విలీన ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అరెస్ట్‌తో తమకు అక్కడ కలిసి వస్తుందని బిజెపి ధీమాగా ఉంది. ఒకవేళ ఈ లోపు బిఆర్ఎస్‌ను విలీనం చేసుకుంటే ఆ పరిణామం తమకు ఇబ్బంది కలిగిస్తుందని బిజెపి నేతలు భావిస్తున్నారు. ఆ ఎన్నికలలోపే విలీనం పూర్తయితే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని లిక్కర్ స్కామ్ కక్ష సాధింపేనని ఆప్ ఎదురు దాడి చేసే అవకాశం ఉందని కాషాయ నేతలు అంచనా వేస్తున్నారు. విలీనం జరిగితే బిఆర్ఎస్‌లో కీలక నేతలుగా ఉన్న కెసిఆర్, కెటిఆర్, హరీశ్ రావు పరిస్థితి ఏంటన్న అంశంపై కూడా చర్చ జరుగుతున్నది. గతంలో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన సబిత ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి లాంటి నేతలంతా తిరిగి సొంత గూటికి చేరతారన్న ప్రచారం చాలా రోజుల నుంచి సాగుతోంది. అయితే బిజెపిలో బిఆర్ఎస్ విలీనం అయితే వలసలకు బ్రేక్ పడే అవకాశం ఉంటుంది. ఇటీవల కాంగ్రెస్‌లో చేరి అసంతృప్తితో ఉన్న వారు కూడా తిరిగి బిఆర్ఎస్‌లోకి వచ్చే ఛాన్స్ ఉంది. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కెసిఆర్ లాంటి బలమైన నాయకత్వం తమకు ఉందని బిఆర్ఎస్ కేడర్‌కు మెసేజ్ వెళ్లే అవకాశం ఉంది. తెలంగాణలో ప్రతిపక్షమే లేదని భావిస్తున్న కాంగ్రెస్‌కు ఈ పరిణామం ఇబ్బందిగా మారే అవకాశం ఉంటుంది. బిజెపి, బిఆర్ఎస్ కలిస్తే ప్రతిపక్షం బలం భారీగా పెరిగే ఛాన్స్ ఉంది. బిఆర్ఎస్ విలీనం అయితే తెలంగాణ బిజెపిలో కొత్త జోష్ రానుంది. దక్షిణాదిలో కర్నాటక తర్వాత బిజెపి అధికారం వచ్చే ఛాన్స్ ఉన్న రాష్ట్రంగా తెలంగాణ మారే అవకాశం ఉంటుంది.2028లో అధికారమే లక్ష్యంగా ఆ పార్టీ అన్ని అస్త్రాలను ప్రయోగించనుంది''.అంటూ ఒక న్యూస్ ఛానల్ 2024 ఆగస్టులో ఒక కథనాన్ని ప్రసారం చేసింది.ఈ కథనాన్ని తీవ్రంగా ఖండించడంతో పాటుగా ఆ ఛానల్ కు బిఆర్ఎస్ పార్టీ లీగల్ నోటీసులు కూడా పంపించింది.

కాగా గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయినా 39 మంది ఎమ్మెల్యేల విజయంతో బిఆర్ఎస్ బలమైన ప్రతిపక్షంగా నిలిచింది.2014 ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపికి వచ్చిన సీట్లు కలిపితే మొత్తం సీట్లు 68. అనంతరం జరిగిన 2018 ఎన్నికల్లో ఈ సంఖ్య 89. ఇటీవలి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలకు వచ్చిన సీట్లు మొత్తం 47. సీట్ల సంఖ్యను పక్కన పెడితే,ఈ రెండు పార్టీల ఓట్ల శాతాన్ని పరిశీలిస్తే రాజకీయాలు తలకిందులు అవుతాయని అర్థం చేసుకోవచ్చు. 2014లో బిఆర్ఎస్, బిజెపికి వచ్చిన ఓట్ల శాతం కలిపితే 41.07. కాంగ్రెస్కు వచ్చిన ఓట్ల శాతం 25.02 మాత్రమే.2018లో బిఆర్ఎస్+బిజెపి ఓట్ల శాతం 53.88. అదే కాంగ్రెస్‌కు ఓట్ల శాతం 28.04 మాత్రమే. 2023లో బిఆర్ఎస్+బిజెపికి ఓట్లను




కలిపితే మొత్తం పోలైన ఓట్లలో 51.25 శాతం.అదే కాంగ్రెస్ ఓట్ల శాతం 39.4. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్+బిజెపి ఓట్ల శాతం 51.76. ఈ లెక్కలను పరిశీలిస్తే 2023 ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి కలిసి పోటీచేసి ఉంటే కచ్చితంగా విజయం సాధించే అవకాశం ఉండేదన్న అంచనాకు రావొచ్చు. తాను తీహార్ జైలులో ఉన్నపుడు బిఆర్ఎస్ ను బిజెపిలో విలీనం చేయడానికి తమ పార్టీ నాయకులే కుట్ర చేశారంటూ ఎమ్మెల్సీ కవిత ఆరోపించడం, తమపై కేసులను రూపు మాపడానికి గాను పార్టీనిబిజెపిలో విలీనం చేయడానికి కూడా సిద్ధమని బిజెపి అగ్రనాయకత్వంతో రాయబారం నడపాలంటూ తనను కెటిఆర్ సంప్రదించినట్లు బిజెపి ఎంపి సిఎం.రమేశ్ బహిర్గతం చేయడం అయిదు నెలల కిందట సంచలనం రేపిన ఘటనలు. బిఆర్ఎస్ అటువంటి రాయబారమేదీ చేయలేదని, బిజెపిలో ఎన్నడూ పొత్తు పెట్టుకోబోమని కెసిఆర్ మీడియా సమావేశం పెట్టి స్పష్టత ఇవ్వనంతవరకు 'విలీనం డైలమా' కొనసాగుతూ ఉంటుందని విశ్లేషకులంటున్నారు. ఇక కెసిఆర్‌తో ఢీ అంటే ఢీ అన్న రీతిలో పోరాడుతున్న బండి సంజయ్, ఈటల రాజేందర్‌తో పాటు కిషన్ రెడ్డి ఈ 'విలీనాన్ని' వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు ఎడమొహం పెడమొహంగా ఉన్న ఈ ముగ్గురు నేతలు బిఆర్ఎస్ విలీనాన్ని వ్యతిరేకించడంలో మాత్రం ఒక్కటైనట్లు సమాచారం ఉన్నది. అయితే కెసిఆర్ ఏ క్షణంలో నిర్ణయం మార్చుకుంటారో ఎవరూ అంచనా వేయలేరు. ఈ విషయం బిజెపికి అగ్రనాయకత్వానికి బాగా తెలుసు. ఇదిలా ఉండగా తెలంగాణ రాజకీయ వాతావరణం జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో మళ్లీ వేడెక్కింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. ఈ ఉపఎన్నిక బిఆర్ఎస్ పార్టీకే ముగింపు ఘట్టంగా నిలవబోతోందని స్పష్టం చేశారు. వెంగళరావునగర్ డివిజన్‌లో నవీన్ యాదవ్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల, ప్రజలకు భావోద్వేగపూర్వక పిలుపునిచ్చారు. గత పాలనలో బిఆర్ఎస్ చేసిన విధ్వంసాన్ని గుర్తుంచుకుని, వారి మోసపూరిత రాజకీయాలకు తావివ్వకూడదన్నారు. జూబ్లీహిల్స్‌ను ఎన్నో సంస్కృతులను, జాతులను కలిపిన మినీ ఇండియాగా కీర్తించారు. సిఎం రేవంత్‌రెడ్డి దూరదృష్టితో రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తుమ్మల అభినందించారు.నియోజకవర్గ అభివృద్ధికి స్థానికుడు అయిన నవీన్ యాదవ్‌కు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఉప ఎన్నికల ఫలితాలపై పూర్తి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ ప్రాంతంలోని దాదాపు 46 వేల మంది పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పట్ల ప్రజాభిమానాన్ని పెంచాయని వివరించారు. పార్టీలో విభేదాలు లేవన్నారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలను పార్టీ అధిష్టానం నిశితంగా గమనిస్తోందని, పెద్ద ఎత్తున నాయకత్వ మార్పులు, బాధ్యతల పునర్విభజనకు అవకాశాలు ఉన్నాయని గుర్తుచేశారు. కాంగ్రెస్‌లో పురాతన కుటుంబాలకు సరైన ప్రాధాన్యం ఇవ్వబడుతుందని కూడా ఆయన హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటు మళ్లింపు జరుగుతోందని ఆరోపించారు. ఇది బిఆర్ఎస్ చరిత్రలో పదేళ్లుగా కొనసాగుతున్న పద్ధతేనని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించిన సందర్భంలో ఇప్పుడు ఓటు చోరీ ఆరోపణలు ఎవరి మీదో ప్రజలకు తెలుసుకోవాలని కోరారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత భారీ మెజారిటీతో గెలుపు లక్ష్యంగా, పార్టీ అధినేత కెసిఆర్ అధ్యక్షతన, ఎర్రవెల్లి నివాస ప్రాంగణంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాగంటి సునీత సహా, ఉప ఎన్నిక కోఆర్డినేటర్లుగా ఉన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, పార్టీ సీనియర్ నేతలు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎమ్మెల్సీ మహమూద్ అలీ, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జి. జగదీశ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు పాల్గొన్నారు.క్షేత్రస్థాయిలో ఇప్పటిదాకా కొనసాగుతున్న ప్రచారం సంబంధిత అంశాల మీద అధినేతకు ఇంచార్జిలు రిపోర్ట్ చేశారు.పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. అయితే బిఆర్ఎస్, బిజెపి విలీనానికి సంబంధించిన అనుమానాలు,అపోహలు,సోషల్ మీడియా ప్రచారం జూబిలీహిల్స్ ఉపఎన్నికను ప్రభావితం చేసే అవకాశాలను కొట్టి పారేయలేం.గెలుపోటములను ఖరారు చేసే స్థాయిలో ముస్లిం మైనారిటీల ఓటర్లు ఈ నియోజకవర్గంలో ఉన్నందున ఆ రెండు పార్టీల 'రహస్య మైత్రి' గురించిన ప్రచారం నిస్సందేహంగా బిఆర్ఎస్ కు నష్టం కలిగించవచ్చు.

# తుఫాన్ బాధితులకు సాయం చేయాలి

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రమైన మొంథా వాయుగుండం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలపై తన ముద్ర వేసింది. ఈ తుఫాను బుధవారం రాత్రి తీవ్రంగా దూసుకురావడంతో వరంగల్, నల్గొండ, జనగామ, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఆకాశం తెరచి కురిసిన వర్షం ప్రజల జీవనాన్ని దెబ్బతీసింది. వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలర్ట్ ప్రకారం కురిసిన కుండపోత వర్షం రైతుల జీవితాల్లో పిడుగుపాటు లాంటిది అయింది. చేతికి అందుకునే వరి, కూరగాయలు, పండ్ల తోటలు ఒక్క రాత్రిలోనే నీటమునిగాయి. ఏళ్ల కష్టం క్షణాల్లో చెదిరిపోయింది. వ్యవసాయ భూములు జలమయమయ్యాయి, పశువుల మేత కొరత తలెత్తింది, గ్రామీణ రహదారులు బీభత్స దృశ్యాలుగా మారాయి. తుఫాను తాకిడితో వరంగల్ జిల్లా హనుమకొండ పరిసర ప్రాంతాల్లోని రైతులు తమ పొలాలను రక్షించడానికి ప్రయత్నించినా ప్రకృతి ముందు మానవ శక్తి బలహీనమైపోయింది. వరి పంట సన్నగా ఉన్నప్పుడు కురిసిన వర్షం గింజల నాణ్యతను దెబ్బ తీసింది. కొందరు రైతులు పంట కోతకు సిద్ధమవుతుండగా అకాల వర్షం కా రణంగా నిల్వలో ఉన్న ధాన్యం కూడా తడిసిపో యి ఉపయోగించలేని స్థితికి చేరింది. కూరగాయ ల సాగు చేస్తున్న చిన్న రైతులు మరింత కష్టాల్లో పడిపోయారు. చింత చెట్లు, మామిడి తోటలు, బత్తా యి తోట లు కూలి పోవడంతో రైతులు కన్నీరుమున్నీరయ్యా రు. ఒక పక్క వడ్డీ భారం, మరొక పక్క పంట నష్టం, ఈ రెండింటి మధ్య చిక్కుకుపోయిన రైతు లు తమ భవిష్యత్తు గురించి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితి పెద్దగా భిన్నంగా లేదు. గోదావరి పరివాహక ప్రాంతం, తూర్పు గోదావరి, విశాఖ, విజయనగరం జిల్లా ల్లో పంట నష్టం తీవ్రంగా ఉంది. మత్స్యకారు లు సముద్రంలోకి వెళ్లలేక ఆర్థికంగా నష్టపోయా రు. తీర ప్రాంత గ్రామాల్లో చెరువులు పొంగిపొర్లి ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలించబడ్డారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వా లు తక్షణమే నష్టపరిహారం చెల్లించే చర్యలు తీసుకోవాలి. కేవలం పర్యటనలు, సమావేశాలు, ప్రకటనలతో పరిమితం కాకుండా గ్రామ స్థాయి పం చాయతీ స్థాయిలో పంటల అంచనా నివేదికలు సిద్ధం చేసి రైతుల చేతికి నిజమైన సాయం అందించాలి. ఇది కేవలం ప్రకృతి వైపరీత్యం మాత్రమే కా దు, పరిపాలనా స్పందనకు పరీక్ష కూడా. తుఫానులు, భారీ వర్షాలు ప్రతి సంవత్సరం ఎదురవుతున్నా ముందస్తు చర్యలు ఎందుకు ఫలించట్లేదు అనేది ప్రభుత్వాలు ఆలోచించాల్సిన అంశం. వాతావరణ మార్పుల ప్రభావంతో ఈ తరహా ఘ టనలు మరింత పెరుగుతున్నాయి. రైతుల భవిష్య త్తు కాపాడాలంటే విపత్తు నిర్వహణ వ్యవస్థను శాస్త్రీయంగా బలపరచాలి. పంట బీమా పథకాలు నిజంగా రైతుకు మేలు చేసే విధంగా ఉండాలి. బీమా కంపెనీలు లాభాల కోసం కాకుండా నష్టపోయిన రైతుల పక్షాన నిలబడాలి. ప్రభుత్వాలు ఈ విషయమై కఠినంగా వ్యవహరించి సమయానుసారంగా పరిహారం చెల్లించేలా చూడాలి. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విపత్తును జాతీయ ప్రాధాన్యతతో పరిగణించాలి. నిధుల విడుదలలో ఆలస్యం కాకూడదు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలసి నష్టాల నివేదికను కేంద్రానికి సమర్పించి ప్రత్యేక ఆర్థిక సహాయం పొందే దిశగా కృషి చేయాలి. రైతులు ఈ కష్టసమయంలో తమ పక్కన ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలిగించాలి. ఒకప్పుడు పంట పండించిన రైతు నేడు రుణబాధలో ఉక్కిరిబిక్కిరవుతున్నాడు. పంట నష్టంతో పాటు పశుసంవర్ధక రంగం కూడా నష్టపోయింది. పశువులకు ఆ

లేఖ



హారం కొరత, ఆశ్రయం సమస్య తలెత్తింది. ఈ అంశాలను కూడా నష్టపరిహార ప్యాకేజీలో పరిగణలోకి తీసుకోవాలి. ప్రకృతి విపత్తులు తప్పించలేనివి అయినా వాటి ప్రభావాన్ని తగ్గించడం మన చేతిలో ఉంది. రైతుల ఆర్థిక భద్రత కోసం తక్షణమే ప్రత్యేక ప్యాకే జీ ప్రకటించి నష్టపరిహారం చెల్లించాలి. మట్టి పరీక్షలు చేసి తదుపరి పంటలకు తగిన సూచనలు ఇవ్వాలి. రైతు బంధు, రైతు బీమా పథకాల కింద ఉన్న నిబంధనలను సడలించి వారికి సహాయం చేయాలి. ఈ విపత్తు మనకు పాఠంగా మారాలి. రైతు మన దేశానికి అండగా ఉన్నాడు, అతని చెమట చుక్కే మన ఆహార భద్రతకు మూలం. అలాంటి రైతు విపత్తుల్లో ఒంటరిగా మిగలకూడదు. తుఫాన్ వెళ్లిపోయినా దాని మచ్చలు ఇంకా పొలాల్లో, రైతు గుండెల్లో మిగిలిపోయాయి. మానవతా దృ క్పథంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వ చ్చి రైతుల పక్కన నిలబడితేనే ఈ కష్టకాలం నుంచి వారు బయటపడగలరు. ప్రకృతి మన నియంత్రణలో లేకపోయినా, మన సహాయం మాత్రం మన చేతుల్లో ఉంది. దానిని సమయానికి అందించడం ప్రభుత్వాల నిజమైన బాధ్యత.


– ఆదిరెడ్డి

## దూమపానం ఆరోగ్యానికి హానికరం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : దూమపానం, పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరమని డిప్యూటి డెమో వి సంజీవరెడ్డి అన్నారు. గురువారం ఎంజెపిటిబిసిడబ్లు డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పొగాకు, పొగాకు ఉత్పత్తుల వాడకం వలన కలుగు ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించారు. పొగాకు ద్వారా అధిక రక్తపోటు, గుండె జబ్బులు, పక్షవాతం, నరాల బలహీనత, శ్వాసకోస వ్యాధులు, మూత్రపిండ జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఏ రూపములో కూడా పొగాకు వాడకూడదని హెచ్చరించారు. అసంక్రమిత వ్యాధుల కోఆర్డినేటర్ సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థినిలు పాటించవల్సిన వ్యక్తిగత ఆరోగ్య అంశాల గురించి ఆరోగ్య విద్య అంశాలు పాటించడము వలన సాధారణంగా వ్యా పించు అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. డయేరియా, డిసెంట్రీ, స్కేబిస్, వార్మ్ ఇన్ ఫెస్టేషన్, కీటక జనిత వ్యాధులు, నీరు, ఆహార కలుషితం వలన కలుగు ఆరోగ్య దుష్ప్రభావాల గురించి తెలిపారు. అంబేద్కర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ అమూల్య ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మానస, సిహెచ్ఓ నర్సింహ, ఏఎన్ఎం సుకన్య, కళాశాల అధ్యాపక బృందం ఉన్నారు.

## ఐకెపి సెంటర్ల ఘనత కాంగ్రెస్‌దే

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : ఐకెపి సెంటర్లను 2004లో తీసుకవచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 1వ వార్డు కుడకుడలో శ్రీగౌతమి ఫార్మర్ మార్కెటింగ్ మ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డ్‌కు తీసుకువచ్చేటప్పుడు ఆరబెట్టుకొని, తేమ శాతం లేకుండా తీసుకురావాలని



కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ, కోతి గోపాల్ రెడ్డి, వేములకొండ పద్మ, తన్వీర్ హుస్సేన్ రైతులు పాల్గొన్నారు.



## రైతులను ఆదుకుంటాం – ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ**: మొంథా తుఫాన్ కారణంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ నియోజకవర్గంలో దెబ్బతిన్న వరి పొలాలను ఆయన పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయాధికారులకు ఫోన్ చేసి వెంటనే నేలవాలిన పంట పొలాలను సందర్శించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం అందేలా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. రైతులు అధైర్యపడవద్దని పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన హామి ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా అవాంతరాలను వెంటనే పునరుద్ధరించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట** : మొంథా తుఫాన్ కారణంగా విద్యుత్ సరఫరా అవాంతరాలను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ సిహెచ్ చక్రపాణి అధికారులను ఆదేశించారు. గురువారం తుఫాన్ ప్రభావం వల్ల కరెంట్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడిన ప్రాంతాలన్ని ఆయన సందర్శించారు. అనంతరం సూర్యాపేటలోని 132 కెవి సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరాన్ని సమీక్షించి మాట్లాడారు. జిల్లాలో వర్షాలకి జరిగినటువంటి డ్యామేజి అన్ని కూడా పరిశీలించి వాటిని సత్వరమే పునరుద్ధరించాలన్నారు. జిల్లాలో సుమారు రూ.30లక్షల విలువ గల 72 పోల్స్ ఎల్టిలో, హెటి 22 పోల్స్, 5 ట్రాన్స్‌ఫార్మర్లు నష్టం జరిగినట్లు అధికారులు వివరించారు. వీటన్నింటిని సాయంత్రం లోగా పునరుద్ధరించి కరెంట్ సరఫరా అవాంతరాలు లేకుండా చూడాలన్నారు. సిబ్బంది, ఇంజనీర్లు రాత్రి కూడా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఏఈ ఫ్రాంక్లిన్, సూర్యాపేట డిఇ శ్రీనివాస్, ఏఈలు, ఏడిలు, ట్రాన్స్‌కో డిఈ రామకృష్ణ ఉన్నారు.

## రైతులను ఆదుకోవాలి : సిపిఐ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ**: తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎకరాకు రూ.30వేల పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి, కాల్వపల్లి గ్రామాల్లో నేలకొరిగిన పంట పొలాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల ప్రతి ఏటా అన్నదాతలకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈదురుగాలలు, వర్షం కురవడంతో వరి పొలాలు పూర్తిగా నేలమట్టమై పచ్చదనం నుంచి ఎరుపు రంగుకు మారాయని అన్నారు. ధాన్యం నీటిలో మునిగి మొలకలు రావడం వల్ల గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితి లేదని వాపోయారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాల వల్ల తీరని నష్టం జరుగుతుందన్నారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన పంట పొలాలను పరిశీలించి పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట రైతులు రవికుమార్, భీమ్లానాయక్, వెంకన్న, సప్లి తదితరులు ఉన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

**నల్లగొండ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్**

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :శాంతి భద్రతల పరిరక్షణలో విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన వారి ఆత్మ శాంతి కలగాలని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ అన్నారు. పోలీస్‌అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం పట్టణ కేంద్రంలోని ఎన్‌జి కళాశాల నుండి సైకిల్ ర్యాలీని జిల్లా ఎస్‌పి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ రామగిరి మీదుగా,క్లాక్ టవర్ వరకు పోలీసు సిబ్బంది,పట్టణ యువకులు, విద్యార్థులతో కలిసి అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ విధి నిర్వహణలో అమరులైన అమరవీరుల త్యాగాలు గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామనీ తెలిపారు. వారి త్యాగాల గుర్తుగా అమరవీరుల వారోత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు. దీనిలో భాగంగా పోలీస్ అమరులను గుర్తు చేసుకుంటూ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి రమేష్,నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్‌పి శ్రీనివాసులు, సిఐలు రాఘవరావు, రాజశేఖర్ రెడ్డి,మహ లక్ష్మయ్య శ్రీను నాయక్ ఆర్ఐ లు సంతోష్, శ్రీను,సూరప్ప నాయుడు, హరిబాబు ఎస్ఐలు సైదులు, శంకర్, గోపాల్ రావు,వీరబాబు, శ్రావణి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బ్రెయిలీ లిపిలో హనుమాన్ ఛాలీసా బోధన ప్రపంచానికే ప్రేరణ

**రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : తెలుగు రాష్ట్రాలకే కాకుండా భారతదేశ వ్యాప్తంగా విజువల్లి ఛాలెంజెడ్ పిల్లలకు భగవద్గీత హనుమాన్ ఛాలీసా బ్రెయిలీ లిపిలో వ్రాయించి అంధులకు బోధిస్తూ ఆత్మవిశ్వాసాన్నీ పాదుకొలుపుతూ జీవిత వికాసానికి తోడ్పడుతున్న వేద భారతి చారిటబుల్ ట్రస్ట్ సప్తపర్ణి సంయుక్తంగా ఒక యజ్ఞం వలే చేస్తున్న కృషి ప్రపంచానికే ప్రేరణ అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ కొనియాడుతూ అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో స్థాపించిన వేద భారతి,సప్తపర్ణి వేద పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అంధుల కోసం బ్రెయిలీ లిపిలో రచించిన భగవద్గీత హనుమాన్ చాలీసా పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. గవర్నర్ గోషాలను సందర్శించి డిజిటల్ శబ్ద భగవద్గీత పుస్తకానికి స్పటిక లింగానికి పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. బ్రెయిలీ లిపిలో రాసిన భగవద్గీత శ్లోకాలను నిర్వాహకులు అంధ విద్యార్థులచే చదివే కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ చాలీసా ధైర్యానికి సాహసానికి ఒక సంకేతం అని జీవితంలో దేనినైనా ఎదిరించి విజయం సాధించడానికి హనుమాన్ చాలీసా సంజీవనిలా పనిచేస్తుంది కాబట్టి అంధులకు ఆత్మస్థైర్యం నింపేలా ఈ ప్రయత్నం చేస్తున్న వారికి అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి వేద భారతి ఫౌండర్, రేవెళ్ల అవధాని చిన్మయ మిషన్ చైర్మన్ సర్వేశానందస్వామి, సప్తపర్ణి ఫౌండర్ వారణాసి సూర్యనారాయణ కంచి పీఠం శ్రీకార్యం , పిల్లాయిపల్లి వేద భారతి సప్తపర్ణి నిర్వాహకులు జయరాం అధ్యాపక బృందం పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం ప్రాధాన్యత

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

**ప్రజాపక్షం/బీబీనగర్** : ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య ఇస్తుందని నిన్న కురిసిన భారీ వర్షం నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలవకుండా ధాన్యం కొనుగోలు జరగాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని, ఇంకా పంట మీద ఎంత ధాన్యం ఉందని రైతులను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా ఏమైనా తడిసిందా తడవకుండా టార్పాలిన్‌లు కప్పుకోవాలని సూచించారు. పంట మీద ఉన్న వరి కూడా కొంచెం ఆరిన తరువాత కోత కోయాలని సూచించారు. కేంద్రంలో ఉన్న ధాన్యంను ఎంత మేరకు తేమ శాతం ఉందని పరిశీలించారు. తేమ శాతం వచ్చిన ధాన్యం ఎప్పటికపుడు కొనుగోలు చేసి లారీలకు లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అన్నారు. ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంట నష్టం కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ట్రాక్ షీట్ అప్డేషన్ ఎప్పటికప్పుడు జరగాలని, ప్రతి కేంద్రంలో కనీస మౌలిక వసతులు ఉండాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్ని ధాన్యం కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎపియం మీణా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



రుద్రవెల్లి మూసీ బ్రిడ్జిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నదిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా బ్రిడ్జి వద్ద కాపలా ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లా కార్యనిర్వహణ అధికారి శోభారాణి మండలానికి వచ్చిన ట్రైనింగ్ శిక్షణ డిప్యూట్ కలెక్టర్ సాత్విక్‌తో మూసి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు.

## కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం

**ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మికంగా తనిఖీ సెంటర్ ఇన్‌ఛార్జికి షోకాజు నోటీసు**

**ప్రజాపక్షం/నల్లగొండ(తిప్పర్తి)** : తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు,లారీల ఏర్పాటులో నిర్లక్ష్యం వహించినందుకు గాను ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.గురువారం ఆమె జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తో కలిసి తిప్పర్తి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తుపాను కారణంగా గత రెండు, మూడు రోజులు గా వర్షం వల్ల కొనుగోలు కేంద్రంలోని ధాన్యం తడిసిపోయింది. కొంత మంది రైతులనుండి ధాన్యం కొన్నప్పటికి సకాలంలో లారీ రాకపోవటం ,టార్పాలిన్లు లేకపోవడంతో ధాన్యం తడిసి పోయింది. సెంటర్ ఇన్చార్జి తమకు టార్పాలిన్లు ఇవ్వలేదని, కొన్న ధాన్యాన్ని తరలించేందుకు లారీలు ఏర్పాటు చేయలేదని రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి,డిఎస్ఓ వెంకటేష్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ ,మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ఉన్నారు.

తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

**అనుమతి లేకుండా ఎవరూ సెలవుపై వెళ్లకూడదు**

మొంథా తుఫాను దృష్ట్యా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పని చేసేలా ఈనెల 27 నుండి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్



ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలు,జిల్లా అధికారులతో మొంథా తుఫాను ప్రభావం సహాయక చర్యలు,తదితర పై అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా,డివిజన్,మండల,గ్రామస్థాయి అధికారులు,సిబ్బంది తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 1800 425 1442 నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,జిల్లా అధికారులు ఉన్నారు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో అవినీతి

**అవినీతి అధికారుల అక్రమ ఆస్తులను దేవాలయానికి అటాచ్ చేయాలి : సిపిఐ డిమాండ్**



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అవినీతి అధికారుల ఆస్తులను దేవాలయానికి అటాచ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం యాదగిరిగుట్టలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాలయం ప్రసాద తయారీ మిషన్ నిర్వాణ కాంట్రాక్టర్‌కు చెల్లించవలసిన రూ.11 లక్షల బిల్లును ఇవ్వడం కోసం 20 శాతం డబ్బులు తనకి ఇవ్వాలని సదరు కాంట్రాక్టర్ డిమాండ్ చేసి రూ.1,90,000లకు అవినీతికి పాల్పడి లంచం తీసుకుంటూ నిన్న ఏసీబీకి చిక్కినా ఊడపు వెంకట రామారావు పవిత్రమైన పుణ్యక్షేత్రంలో ఉన్నత స్థాయి అధికారిగా పని చేస్తూ ఎంతో నిజాయితీగా పని చేయాల్సిన అధికారి ఈ రకమైన అవినీతికి అక్రమాలకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. ఒక ఇంక్రిమెంట్ రాకుండా ఉంటేనే ప్రమోషన్కి అర్హతను కోల్పోతాడు కానీ మూడు ఇంక్రిమెంట్లు కూడా రాకుండా ఉన్నప్పటికీ రామారావుకు మాత్రం మూడు ప్రమోషన్లు ఇచ్చి అవినీతి అధికారిగా తయారు చేశారని అన్నారు. దేవదాయ కమిషనర్‌కి, గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి యాదాద్రి దేవాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాల పైన అనేకసార్లు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని చెప్పారు. ఈ రకంగా అధికారుల పైన నిర్లక్ష్యంగా ఉండడం వలన వాళ్ళ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సిపిఐ మున్సిపల్ శాఖ కార్యదర్శి బబ్బురి శ్రీధర్, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఎఐటియుసి మండల కార్యదర్శి గోపగాని రాజు పాల్గొన్నారు.

## సురేష్ మృతికి కారణమైన అధికారులపై చర్యలు

**సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్**

**ప్రజాపక్షం/మోత్కూర్** : మోత్కూరు మండలం పాలడుగు గ్రామ శివరులో బుధవారం ఉదయం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ లైన్ మెన్ ఒర్సు సురేష్ (33) ప్రమాదానికి గల కారకులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని అతని కుటుంబానికి తగు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్‌తో కలిసి ఓర్సు సురేష్ మృతదేహాన్ని భువనగిరి జిల్లా హాస్పిటల్ మార్చురీలో సందర్శించి ఆయన కుటుంబానికి పరామర్శించి అనంతం కుటుంబ సభ్యులు చేస్తున్న రాస్తారోకోకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ముశిపట్ల, పనకబండ, రాగి బావి గ్రామాలకు సంబంధించిన ఏ ఎల్ ఎం సురేష్ ను పాలడుగు గ్రామానికి తీసుకువెళ్లి అత్యవసరం లేకున్నా అతనితో అదనపు పని చేయిస్తున్న సందర్భంలో ఎల్‌సి



తీసుకోకుండా సంబంధిత ఏఈ అక్కడే ఉండి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల నిండు ప్రాణం బలైపోయింది. అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి కారకులైన ఏఇను సస్పెండ్ చేస్తూ అతను పై చర్యలు తీసుకొని మరణించిన సురేష్‌కు ఉద్యోగరీత్యా రావాల్సిన బెనిఫిట్స్‌తో పాటు అదనంగా 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి అతని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాసం కల్పించాలని , అతని పిల్లల చదువుల పూర్తి బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజలు ప్రమాదాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : ప్రజలు ప్రమాదాలకు దూరంగా ఉండాలి, నీటితో నిండి ఉన్న చెరువులు, కుంటలు, నదుల్లోకి ప్రజలు దిగవద్దని జిల్లా ఎస్‌పి కె నరసింహ సూచించారు. వర్షాల దృష్ట్యా మూసి నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున గురువారం సూర్యాపేట రూరల్ పరిధి వేదెరివారిగూడెం వద్ద మూసీ నదిపై భీమారంలో లెవెల్ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహ పరిస్థితిని ఆయన పరిశీలించారు. వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధిక వర్షాల వల్ల చెరువులు, నదులు, కుంటలు నిండి ప్రమాదకర రీతిలో ఉన్నాయని వాటిలోకి చేపల వేటకు వెళ్ళవద్దన్నారు. జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమై ప్రమాదకరంగా ఉన్న స్థలాల వద్ద భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం, నీటి ప్రవాహంలోకి ఎవరు వెళ్లకుండా రోడ్లపై బారికెడ్‌లు, వాహనాలు అడ్డుగా పెట్టడం జరిగిందని



తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సెలవులు రద్దు చేసి సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. ఎస్‌పి వెంట సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, రూరల్ ఎస్ఐ బాలు నాయక్, సిబ్బంది ఉన్నారు.



## ఆదుకుంటాం.... అధైర్యపడొద్దు

**వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే బాలునాయక్**

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి**: మొంథా తుఫాను ప్రభావం వలన గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురయిన కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, గౌరికుంట తండా, చింతకుంట్ల గ్రామాలలోని వరద ప్రాంతాలను గురువారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలు నాయక్ వివిధ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వరద ప్రాంతాల ప్రజలతో ఎంఎల్ఏ మాట్లాడి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని, అధైర్య పడవద్దని హామీ ఇచ్చారు. కొండమల్లేపల్లి నుండి నల్గొండ రహదారి వెంబడి వరద నీరు గౌరికుంటతండాలోకి వెళ్ళకుండా 5ఫీట్ల వెడల్పుతో సిసి కాలువను నిర్మించాలని, దెబ్బతిన్న చెక్ డ్యాంను పునర్‌నిర్మించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ లైన్లు, రోడ్లు, త్రాగు నీటి సదుపాయాలు, డ్రైనేజి వ్యవస్థను, మంచినీటి సరఫరాను వెంటను పునరుద్దరించాలని అధికారులకు సూచించారు. వర్షాల నేపథ్యంలో చిన్నపిల్లలను, మూగజీవాలను ముంపు ప్రాంతాలకు వెళ్ళకుండా అప్రమత్తం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు నాయిని మాధవ రెడ్డి, మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సైదులు పాల్గొన్నారు.

## పంట నష్టంపై నివేదిక అందించాలి

**దెబ్బతిన్న రోడ్లను, నేలకు వాలిన వరి పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవర్**



**ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్))** : సూర్యాపేట దంతాలపల్లి రోడ్డులో నెమ్మికల్లు వద్ద చౌడ చెరువు నుండి రోడ్డుపై నీరు ప్రవహించడం వల్ల రోడ్డు కుంగిపోవటంతో వెంటనే పునరుద్ధరించాలని శుక్రవారం ఉదయం నాటికి రాకపోకలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. గురువారం ఆత్మకూర్(ఎస్) మండలం నెమ్మికల్ వద్ద అధిక వర్షం వల్ల కుంగిపోయిన రోడ్డును, నేలకు వాలిన వరి పంటను పరిశీలించి పంట నష్టంపై పూర్తినివేధిక అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆత్మకూర్(ఎస్) మండలం దాచారం వద్ద ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి తేమ శాతం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం 17 రాగానే వెంటనే కాంటా వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. వర్షం వల్ల ఏమైనా ధాన్యం తడిచాయా అని అడుగగా కొనుగోలు కేంద్రం ఎత్తులో ఏర్పాటు చేయటంతో పాటు, ధాన్యంపై టార్పాలిన్ పట్టాలు కప్పటం వల్ల ధాన్యం తడవలేదని నిర్వాహకులు తెలిపారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ అమీన్‌సింగ్, ఎంపిడిఓ ఎండి హసీం, ఏఓ దివ్య, సెంటర్ ఇంచార్జి అనిత తదితరులు ఉన్నారు.

## చెట్లు నరికివేసిన దేవాలయ కమిటీకి జరిమానా

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : అక్రమంగా చెట్లను నరికివేసిన తాజ్ పూర్ శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీకి జరిమానా విధించినట్లు అటవీ శాఖ రేంజ్ అధికారి రమేష్ నాయక్ తెలిపారు. ఇటీవల చెట్లు నరికి వేసినందుకు గాను అటవీశాఖ రేంజ్ అధికారి రమేష్ నాయక్ విచారణలో భాగంగా ఫిర్యాదు నిరూపణ అవ్వడంతో కమిటీ సభ్యుల పై రూ.12,160 జరిమానా విధించారు. రానున్న రోజుల్లో చెట్లను నరికినచో కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. సకాలంలో స్పందించి చర్యలు తీసుకునందుకు తాజ్ పూర్ గ్రామ ప్రజలు అటవీశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సహచరుడికి గ్రామ పంచాయతీ సిబ్బంది నివాళి

**ప్రజాపక్షం/ధన్వాడ :** మండల కేంద్రమైన ధన్వాడలో గ్రామపంచాయితీ వర్కర్ వాటర్ మెన్ అయిన నర్సింలు అనారోగ్యంతో మృతి చెందారు. గత కొన్ని రోజుల నుంచి నర్సింలు అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు. వాటర్‌మెన్‌గా సేవలందించిన నర్సింలు అకాలమరణంపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు. పార్థిహదేశాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. ఎమ్మెల్యే పిఏ మాధవరెడ్డి గ్రామ మాజీ సర్పంచు అమరేందర్‌రెడ్డి మరియు గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు బిల్ కలెక్టర్ బాలకృష్ణ, కారోబార్ భానుతో పాటు గ్రామపంచాయితీ సిబ్బంది అఖిలపక్ష నాయకులు పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ పార్థిహదేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు.

## పెబ్బేరు నూతన ఎంపిడిఒను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ పెబ్బేరు :** పెబ్బేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ నూతన ఎంపిడిఒగా బిట్టు వెంకటేశ్వర్లు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన ఎంపిడిఒను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడు, నరసింహనాయుడు, కృషయ్య, రణధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవికుమార్, సీనియర్ నాయకులు రామ్



రెడ్డి, గుమ్మడం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి




**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** ఎఐటియుసి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి శివ శంకర్ కోరారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1920లో ఎఐటియుసి ఏర్పడ్డ నాటినుండి బ్రిటిషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా, యూనియన్లు పెట్టుకునేహక్కుకావాలని బ్రిటిషు ప్రభుత్వం మెడలువంచి ప్రమాదకర నష్టపరిహారచట్టం 1923, 1926లో ట్రేడ్ యూనియన్లు ఏర్పాటు చేసుకొని చట్టం, వేతనాల చెల్లింపుచట్టం 1936లో సాధించుకుంది. ఆతర్వాత స్వాతంత్ర్య భారతదేశంలో పారిశ్రామిక వివాదాలచట్టం1947, కనీస వేతనాలచట్టం 1948, ఫ్యాక్టరీలచట్టం 1948, ఈఎస్ఐ చట్టం 1948 ఉద్యమాల ద్వారా సాధించుకోగలిగామన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి బిల్డింగ్‌వర్కర్స్ యూనియన్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు చిన్నపాగ శ్రీనివాసులు, ఎఐటియూసి సీనియర్ నాయకులు సాయిలు, మధ్యాహ్నబోజన వర్కర్స్ జయమ్మ, చిన్నతావులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి




**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** ఎండబెట్ల నాగర్‌కర్నూల్ రహదారిలో అలుగు పారుతుండటంతో రెండుగ్రామాలప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయని వెంటనే కల్వర్టుపై బ్రిడ్జి నిర్మించాలని డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ముభరత్ డిమాండ్‌చేశారు. జిల్లాకేంద్రానికి ఆనుకొని ఉన్న మున్సిపాలిటిలో కలిసిపోయినటువంటి గ్రామం ఎండబెట్ల గ్రామానికి అనుసంధానం ఉన్నటువంటి నాగర్‌కర్నూల్ మధ్యలో వర్షం అధికంగావస్తే దాటలేని పరిస్థితి ఉందన్నారు. గురువారం ఆయన బ్రిడ్జి ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంతోకాలంగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నటువంటి ఈసమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు వెంకటస్వామి, గొర్లరవి, తిరుపతి, బాలస్వామి, నిరంజన్, భూషయ్య రామలక్ష్మ ఇులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో సైకిల్ ర్యాలీ




**ప్రజాపక్షం/ నారాయణపేట్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సావర్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సాగి, చివరగా ఎస్‌పి కార్యాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా యువత, విద్యార్థులు, చిన్నారులు, పోలీసులు, ప్రజలతో కలిసి సైక్లింగ్ చేస్తూ, '' జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ '' అంటూ నినాదాలు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి రోజు సైక్లింగ్ చేయడం వల్ల శరీర దృఢత్వం పెరగడమే కాకుండా మనసుకు ఉత్తేజం లభిస్తుంది అని ఆరోగ్యంగా ఉంటే విధుల్లో మరింత సమర్థతతో రాణించవచ్చు అని తెలిపారు. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా ఈ సైకిల్ ర్యాలీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి నివ్వాలి అని ఎస్‌పి పేర్కొన్నారు. ఈ ర్యాలీలో అదనపు ఎస్‌పి ఎండి.రియాజ్ హుల్ హక్, డిఎస్‌పిలు నల్లపు లింగయ్య, మహేష్, సిఐ శివశంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

### మక్తల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో




పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా, మక్తల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సిఐ రామ్ లాల్ పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మక్తల్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సాగి, చివరగా నల్లజనమ్మ అమ్మవారి టెంపుల్ దగ్గర ముగిసింది. ఈ సందర్భంగా యువత, విద్యార్థులు, చిన్నారులు, కృష్ణ ఎస్సై, మాగనూరు ఎస్సై, ఉట్కూర్ ఎస్సై, పోలీసు సిబ్బంది, ప్రజలతో కలిసి సైక్లింగ్ చేస్తూ, '' జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ '' అంటూ నినాదాలుచేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రతి రోజు సైక్లింగ్ చేయ డం వల్ల శరీర దృఢత్వం పెరగడమే కాకుండా మనసుకు ఉత్తేజం లభిస్తుంది అని ఆరోగ్యంగా ఉంటే విధుల్లో మరింత సమర్థతతో రాణించవచ్చు అని తెలిపారు.

## అమరుల స్ఫూర్తితో ముందుకు వెళ్దాం

**ప్రజాపక్షం/జడ్చర్ల :** శాంతి భద్రతల పర్యవేక్షణలో అమరులైన పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ, జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ జిల్లా డిఎస్‌పి వెం కటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడుతూ పోలీసు శాఖలోని సిబ్బంది రక్తదానం ద్వారా సమాజ సేవలో ముందుంటుండటం గర్వకారణం అని అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో జడ్చర్ల టౌన్ సిఐ కమలాకర్, ఎస్సైలు అధ్యక్షుడు, మహబూబ్‌నగర్ క్లబ్ ఎంసి మెంబర్ వి శేషంగా నిలిచింది. సేకరించిన రక్తం అత్యవసర జయప్రసాద్, ఖాదర్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, ధ్రువ తదితరులు పాల్గొన్నారు.



# చెరువుల్లోకి గత ఏడాది కంటే రెట్టింపు చేప పిల్లలు

చెరువుల్లో భారీగా పెరగనున్న మత్స్య సంపద
ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వెల్లడి

**ప్రజాపక్షం/జడ్చర్ల :** జడ్చర్ల నియోజకవర్గంలోని 389 పెరినియల్, సీజనల్ చెరువులలో గత ఏడాది కంటే రెట్టింపు సంఖ్యలో చేప పిల్లలను వదలనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుధ్‌రెడ్డి వెల్లడించారు. గత ఏడాది నియోజకవర్గంలోని చెరువుల్లో 23.86 లక్షల చేప పిల్లలను వదలగా, ఈ ఏడాది 49.53 లక్షల చేప పిల్లలను చెరువుల్లోకి వదలనున్నట్లు తెలిపారు. గత ఏడాది డిమాండ్‌లో 50 శాతం మాత్రమే చే పిల్లలను ప్రభుత్వం సరఫరా చేయగా, ఈ విషయాన్ని తాను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ఏడాది 100 శాతం చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేస్తోందని చెప్పారు. తన వినతిపై స్పందించిన సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 389 చెరువులు ఉండగా వీటిలో నస్రుల్లాబాద్, మిడ్జిల్ చెరువులు ఉండగా వీటిలో నస్రుల్లాబాద్, మిడ్జిల్ చెరువులు ఎప్పుడూ నీళ్లు ఉండే పెరినియల్ చెరువులని, మిగిలినవి వర్షాకాలంలో కురిసే నీటితో నిండే సీజనల్ చెరువులని గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్‌రెడ్డి తెలిపారు. గత ఏడాదిలో కూడా వర్షాలు పుష్కలంగానే కురిసినా అప్పట్లో చెరువులకు సరఫరా చేయాల్సిన చేప పిల్లల్లో 50 శాతం మాత్రమే సరఫరా చేయాల్సిన



చేప పిల్లల్లో 50 శాతం మాత్రమే సరఫరా చేసారని, ఇది అంతకు ముందు ఏడాది చేసిన సరఫరా కంటే తక్కువని చెప్పారు. దీని వల్ల చేపల వేటతో పొట్టపోసుకునే ముదిరాజులు నష్టపోతారనే విషయాన్ని లేఖ ద్వారా అప్పట్లోనే తాను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వచ్చే ఏడాదిలో 100 శాతం చేప పిల్లల పంపిణీకి చర్యలు తీసుకుంటామని సిఎం హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సిఎం ఇచ్చిన హామీ ప్రకారంగానే ఈ ఏడాది 100 శాతం చేప పిల్లల పంపిణీకి చర్యలు తీసుకుంటామని సిఎం హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సిఎం ఇచ్చిన హామీ ప్రకారంగానే ఈ ఏడాది 100 శాతం చేప పిల్లలను పంపిణీ చేస్తున్నారని చెప్పారు. నస్రుల్లాబాద్, మిడ్జిల్ పెరినియల్ చెరువులకు గత ఏడాది 90 వేల చేప పిల్లలను మాత్రమే సరఫరా చేయగా ఈ ఏడాది 1.80 లక్షల చేప పిల్లలు సరఫరా చేయనున్నారని తెలిపారు. పెరినియల్ చెరువులకు బొత్స, రౌట, మ్రిగాల రకాలకు చెందిన చేప పిల్లలను అందిస్తారని చెప్పా రు. అలాగే మిగిలిన 387 సీజనల్ చెరువులకు గత ఏడాది లో 23.86 లక్షల చేప పిల్లలను సరఫరా చేయగా ఈ ఏడా ది 47.73 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. సీజనల్ చెరువుల్లో బొత్స, రౌట రకాలతో పాటు గా బంగారు తీగ రకాలను కూడా ప్రభుత్వం అందిస్తుంద ని అనిరుధ్‌రెడ్డి వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వం గత ఏ డాది కంటే రెట్టింపు సంఖ్యలో చేప పిల్లలను చెరువుల్లో వ దలడం ద్వారా ఈ ఏడాది ముదిరాజులకు వచ్చే ఆదా యం కూడా రెట్టింపు అవుతుందని అభిప్రాయపడ్డారు. చే ప పిల్లల సమస్యను పరిష్కరించి ముదిరాజులు ఆర్థికంగా బలోపేతం కావడానికి చర్యలు తీసుకున్న రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వంట పాత్రలు పంపిణీ



**ప్రజాపక్షం/మాగనూర్ :** మండలంలోని 22 ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి మండల వనరుల కేంద్రం దగ్గర బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనానికి వంట సామాగ్రిని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ మధ్యహ్న భోజనం వండేందుకు సరైన పాత్రలు లేనందున కొత్త వంట సామాగ్రిని ప్రభుత్వం పంపిణీ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిపిఒ శ్రీనివాస్, ఎంఇఒ మురళీ ధర్ రెడ్డి, వాకిటి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు దండు ఆనంద్, వివిధ పాఠశాల బృందం పాల్గొన్నారు.

## కళాశాల తనిఖీ



**ప్రజాపక్షం/ నారాయణపేట్ :** నారాయణపేట జిల్లా పరిధిలో మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఎం.ఎ రషీద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉపన్యాసకుల, విద్యార్థుల, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాలలోని తరగతి గదులకు వెళ్ళి బయోలాజి, మ్యాథ్స్ కాస్తులను పర్యవేక్షించారు. అంతకు ముందు ఆయన కళాశాల వంట గది, స్టోర్ రూమ్, నిత్యావసర సరకులు, కూరగాయాలు, పాలు, గుడ్లను పరిశీలించి, కాల పరిమితి తీరిన పాలను వినియోగించ వద్దని వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. బియ్యం బస్తాలలో బియ్యం చూసి, ఏ రోజుకారోజు బియ్యం శుభ్రం చేసిన తర్వాతనే అన్నం వండాలని వంట మనుషులకు తెలిపారు. మెనూ పాటించాలన్నారు. వంట గదిని, వంట పాత్రలను, అలాగే వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.

## ప్రజా పాలనలో అర్హులందరికీ పథకాలు



**ప్రజాపక్షం / వీపనగండ్ల :** ప్రజా ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తహశీల్దార్ వరలక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను 14 మంది లబ్ధిదారులకు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహశీల్దార్ వరలక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య నాయకులు పంపిణీ చేశారు. బొల్లారంలో ఐదుగురికి గోపాల్ దిన్నె, కొర్లకుంట, కల్వరాలలో ఒక్కొక్కరికి, పుల్గర్చర్లలో ఇద్దరికి, వీపనగండ్లలో ముగ్గురికి, సంగినేనిపల్లిలో ఒకరికి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, బసవరాజ్ గౌడ్, మహేష్ నాయుడు, గోపి, నక్క విష్ణు, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మీసాల మోహన్ తదితరులు ఉన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం / ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణంలో గురువారం మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశానుసారం ఎంపిడిఓ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్, ఎండి రహమతుల్లా ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా అధ్యక్షతన ఈ కార్యక్రమంలో 63 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, ప్రతి పేదవాడికి ప్రజాపాలనలో లబ్ధి చేకూరుతుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ పరమేష్ (మండల అధ్యక్షుడు), నల్లగొండ శ్రీనివాసులు (పట్టణ అధ్యక్షుడు), తలసిరాజ్ యాదవ్ (యువజన నాయకులు), తహశీల్దార్ చాంద్ బాషా, ఎంపిడిఓ శ్రీపాద్ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రజాపక్షం/నారాయణపేట్:** మాద్దూరులోని సామా జిక ఆరోగ్య కేంద్రాన్ని, జడ్‌పి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బంది హాజరు స్టాక్ రిజిస్టర్ మందుల స్టాకు తదితర అంశాల గురించి వైద్య సబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఓపి ఎన్ని వస్తున్నాయని అడిగారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను కలెక్టర్ పరిశీలించి పరిశుభ్రతపై మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. 30ఏళ్లు పై బడిన వారందరికీ స్క్రీనింగ్ చేయాలని సూచించారు. ఓపీ రిజిస్టర్ ప్రకారం 95మంది రోగులకు 75 మందికి మాత్రమే మందులను ఇచ్చారని కలెక్టర్ ప్రశ్నించగా 75 మందికి మాత్రమే మందులు అవసరమని, మిగతా వారు కేవలం వైద్య పరీక్షలు మాత్రమే చేసుకున్నారని ఫార్మాసిస్టు తెలిపారు. అనంతరం కలెక్టర్ జడ్‌పి ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బోధనా అంశాల గురించి విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్ష



ణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను జరగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనం సదుపాయలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. ఎన్ఐపి (లార్నింగ్ ఇంప్రుమెంట్ ప్రొగ్రాం) పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన సి, డి గ్రూప్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకోవాలన్నారు. ఎఫ్‌ఆర్ఎస్ ద్వారా విద్యార్థుల అటెండెన్స్‌కు, జనరల్ రిజిస్టర్ కు తేడా ఉండడం పై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఎజిఆర్ రిజిస్టర్, అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్‌లో విధిగా అన్ని వివరాలు ఉండాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేటట్లు చూడాలన్నారు. 800 వందల పై చిలుకు విద్యార్థులు ఉన్న పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఎన్ఎంఎంఎస్‌కు ఎంతమంది సిద్ధం అవుతున్నారనీ, లైబ్రరీ లో ఎన్నిరకాల పుస్తకాలు ఉన్నాయని పార్ట్ 1 బుక్స్ వచ్చాయా పార్ట్ 2 బుక్స్ అందాయా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా॥ ఎం గోవిందా రాజు, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, సిఎం ఓ రాజేందర్ కుమార్, మధ్యాహ్న భోజన పథకం ఇంచార్జ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### పిఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం వార్షిక ప్రణాళిక పై కలెక్టర్ సమీక్ష

పిఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు వార్షిక ప్రణాళిక తయారీపై గురువారం కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి లైన్ డిపార్ట్ ముంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా అనుకున్నట్లు సహజ, సేంద్రీయ వ్య వసాయాన్ని విస్తరించడం, రైతుల ఆదాయం, గ్రామీణ జీవనోపాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతవరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించడమే లక్ష్యంగా ప్రణాళికను రూపొందించాలన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో ఉన్నత శిఖరాలు అధిరోహించండి

కలెక్టర్ ఆదర్శ్ సురభి

**ప్రజాపక్షం/పెబ్బేరు :** విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు కలెక్టర్‌కి ఘన స్వాగతం పలికి కళాశాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలోని తరగతి గదులు, ల్యాబ్‌లు సహా ఇతర సదుపాయాలను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని ఆరా తీశారు. బోధన సౌకర్యాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల గురించి అధ్యాపకులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ఆవరణలో నిర్మితమైన హాస్టల్ భవనాన్ని సందర్శించి అందులో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. రెండు మూడు రోజుల్లో హాస్టల్ భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు వసతి కల్పించే విధంగా అన్ని సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు



ఆదర్శంగా నిలవాలన్నారు.గతంలో హాస్టల్ విషయంలో ఇబ్బంది ఉండేదని, ఇప్పుడు ఇక్కడే వసతి గృహంకూడా ప్రారంభం కాబోతుందని తెలియజేశారు. కలెక్టర్ కళాశాల సందర్శనకు వచ్చిన సందర్భంగా సిబ్బంది కలెక్టర్‌ని శాలువాతో సత్కరించి మొమెం టో అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ జయచంద్ర, అసిస్టెంట్ బిసి సంక్షేమ అధికారి ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఒ, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

### వేగవంతంగా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయండి : కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెబ్బేరు మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ముప్పై పడకల ఆసుపత్రి స్థలంతో పాటు నిర్మాణ మ్యాప్‌ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. నూత న భవన నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కన ఉన్న భవనాల్లోకి తరలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వైద్యాధికారులతో మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ వివరాలను హెల్త్ యాప్‌లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఆరిఫుద్దీన్, ఎంపిడిఓ రోజా రెడ్డి, ఇతర వైద్యాధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## తుఫాన్ తాకిడితో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మండ్ల కృష్ణయ్య



**ప్రజాపక్షం / వీపనగండ్ల :** ఇటీవలి తుఫాన్ ప్రభావంతో మండల పరిధిలో కురిసిన భారీ వర్షాలు రైతులపై తీవ్ర ప్రభావం చూపించాయి. గాలి వానలతో కలిసి పడిన వర్షం కారణంగా వరి పంటతో పాటు పలు ఇతర పంటలు నేలమట్టమైపోయాయి. పంట కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో తుఫాన్ రావడంతో, రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఈ పరిస్థితిని ప్రత్యక్ష్యంగా పరిశీలించేందుకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం బొల్లారం గ్రామాన్ని నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మండ్ల కృష్ణయ్య మాట్లాడుతూ, మండలంలోని చాలా గ్రామాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం చూపింది. ముఖ్యంగా వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రైతులు తీవ్ర నష్టపోయారు. ప్రభుత్వం తక్షణమే పంటనష్టాన్ని అంచనా వేసి, రైతులకు సరైన పరిహారం అందించాలి. లేదంటే రానున్న రోజుల్లో రైతు సంఘం ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతాం అని హెచ్చరించారు. బొల్లారం గ్రామానికి చెందిన గంగారం భాస్కర్ రెడ్డి, గన్నెముని శివయ్య, ఎత్తం నారాయణ, కావలి శ్రీనివాసులు తదితరులు కలిసి సుమారు 12 ఎకరాల వరి పంటను కోల్పోయినట్లు తెలిపారు. ఒక ఏటంతా కష్టపడి సాగుచేసిన పంట ఒక్కసారిగా నష్టపోవడంతో మా కుటుంబాలు ఇబ్బందుల్లో పడిపోయాయి, అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం గ్రామ కార్యదర్శి వి. తిరుపతయ్య, సిఐటియు మండల కన్వీనర్ బాలగౌడ్, నాయకులు రంగస్వామి, శ్రీనివాసులు, నారాయణ, బోయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. రైతుల ఆవేదన, పంటనష్టాల స్థితి చూసిన నాయకులు, తగిన పరిహారం కోసం ప్రభుత్వాన్ని తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతు చెమట చుక్క ప్రతి ధాన్యం గింజలో ఉంటుంది. ప్రభుత్వం రైతుల వెంటే ఉండాలి, కాకుండా నిర్లక్ష్యం చేయవద్దని రైతు సంఘం నాయకులు అన్నారు.

## డాక్టర్ సీటు వచ్చింది... ఆర్థిక పరిస్థితులే అడ్డు

**ప్రజాపక్షం/ మక్తల్ :** మక్తల్ మండల పరిధిలోని చిట్యాల గ్రామానికి చెందిన ఆదివాసి ఏకలవ్య బిడ్డ ఎస్.ఇందుకి ప్రతిమ ప్రైవేట్ మెడికల్ కళాశాల వరంగల్‌లో ఎంబిబిఎస్ సీటు లభించింది. దీంతో మొదటి సంవత్సరం ఫీజు రూ.1.20 లక్షలు, అయితే లక్ష 20 వేలు చెల్లించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో దాతలు సహాయం చేయలని అభ్యర్థిస్తున్నారు. ఇందు తల్లిదండ్రులు రాధిక, చెన్నప్పకు ముగ్గురు ఆడపిల్లలు కావడం గమనార్హం. కూలీ పనులు చేయించుకుంటూ వీరిని చదివించారు. ఈ కుటుంబానికి వ్యవసాయ భూములు, ఎలాంటి ఆస్తులు లేవు, రెక్కాడితే గానీ డొక్కాడదు. చిన్న ఇంట్లో ఉంటూ ముగ్గురు కూతుర్లను గురుకులంలో చదివిస్తున్నారు. పెద్ద కూతురు ఇందు పదో తరగతిలో 9.5, ఇంటర్‌లో 950 మార్కులు సాధించింది. ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదువుకుంది. నీట్‌లో వచ్చిన మెరిట్‌కి ప్రతిమ ప్రైవేట్ మెడికల్ కళాశాల వరంగల్‌లో ఎంబిబిఎస్ ప్రథమ సంవత్సరం సీటు వచ్చింది. చదవాలన్న సరస్వతి పుత్రిక ఇందుకు ఆర్థిక పరిస్థితి అడ్డు వస్తోంది. ఇంటి వద్ద కూలీ పనులకు వెళ్తోంది. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఎంబిబిఎస్ చదువుకు పూర్తి సహాయం చేయగలరని ఆ విద్యార్థిని అభ్యర్థిస్తోంది. దాతలు ఆర్థిక సహాయం చేయాలనుకుంటే 9553628001, 6305646827 ,9059999510 ఈ నెంబర్లకు ఆన్ లైన్ పంపించవచ్చు.

## క్రీడ

# జెమీమా చిరస్మరణీయ శతకం..

### ఆస్ట్రేలియాను మట్టికరిపించి మూడోసారి ఫైనల్‌కు టీమిండియా




ఉత్కంఠ రేపిన సెమీ ఫైనల్లో భారత జట్టు జయభేరి మోగించింది.. ఎనిమిది సార్లు ఛాంపియన్ ఆస్ట్రేలియాకు చెక్ పెడుతూ రికార్డు లక్ష్యాన్ని మరో ఓవర్ ఉండగానే ఊదిపడేసింది. భారీ ఛేదనలో జెమీమా రోడ్రిగ్స్(127 నాటౌట్) చిరస్మరణీయ శతకంతో చెలరేగగా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(89)తో సెంచరీ భాగస్వామ్యంతో విజయానికి బాటలు వేశారు. ఆఖర్లో రిచా ఘోష్(26), అమన్‌జోత్ కౌర్(11 నాటౌట్) ఒత్తిడిలోనూ గొప్పగా ఆడారు. దాంతో.. వరల్డ్ కప్ నాకౌట్ చరిత్రలో అత్యధిక లక్ష్యాన్ని ఛేదించింది టీమిండియా. 5 వికెట్ల తేడాతో కంగారూలను ఓడించిన హర్మన్‌ప్రీత్ సేన ఆదివారం దక్షిణాఫ్రికాతో టైటిల్ పోరులో తలపడనుంది.

సొంతగడ్డపై జరుగుతున్న వన్డే ప్రపంచ కప్‌లో ఫేవరెట్ భారత జట్టు గొప్ప పోరాటపటిమతో ఫైనల్ చేరింది. లీగ్ దశలో న్యూజిలాండ్ భారీ విజయంతో సెమీస్ చేరిన టీమిండియా అదిరే ఆటతో ఆస్ట్రేలియాను మట్టికరిపించింది. బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకోవడంతో.. కంగారూ టీమ్ 339 పరుగుల కష్ట సాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే షఫాలీ వర్మ(10) ఎల్బీగా ఔటయ్యింది. ఫామ్లో ఉన్న స్మృతి మంధాన(24) దురదృష్టవశాత్తూ వికెట్ కీపర్ చేతికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. ఇక ఆడేది ఎవరు? జట్టును గెలిపించేది ఎవరు? అనుకున్న వేళ.. జెమీమా రోడ్రిగ్స్(127 నాటౌట్), హర్మన్‌ప్రీత్ కౌర్(89)లు క్రీజులో పాతుకుపోయి ప్రత్యర్థి బౌలర్లకు పరీక్ష పెట్టారు.

ఇంకేముంది.. రికార్డు లక్ష్యాన్ని కరిగించి రికార్డు నెలకొల్పింది టీమిండియా. ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వకుండా కంగారూలను కంగారెత్తించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన.. 2017 సెమీఫైనల్ ఫలితాన్ని పునరావృతం చేసింది. అంతే.. భారత డగౌట్‌లో సంబురాలు మొదలవ్వగా.. తొమ్మిదో టైటిల్ వేటను రెండడుగుల దూరంలో ముగించింది ఆసీస్.

**59కే రెండు వికెట్లు**

భారీ ఛేదనలో దంచేస్తారనుకుంటే భారత ఓపెనర్లు పవర్ ప్లేలోనే డగౌట్ చేరారు. రెండో ఓవర్లోనే షఫాలీ వర్మ(10) ఎల్బీగా ఔట్ కాగా.. సూపర్ ఫామ్లో ఉన్న స్మృతి మంధాన(24) అనూహ్యంగా వెనుదిరిగింది. కిమ్ గార్త్ వేసిన 10వ ఓవర్ రెండో బంతికి తను వికెట్ కీపర్ అలీసా చేతికి చిక్కింది. అంపైర్ ఆ బంతిని వైడ్ ఇవ్వగా రివ్యూ తీసుకుంది ఆసీస్ కెప్టెన్. అయితే.. అల్ట్రా ఎడ్జ్‌లో స్పైక్స్ కనిపించగా.. మంధాన నిరాశగా పెవిలియన్ చేరింది. దాంతో రెండో వికెట్ 46 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. పవర్ ప్లేలో రెండు వికెట్లు పడిన వేళ జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్న జెమీమా రోడ్రిగ్స్(127 నాటౌట్), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(89)లు శతక భాగస్వామ్యం నెలకొల్పారు.

స్ట్రయిక్ రొటేట్ చేస్తూ.. బౌండరీలు రాబడుతూ స్కోర్ 200 దాటించిన ఈ జోడీ జట్టును గెలుపు దిశగా నడిపింది. సిక్సర్లు బాదిన హర్మన్‌ప్రీత్.. సథర్లాండ్ వేసిన షార్ట్ పిచ్ బంతికి పెద్ద షాట్ ఆడి గార్డ్నర్ చేతికి చిక్కింది. దాంతో..167 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం కాసేపు స్వీప్ షాట్లతో అలరించిన దీప్తి శర్మ(24) అనూహ్యంగా రనౌటయ్యింది. ఆ తర్వాత వచ్చిన రిచా ఘోష్(26).. సిక్సర్లతో విరుచుకుపడింది. గార్డ్‌నర్ ఓవర్లో 83 మీటర్ల సిక్సర్ బాదిన తను.. ఆ తర్వాత బౌండరీతో స్కోర్ 300 దాటించింది. కట్ షబూట్ ఆడబోయి కిమ్ గార్త్ చేతికి చిక్కింది.. అప్పటికీ 24 బంతుల్లో 29 రన్స్ కావాలి. సథర్లాండ్ ఓవర్లో స్వీప్ షాట్‌తో, బ్యాక్‌వర్డ్‌లో బౌండరీ సాధించింది. అంతే.. 12 బంతుల్లో 8 పరుగులకే మారింది సమీకరణం. మొలినెక్స్ ఓవర్లో అమన్‌జోత్ కౌర్ (11 నాటౌట్) రెండు బౌండరీ కొట్టడంతో టీమిండియా 5 వికెట్లతో ఆస్ట్రేలియాను చిత్తు చేసి మూడోసారి ఫైనల్లో అడుగు పెట్టింది.

**లిచ్‌ఫీల్డ్, పెర్రీ విధ్వంసం**

వన్డే ప్రపంచ కప్లో అజేయంగా దూసుకెళ్తున్న ఆస్ట్రేలియా సెమీఫైనల్లోనూ దంచేసింది. ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో భారత బౌలర్లకు దడ పుట్టిస్తూ ఓపెనర్ ఫోబే లిచ్‌ఫీల్డ్(119) శతక గర్జన చేయగా.. అలీసా పెర్రీ(77) హాఫ్ సెంచరీతో చెలరేగింది. వీరిద్దరి మెరుపులకు అష్ గార్డ్‌నర్ (63) విధ్వంసం తోడవ్వగా స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. శ్రీచరణి(2 43), దీప్తి శర్మ(273)లు రాణించడంతో 338కే ఆస్ట్రేలియా ఆలౌట్ అయింది.

## బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా.. బంతి తగిలి క్రికెటర్ మృతి

**మెల్బోర్న్:** ఆస్ట్రేలియాలో ఓ యువ క్రికెటర్ బంతి తగలడంతో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మెల్బోర్న్‌లో మంగళవారం జరిగింది. బెన్ ఆస్టిన్ అనే 17 ఏళ్ల కుర్రాడు స్థానిక టీ20 క్రికెట్ మ్యాచ్‌కు ప్రిపేరవుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. నెట్స్‌లో హెల్మెట్ పెట్టుకుని ఆటోమెటిక్ బౌలింగ్ మెషీన్ ముందు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో.. బంతి బలంగా వచ్చి అతన్ని తగిలింది. తల, మెడ భాగంలో బంతి గట్టిగా తగిలినట్లు గుర్తించారు. క్రిటికల్ కండీషన్‌లో ఉన్న అతన్ని ఆస్పత్రికి తరలించినా.. అతని ప్రాణాలు దక్కలేదు. బెన్ మృతితో తీవ్ర విషాదం నెలకొన్నట్లు ఫెర్న్‌ట్రీ గల్లీ క్రికెట్ క్లబ్ ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఆ క్లబ్ తరపున బౌలర్, బ్యాటర్‌గా బెన్ ఎదుగుతున్నాడు. గతంలో ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హుగ్స్ కూడా ఇలా బంతి తగలడం వల్లే మృతిచెందిన విషయం తెలిసిందే. 2014లో డొమెస్టిక్ క్రికెట్ షీఫీల్ షీల్ టోర్నీఆడుతున్న సమయంలో ఆ ఘటన జరిగింది. బంతి బలంగా మెడకు తగలగా అతను ప్రాణాలు విడిచాడు.



## ఫోకస్

# ఎప్పుడైనా నేర్చుకోవచ్చు..



ఎంతటి కొత్త విషయమైనాసరే, నేర్చుకోవడానికి ఆసక్తి ఉండాలే తప్ప వయసు పరిమితి లేదు. వృద్ధాప్యంలోనూ కొత్త జీవన శైలి లేదా హాబీలను అనుసరించడం కష్టం కాదని పరిశోధనలు చెప్తున్నాయి. అంతేకాదు, కొత్త విషయాల పట్ల ఆసక్తి ప్రదర్శించడం మంచి ఆలోచనకు నిదర్శనమని, అది జీవన శైలికి ఉత్సాహాన్ని, సంతృప్తిని ఇస్తుందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. అంతేగాక, సాధారణంగా వృథాగా గడిపే సమయాన్ని అత్యంత అర్థవంతంగా మార్చుకోవడానికి కొత్త విధానాలు ఉపయోగపడతాయి. ఇందుకు అనుసరించాల్సిన ప్రారంభదశల్లో ఆసక్తులు గుర్తించడం అనేది కీలక పాత్ర పోషిస్తుంది. ఎవరికివారు తమతమ ఆసక్తులను విశ్లేషించుకోవాలి. సంగీతం లేదా చిత్రకళ.. గార్డెనింగ్ లేదా వంటకాలు.. యోగా లేదా సాహిత్యం వంటి రంగాల్లో దేని పట్ల ఎక్కువ ఆసక్తి ఉందనేది తెలుసుకోవాలి. గత అనుభవాలను కొత్త అభ్యాసాలకు జత కలపాలి. విశ్లేషించుకోవాలి. కొత్త హాబీ గురించి కుటుంబ సభ్యులు, స్నేహితుతో మాట్లాడడం మంచిది. వారు మీకు ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు, మిమ్మల్ని ఆదర్శంవంతంగా చూస్తారు. గౌరవిస్తారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది కాబట్టి, ఎన్నో కొత్తకొత్త విషయాలపై ఆన్‌లైన్ కోర్సుల్లో చేరవచ్చు. స్థానిక తరగతులు, శిక్షణా కేంద్రాలు కూడా ఎంతో సహాయపడతాయి. ఏదైనా చిన్నగా ప్రారంభించి, క్రమంగా విస్తరించాలి. ఇందుకు దృఢ సంకల్పం కీలకం. మొదలుపెట్టిన అంశాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో ముందుగానే నిర్ధారించుకోవాలి. ఎవరితో కలిసి పని చేయాలి? ఏ స్థాయిలో ప్రస్థానాన్ని కొనసాగించాలి? అనే విషయాలను ముందుగానే ఖరారు చేసుకోవాలి. కాలసూచికను ఖరారు చేసుకున్న తర్వాత, వారాలు లేదా నెలల వారీగా సూక్ష్మ లక్ష్యాలను నిర్ధారించుకోవాలి. శారీరక, మానసిక ఆరోగ్యం జీవితంలో దాదాపు ప్రతి అంశంపైనా ప్రభావం చూపుతుంది. కాబట్టి, సీనియర్ సిటిజన్లు ఆరోగ్యంపై దృష్టి కేంద్రీకరించాలి.సులభమైన వ్యాయామాలు చేయాలి. పుస్తకాలు చదువుతూ, నడక, యోగ, ధ్యానం ద్వారా మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చు. సూక్ష్మంగా చెప్పాలంటే, కొత్త శైలిని ప్రారంభించేముందు మనసులో ఆనందం, 'నేను చేయగలుగుతాను' అన్న నమ్మకం ఉండాలి. వయస్సును ఏమాత్రం పట్టించుకోకుండా, ప్రయత్నాన్ని కొనసాగిస్తూ, నూతన అనుభవాలను ఆహ్వానించండి. దీని ద్వారా మీ జీవితం మరింత సంతృప్తిని పొందుతుందనడంలో సందేహం లేదు.

### స్ఫూర్తిదాయకం.. హిరాటా జీవితం..

జపాన్‌కు చెందిన షిగెమీ హిరాటా డిగ్రీ సర్టిఫికెట్ తీసుకొని పదేళ్లు అయింది. 2016లో అతను బ్యాచిలర్ డిగ్రీ పొందాడు. ఒక వ్యక్తి డిగ్రీ పూర్తి చేయడం అద్భుతం కాకపోవచ్చు. కానీ, డిగ్రీ సర్టిఫికెట్ పొందే సమయానికి హిరాటా వయసు అక్షరాలా 96 సంవత్సరాల, 200 రోజులు. అందుకే ఇది అసాధారణ ఘటనగా నిలిచిపోయింది. మానవ జీవన ప్రయాణంలో స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందిస్తున్నది. 1919లో జన్మించిన హిరాటా, వృద్ధాప్యంలో కూడా విద్యను కొనసాగించడం ద్వారా ప్రపంచంలోని ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాడు. 85 ఏళ్ల వయసులో అతను కైరో యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్ అండ్ డిజైన్‌లో సెరామిక్ ఆర్ట్స్ డిగ్రీ కోర్సులో చేరాడు. 11 సంవత్సరాలు అహర్నిశంగా కృషి చేసి, 2016లో బ్యాచిలర్ డిగ్రీని పొందాడు. ప్రపంచంలోనే డిగ్రీ పొందిన అత్యంత ఎక్కువ యవసుగల వ్యక్తిగా గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాడు. విద్యకు వయస్సు బంధనం లేనేలేదని, మన ఆశయాలను సాధించడానికి శక్తివంతమైన సంకల్పం కావాలని హిరాటా కథనం స్పష్టం చేస్తుంది. తన విద్యావ్యాసంగంలో, తనకు తెలియని ఎంతో మంది విద్యార్థులు రోజూ అభివాదం చేయడం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చేదని అంటాడు హిరాటా. 'ఈ వయసులో చేసిన సరికొత్త ప్రయాణంలో ఎన్నో నూతన విషయాలు నేర్చుకోవడాన్ని మించిన ఆనందం ఏముంటుంది. జీవితాంతం చదువును కొనసాగించాలన్నదే నా ఆశయం' అనే మాటలు అతని ఆత్మవిశ్వాసానికి, నిరంతర అభ్యాసంపై ఉన్న అంకితభావానికి నిదర్శనం. కొత్త విషయాలను నేర్చుకునేందుకు వెల్లిపోయే ఉత్సాహం, విజయాన్ని సాధించాలనే ధైర్యం ఉంటే, అసాధ్యమనేది లేదని హిరాటా రుజువు చేశాడు.



### ప్రతి పౌరుడికీ సమాన హక్కులు ఉన్నాయా?



భారత రాజ్యాంగాన్ని అనుసరించి, దేశంలోని ప్రతి పౌరుడికీ సమాన హక్కులు ఉండాలి.గౌరవం దక్కాలి. అవకాశాలు లభించాయి. కానీ, ఇవి చెప్పడానికి ఎంత గంభీరంగా ఉన్నా, నిజ జీవితంలో మాత్రం అత్యధిక శాతం మందికి అందని ద్రాక్షగానే మారుతున్నాయి. ప్రత్యేకించి దివ్యాంగుల పరిస్థితి మరింత దారుణం. 2021 గణాంకాలను అనుసరించి మన దేశంలో దివ్యాంగులుగా నమోదైన వారి సంఖ్య 2.68 కోట్లు. అంటే మొత్తం జనాభాలో 2.21 శాతం. కానీ ఈ సంఖ్య వాస్తవానికి ఇంకా ఎక్కువే అని ప్రపంచ బ్యాంకు అంచనా. వివిధ కారణాలతో చాలా మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం లేదని, ఈ సంఖ్య దాదాపు 7.5 కోట్ల వరకూ ఉంటుందని వరల్డ్ బ్యాంక్ స్పష్టం చేస్తున్నది. దివ్యాంగులది శారీరక పరిమితుల సమస్య కాదు. ఇది సామాజిక దృష్టికోణం, మానసిక నిర్మాణం, ప్రభుత్వ వ్యవస్థల అసమానతల సమస్య. వైకల్యం అనేది అసమర్థత కాదు.. అది సమాజం సృష్టించిన అడ్డంకుల ఫలితం. అందుకే, ప్రతి పౌరుడికీ సమాన హక్కులు లభిస్తున్నాయా? అనే ప్రశ్న తెరపైకి వస్తున్నది. లేదనే చేదు నిజం కూడా అందరికీ తెలుసు. అతి తక్కువ మందిని మినహాయిస్తే, దివ్యాంగులు అంతా ఏదో రకంగా మానసిక, శారీరక వివక్షను ఎదుర్కొంటున్నవారే. దృష్టి లోపం, శ్రవణ లోపం, మాట లేదా భాషా లోపం, శారీరక వైకల్యం, మానసిక వైకల్యం, ఆటిజం స్పెక్ట్రమ్, నేర్చుకోవడంలో ఆలస్యం, బహుముఖ వైకల్యాలు వంటి సమస్యలు దివ్యాంగుల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. దివ్యాంగుల్లో శారీరక లోపం ఉన్న వారు 20 శాతంకాగా, దృష్టిలోపంతో బాధపడుతున్న వారు 18 శాతం. 19 మందికి శ్రవణ లోపం ఉంది. మానసిక వైక్యం 8 శాతం మందికి ఉంటే, 7 శాతం మంది మల్టిపుల్ డిసెబిలిటీస్ సమస్యను ఎదుర్కొంటున్నారు. వివిధ రకాలుగా సమస్యలు ఎదుర్కొంటున్న దివ్యాంగుల పట్ల సానుకూల ధోరణి లేకపోగా, సూటిపోటి మాటలతో వేధించడం.. హేళన చేసి బాధించడం నేటి సమాజంలో సాధారణమైంది. మానవత్వానికి మచ్చ తెచ్చే ఈ తీరు, దేశంలో ప్రతి పౌరుడికీ సమ న్యాయం, లభిస్తున్నదా? సమాన హక్కులు దక్కుతున్నాయా? అనే ప్రశ్నలను లేవనెత్తుతున్నది.

### అండర్ గ్రౌండ్ అన్‌ఫిట్
# కార్మికులకు ఉద్యోగాలు

**అంగీకరించిన సింగరేణి యాజమాన్యం**

**ఫలించిన గుర్తింపు సంఘం కృషి**



**ప్రజాపక్షం/పెద్దపల్లి/భద్రాద్రికొత్తగూడెం :** సింగరేణిలో అనారోగ్యంతో మెడికల్ అన్ ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్‌లకు ఎఐటియుసి కృషితో సర్ఫేస్‌లో తగిన ఉద్యోగం ఇచ్చేందుకు సింగరేణి యాజమాన్యం గురువారం ఆదేశాలు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో గతంలో గుర్తింపు సంఘంగా ఉన్న ఎఐటియుసి హయాంలో అనారోగ్యంతో మెడికల్ అన్ ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్‌కు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇచ్చే వారని, కాని 2018 మార్చి నుంచి దానిని నిలిపి వేసి సర్ఫేస్‌లో జనరల్ మజ్దూర్, క్యాటగిరి వన్ లో పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని, దీంతో సింగరేణిలో చాలామంది మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్స్ మానసికంగా, ఆర్థికంగా నష్టపోయారని, దీనికి కారణం అప్పటి గుర్తింపు సంఘం టిబిజికెఎస్ యాజమాన్యం అవలంబించిన కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకోవడంలో వైఫల్యం చెందడమేనన్నారు. సింగరేణిలో 2023 లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో మైనింగ్ స్టాఫ్‌కు, ట్రేడ్స్ మెన్‌లకు అండర్ గ్రౌండ్‌లో అన్‌ఫిట్ ఐన వారికి సూటబుల్ జాబ్ ఇప్పిస్తామని ఎఐటియుసి ఇచ్చిన హామీ మేరకు యాజమాన్యం పై ఒత్తిడి చేసి డైరెక్టర్ ఫా స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో పట్టుబట్టి గత ఒప్పందం ను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఎఐటియుసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటొకటిగాగా అమలు చేసేందుకు కృషి చేస్తుందన్నారు.

### బకాయిల భారం నుంచి
# విద్యార్థులను ఆదుకోవాలి

**ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం డిమాండ్**

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** బకాయిల భారం నుంచి విద్యార్థులను ఆదుకోవాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్‌షిప్‌లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ చదువులు పూర్తయినా సర్టిఫికెట్లు పొందాలంటే పెండింగ్ బకాయిలు చెల్లించి తమ సర్టిఫికెట్లను తీసుకువెళ్ళాలని విద్యార్థులకు ప్రయివేటు, ప్రభుత్వ విద్యాసంస్థల యాజమాన్యాలు చెప్పడంతో పేద విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు అందించడంలో గతంలో బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ పేద విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కుషాల్, సుభోద్, సంజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




# రైతాంగాన్ని ఆదుకోండి

**సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి భిక్షపతి**

**నీటమునిగిన పంటలను పరిశీలించిన సిపిఐ బృందం**



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన పంటలను సిపిఐ బృందం గురువారం పరిశీలించింది. ఈ సందర్భంగా కర్రె ఇక్షపతి మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలం చుట్టుపక్కల గ్రామాల్లో వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, కంది, చిరుధాన్యాల పంట నష్టం జరిగిందన్నారు. జిల్లాలో దాదాపు అన్ని మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాలలో పలురకాల పంటలు తుఫాన్ ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్‌లో ఊట్కూరి ప్రభాకర్‌కు చెందిన కోళ్ల ఫామ్‌కు నీళ్లు వచ్చి దాదాపుగా మూడు లక్షల విలువ చేసే కోడి పిల్లలు చనిపోయాయన్నారు. పెండ్యాల సాంబయ్య రెండెకరాలు పొలం నేలకొరిందని, పోలేని శ్రీనివాసరావు వరి నీటా మునిగిందని, పెండ్యాల నాగరాజుకు చెందిన మూడు లేగ దూడలు తాళ్లవాగులో కొట్టుకపోవడం బాధాకరమన్నారు. బావుపేటకు చెందిన పోలాటి సంపత్‌రావు 150 వడ్ల బస్తాలు కొట్టుకపోయాయన్నారు. తుఫాను ప్రభావంతో జిల్లాలో తీవ్రంగా రైతులకు నష్టం జరిగిందని, ఈ తుఫానును జాతీయ విపత్తుగా ప్రకటించి రైతులకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వుట్కూరి రాములు, దళిత హక్కుల పోరాట జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, సిపిఐ గ్రామ కార్యదర్శి సూర మొగిలి, సహాయ కార్యదర్శులు జూపాక రవీందర్, కర్రె రాజు, రైతులు కోదాటి రాజేశ్వరరావు, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

**వామపక్షనేతల డిమాండ్**

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** ఆర్‌టిసి కార్మికులు, రైతుల పక్షాన నిలిచి ఉద్యమం చేసిన వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసే వరకూ పోరాటం ఆగదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, మండల వెంకన్న గౌని ఐలయ్య అన్నారు. గురువారం వామపక్ష నేతలు మహబూబాబాద్ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలిచి ఉద్యమాలు చేసేవారిపై ఎన్ని కేసులు పెట్టినా, అంతిమ విజయం వామపక్షాలదే అన్నారు. ప్రజలంతా ఏకమై కార్మికులతో కలిసి గత ఎన్నికల్లో కెసిఆర్‌కు బుద్ధిచెప్పారని, దేశస్థాయిలో మోదీకి రానున్న రోజుల్లో అదే గతి పడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవచూపి వామపక్ష పార్టీల నేతలపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. కోర్టుకు హాజరైన వారిలో వామపక్ష పార్టీల నేతలు బి అజయ్ సారథి రెడ్డి, తమ్మెర విశ్వేశ్వరరావు, నల్లు సుధాకర్‌రెడ్డి, ఆకుల రాజు, గుణగంటి రాజన్న, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, వరిపల్లి వెంకన్న, మేక వీరన్న, చొప్పరి శేఖర్, కుంట ఉపేందర్, హేలావత్ లింగ్య, జగ్గన్న, సమ్మెట రాజమౌళి, సామ పాపయ్య, తండ మాధవి, కనకం పద్మ, అల్వాల వీరయ్య, ఆలకుంట్ల సాయిలు, సమ్మెట రాజమౌళి, నాగయ్య, మధు, ఉపేందర్ పాల్గొన్నారు.




### వందేళ్ల ఉత్సవాల్లో కార్మికవర్గం
# భాగస్వాములు కావాలి

**సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సిపిఐ వందేళ్ల ఆవిర్భావ ఉత్సవాల్లో సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన కార్మికులు భాగస్వాములు కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.కె.సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. పట్టణంలోని పెద్దబజార్ ఏరియాలో గురువారం జరిగిన అనుబంధ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 26వ తేదీతో సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తవుతుందని, ఈ సందర్భంగా ఖమ్మం నగరంలో జాతీయ స్థాయి శతవసంత బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈఉత్సవాలకు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు, దేశ నలుమూలల నుంచి కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులు రానున్నట్లు చెప్పారు. జిల్లా నుండి లక్ష మందిని తరలించే విధంగా ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో కార్మిక వర్గం ఎఐటియుసి జెండా నీడలో తమ హక్కులను పరిరక్షించుకుంటూ నూతన హక్కుల సాధన కోసం పోరాడుతున్నారన్నారు. హక్కుల సాధన, పరిరక్షణ కేవలం ఎఐటియుసితోనే సాధ్యమని సాబీర్‌పాషా స్పష్టం చేశారు. అనంతరం సిపిఐ వందేళ్ల ప్రచార కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, నీలం మొగలి, వెలిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### హక్కులు, సమస్యల సాధనకు
# ఎఐటియుసి నిరంతరం పోరాటం

**రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్**

**ప్రజాపక్షం/నర్సంపేట :** హక్కులు, సమస్యల సాధనకు నిరంతరం ఎఐటియుసి పోరాటం చేస్తుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ పేర్కొన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, హమాలీ కార్మికులకు ప్రమాదం జరిగినప్పుడు పదిలక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికుడు ఉద్యోగ విరమణ 58 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచాలని, అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని, మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనములను వెంటనే చెల్లించాలని, ఆర్టిసి కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే ఇప్పించాలని, ఆటో కార్మికులకు నెలకు రూ.12 వేలు చెల్లించాలని ఎఐటియుసి పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేసేవరకు ప్రతి కార్మికుడు పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కిషోర్‌కుమార్, వీరస్వామి, అయిలయ్య, రమేష్, సతీష్, మల్లయ్య, కనకమల్లు, లక్ష్మయ్య, నాగులు, సారంగం, రవి, సాయిలు, కుమార్, సోమయ్య పాల్గొన్నారు




### ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని
# ఘనంగా నిర్వహించాలి

**యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు**



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** స్వాతంత్రానికి పూర్వమే దేశంలో కార్మిక బానిస సంకెళ్ళకు చరమగీతం పాడాలని, వారి హక్కుల కోసం పోరాడాలని ఆవిర్భవించిన ఎఐటియుసి 106వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు జిల్లాలో ఘనంగా జరుపాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం హుజూర్‌నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగిస్తూ నాటి నుండి నేటి వరకు అనేక హక్కుల సాధన కోసం ఉద్యమించిన, ఉద్యమిస్తున్న ఘన చరిత్ర కలిగిన కార్మికవర్గ నాయకత్వానికి వహిస్తున్న ఎఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం నేడు 31వ తేదీన జిల్లాలో ఘనంగా జరుపాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం, కార్మిక వర్గ రక్షణ కోసం ఆవిర్భవించిన ఏఐటియుసి మరింత ముందుకు తీసుకుపోవడం కోసం కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం నిర్వహిస్తామన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కె లతీఫ్, జిల్లా నాయకులు ఇందిరాల వెంకటేశ్వర్లు, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## జలమండలికి 'జల్ సంచయ్ జన భాగిదారి' అవార్డు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టాప్ మునిసిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచినందుకు 'జల్ సంచయ్ జన భాగిదారి (జెఎస్‌జెబి) 1.0 అవార్డ్ లభించింది. ఈ అవార్డు భాగంగా నీటి సంరక్షణ కార్యక్రమాల కోసం రూ.2 కోట్ల నగదు ప్రోత్సాహక బహుమతిని అందిస్తారు. జలమండలి నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటిసంరక్షణ మాత్రమే కాకుండా ప్రజల ప్రవర్తనలో సానుకూల మార్పు తీసుకురావడంలో కూడా కీలక పాత్ర పోషించినందుకు, జెఎస్‌జెబి పరిధిలో కమ్యూనిటీ ఆధారిత నీటి సంరక్షణ చర్యలను ప్రోత్సహించడం ద్వారా వాటర్ పాజిటివ్ యాక్షన్‌ను ప్రేరేపించడమే కాకుండా, నీటి పట్ల కోల్పోయిన గౌరవాన్ని తిరిగి కలిగించిందని ఈ సందర్భంగా మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు జలమండలి ఎం.డి.అశోక్‌రెడ్డికి లేఖ రాశారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం షాద్‌నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండల విద్యాధికారి మనోహర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ గత ఎడాది నుండి పెండింగ్‌లో ఉన్న బిల్లులను సకాలంలో చెల్లించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్‌ఐ ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చిట్టెమ్మ, సుమలత, కాజాభేగం, యాదమ్మ, రెహానా, లలితమ్మ, హసీనా, సాలీబి, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముస్కీ చెరువు అభివృద్ధిలో చారిత్రాత్మక ముందడుగు



**ప్రజాపక్షం/గండిపేట:** హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురువారం ముస్కీ చెరువు పరిసర కాలనీ నివాసులు, దేవాలయ కమిటీ సభ్యులు, రైతులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, టత్వా ఆర్గనైజేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల సర్వే పూర్తి చేసి, అనధికార ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులు, దేవాలయ కమిటీ సభ్యుల భూములపై సరైన సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించడమే కాకుండా, ఏ విధమైన భూదందాలు సహించబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హాల్‌మార్క్ వికినియా అండ్ మైహోమ్ అవతార్ గౌతమ్, లింగరాజు, రవీంద్రచారి, రైతులు బట్ట సత్యనారాయణ, బట్ట రాజు ఇరిగేషన్ శాఖ డిఇ రామాదేవి, ఎఇ నరేంద్ర, తత్వ సంస్థ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో పోలీస్ త్యాగాలు మరువలేనివి : డిసిపి సునీతారెడ్డి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** విధి నిర్వహణలో పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మహేశ్వరం జోన్ డిసిపి సునితారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు ఆధ్వర్యంలో వైష్ణవి గార్డెన్‌లో రక్తదాన శిబిరానికి డిసిపి సునీతారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి సునితారెడ్డి మాట్లాడుతూ పోలీసుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసులు, విద్యార్థినీ, విద్యార్థులు, యువకులు, జర్నలిస్టులు పాల్గొని రక్తదానం చేయటం అభి నందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సిఐలు మహేందర్‌రెడ్డి, మధు, నంధీశ్వర్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, సత్యనారాయణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించండి



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** కొండాపూర్ డివిజన్ పరిధీలోని శ్రీరామ్‌నగర్ (ఏ బ్లాక్ ) వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి కాలపరిమితి ముగిసిపోయి చాలారోజులు అయిన సందర్భంగా తిరిగి నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి ఎన్నికలు నిర్వహించాలని శ్రీరామ్‌నగర్ కాలనీవాసులు శ్రీరామ్ నగర్ కాలనీ గౌరవాధ్యక్షులు చాంద్‌పాషాకు వినతి అందించారు. కార్యక్రమంలో బలరామ్ యాదవ్, అవదీష్ నారయణ, డాక్టర్ మల్లేష్, రమేష్‌యాదవ్, రాజమోహన్‌రావు, కృష్ణయాదవ్, వెంకటేశ్వర్లు, హనుమంతరెడ్డి, జైపాల్‌రెడ్డి, రేపల్లె అశోక్, దామోదర్‌రావు, మల్లేశ్వర్ రావు, నరసింహ, నాగరాజ్ యాదవ్, వెంకట్రామయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉమకు అభినందనలు తెలిపిన నేతలు



**ప్రజాపక్షం/కేశంపేట:** గ్రూప్2లో ఉద్యోగం సాధించిన కానిస్టేబుల్ ఉమకు స్థానిక బిజెపి నాయకులు అభినంధనలు తెలిపారు. గురువారం కేశంపేట పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ ఉమను బిజెపి నాయకుడు కర్రెడ్ల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ గ్రూప్2ఉద్యోగం సాధించడం గొప్ప విషయమన్నారు. కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమి ఉండదనే కానిస్టేబుల్ ఉమ నిరూపించిందని వివరించారు. గ్రూప్2లో ఉద్యోగం సాధించడంతోపాటు త్వరలోనే తెలంగాణ సచివాలయంలో విధుల్లో చేరబోతున్న కానిస్టేబుల్ ఉమకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కంచుకోట మహేష్, కల్వకోల్ తిరుపతి, పిప్పళ్ల నరేందర్ పాల్గొన్నారు.

# దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయ, పునరావాస చర్యలు

రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉమ్మడి రంగారెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం ఆయన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, వాటర్ బోర్డు, ఆర్ అండ్ బి, విద్యుత్తు అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో ఫోన్‌లో మాట్లాడుతూ వరద నీరు ప్రవేశించిన లోతట్టు కాలనీలు, గ్రామాలను మ్యాపింగ్ చేసి మరోసారి ఇబ్బందులు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా దెబ్బతిన్న రోడ్లు,కల్వర్టులకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తరచూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం జరిగే ప్రాంతాల్లో శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని,వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు తక్షణ సాయం అందించడంతో పాటు నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని మంత్రి తెలిపారు.అంతేకాకుండా అధికారులు స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి కూరగాయల తోటలు,వరి పొలాల పంట నష్టం అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు పూర్తిచేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు నిల్చిపోయిన గ్రామాల రహదారుల మరమ్మతులు చేపట్టి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని, జిల్లా కలెక్టర్లు,మున్సిపల్ కమిషనర్లు,అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని ఎక్కడా అవాంతరాల్లేకుండా పనులు జరిగేలా చూడాలని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

'అభివృద్ధే ఆయుధం – జనబలమే' నినాదంతో

# 'జూబ్లీహిల్స్'లో కాంగ్రెస్ జోరు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో 'అభివృద్ధే ఆయుధం జనబలమే' నినాదంతో కాంగ్రెస్‌పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. అభివృద్ధి, సంక్షేమపథకాల ఫలితంగా నియోజకవర్గంలో అధికార పార్టీకి అనుకూల వాతావరణం నెలకొంటున్నట్లు రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. నియోజకవర్గంలో మొత్తం సుమారు 4 లక్షల మంది ఓటర్లుండగా, దాదాపు లక్ష కుటుంబాలు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నాయి. ఆరు గ్యారంటీలు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఆసరా, రేషన్‌కార్డుల విస్తరణ వంటి పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయి. 200 యూనిట్లలోపు ఉచిత గృహవిద్యుత్తు పథకం కింద 25,925 కుటుంబాలు, రూ.500కి గ్యాస్ సిలిండర్ పథకం కింద 19,658 కుటుంబాలు లబ్ధి పొందాయి. మహిళలకు ఉచితబస్సు ప్రయాణపథకం ద్వారా జూబ్లీహిల్స్ నియోజకవర్గ మహిళలు దాదాపు రూ.120 కోట్లు ఆదా చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో కొత్తగా 14,197 రేషన్ కార్డులు జారీచేయగా, అదనంగా 8123 మందిని చేర్చారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి నెలకు 6కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తోంది ప్రభుత్వం. ఇందిరమ్మ ఆసరా పెన్షన్ కింద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, డయాలసిస్ పేషెంట్లతో కలిపి 11, 328మంది లబ్ధిపొందుతున్నారు. జిహెచ్ఎంసి పరిధిలో రూ.5కే అల్పాహారం పథకం ద్వారా ప్రతి రోజూ 25వేలమంది పేదలు ప్రయోజనం పొందుతున్నారు. అభివృద్ధి పనుల కింద రూ.5.51 కోట్లతో రోడ్లనిర్మాణం, రూ.6.43 కోట్లతో నీటి సరఫరా, సీవరేజీ పనులు కొనసాగుతున్నాయి. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి రూ.826 కోట్లతో ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులిచ్చింది. అదనంగా రూ.11 కోట్లతో విద్యుత్ సదుపాయాల బలోపేతం, రూ.162 కోట్లతో అండర్‌గ్రౌండ్ విద్యుత్తు లైన్ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రజాప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఉప ఎన్నికల్లో అధికార పార్టీ విజయానికి బలాన్నిస్తాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకు పాదయాత్ర



**ప్రజాపక్షం/మియాపూర్:** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పాదయాత్ర చేపడుతున్నామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.డివిజన్ పరిధిలోని ప్రజా షెల్టర్ అపార్ట్మెంట్స్ లో పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై గురువారం కార్పొరేటర్ ఉప్పలపాటి కాలనీలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యటించి అపార్ట్మెంట్ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజా షెల్టర్ అపార్ట్మెంట్స్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చొరవతో డివిజన్లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాల్లో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్లు నవీన్, అన్వర్, స్థానిక నాయకులు, ప్రతాప్ రెడ్డి నరేందర్ రెడ్డి, శివయ్య,కాసర్ల శ్రీనివాస్, గోపాల కృష్ణ, శివారెడ్డి, శంకర్, శివ ముదిరాజ్ పాల్గొన్నారు.

# బిసిలకు చట్టబద్ధ రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

పార్టీపరంగా అంగీకరించబోం
నవంబర్ రెండోవారంలో రథయాత్ర
బిసి జెఎసి చైర్మన్, ఎంపి కృష్ణయ్య



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లను చట్టపరంగా ఇవ్వాలని, పార్టీపరంగా ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని తెలంగాణ బిసి జెఎసి చైర్మన్, ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. గురువారం హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో బిసి జెఎసి ఆధ్వర్యంలో 80 బిసి కుల సంఘాలు, 35 బిసి సంఘాల సమావేశం జెఎసి కన్వీనర్లు రాంమూర్తి గౌడ్, గుజ్జ సత్యం, అల్లంపల్లి రామకోటి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆపబోమన్నారు. నవంబర్ రెండోవారంలో రథయాత్ర నిర్వహిస్తామన్నారు. రాష్ట్రబంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధించేవరకు రాజకీయ పార్టీల మద్దతు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి చేశారు. బిసి రిజర్వేషన్లకు చట్టప్రకారం, న్యాయప్రకారం రాజ్యాంగపరమైన అవరోధాలు లేవని, కావున కోర్టులో కేసు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వివిధ బిసి సంఘాల నేతలను కన్వీనర్లుగా నియమించారు. కన్వీనర్లు ఒక్కొక్కరికి ఒక బాధ్యతలిచ్చి, జిల్లా కమిటీలు ఎంపిక చేయాలని జెఎసి తీర్మానించింది. సమావేశంలో బిసి సంఘం నేతలు నీలం వెంకటేశ్, బి.కృష్ణ, అనంతయ్య, రాజేందర్, మోదీ రాందేవ్, చెరుకు మణికంఠ, రాజు నేత, పగిళ్ల సతీశ్, కులసంఘాల నేతలు మేకల రాములు, కొండా దేవయ్య పటేల్, వెంకట్రావు, జయంత్, కోలా శ్రీనివాస్, ఈశ్వరప్ప పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల తొమ్మిదో షెడ్యూల్‌కు ఉద్యమం

10న కామారెడ్డిలో భారీ సభ
బిసి రిజర్వేషన్ల సాధన సమితి వెల్లడి



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** బిసిలకు 42శాతం రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చేంతవరకు ఉద్యమిస్తామని 42శాతం బిసి రిజర్వేషన్ల సాధన సమితి నేతలు ప్రకటించారు. గురువారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాల్‌రాజు గౌడ్ అధ్యక్షతన సమావేశంజరిగింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు, రిటైర్డ్ ఐఎఎస్ టి.చిరంజీవులు 42శాతం బిసి రిజర్వేషన్ల సాధనకు ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. నవంబర్ 3న మండలస్థాయి అధికారులకు, 4న జిల్లా కలెక్టర్లకు, 6న సిఎస్‌కు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. 7న రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం ఉంటుందన్నారు. 10న కామారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ సభ నిర్వహించి, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు కొమ్ముకాసేలా కొన్ని బిసి సంఘాలు ఉద్యమ కార్యాచరణను మార్చుకోవడం విచారకరమన్నారు. ఎస్‌సి,ఎస్‌టి, బిసి జెఎసి అధ్యక్షులు విశారదన్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు 42శాతం బిసి రిజర్వేషన్ల కపట వైఖరితో ఉన్నాయన్నారు. సమావేశంలో సమితి నేతలు ఎస్. దుర్గయ్య గౌడ్, ఆల్మెన్ రాజ్, అయిలి వెంకన్నగౌడ్, కె.వి.గౌడ్, బైరు శేఖర్, చెన్న శ్రీకాంత్ లింగేశ్ యాదవ్, అవ్వారు వేణు తదితరులు పాల్గొన్నారు.

## అన్‌లైన్ టికెట్స్‌లో ఘరానా మోసం

వారంలో 10 కేసులలో 20 మంది అరెస్ట్..

**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** సైబారాబాద్ కమీషనరేట్ పరిధీలో సైబర్ క్రైమ్ పోలీసులు అన్‌లైన్ ట్రావెల్ టికెట్స్‌లో ఘరాన మోసం నిర్వహించిన 10 కేసులలో 20 మంది నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం సైబర్ క్రైమ్ డిసిపి మాట్లాడుతూ సైబారాబాద్ పోలీసులు 3కోట్ల విలువైన అన్‌లైన్ టికెట్ బుకింగ్, వాలెట్ మోసాన్ని బట్టబయలు చేశామని తెలిపారు. సైబర్ నేరాలపై కట్టుదిట్టమైన చర్యలు చెపడుతూన్నామని అక్టోబర్ నెలలో 10కేసులు వెలుగు చూసాయని 10 కేసులలో దక్షణ భారతదేశంలోని పలు రాష్ట్రాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఓక ప్రసిద్ధ ట్రావెల్ కంపెనీ నిర్వహిస్తున్న అన్‌లైన్ టికెట్ బుకింగ్‌లో వారు చెలిస్తున్న డబ్బుకు వారు ఇస్తున్న టికెట్‌లకు పోంతన లేకుండా ఉంటున్నాయని టికెట్లలో భారీ వ్యత్యాసంతో మోసాలు నిర్వహిస్తున్నారని దక్షణ భారతదేశంగా సోదాలు నిర్వహించి 20మంది నిందుతులను అరెస్ట్ చేశామని, 20మంది నిందుతులలో 14 మంది ట్రేడింగ్ మోసాలకు పాల్పడ్డారని, వారి వద్ద నుండి 24 మొబైల్ ఫోన్లు, 19 సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకొని దార్యప్తు చేస్తున్నామని తెలిపారు. విచారణలో నిందుతులు పలు రాష్ట్రాలకు చేందిన వారని దేశ వ్యాప్తంగా విస్తరించిన సైబర్ నేరజాలాలు బయట పడ్డాయాని తెలిపారు.

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్న నారాయణ స్కూల్స్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** విద్యార్థుల్లో పబ్లిక్ స్పీకింగ్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసంతో పాటు సృజనాత్మకతను అభివృద్ధి చేయడానికి మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్ సీజన్ 6 కార్యక్రమాన్ని నారాయణ స్కూల్స్ విజయవంతంగా నిర్వహించింది. ఈ పోటీ విద్యార్థులలో సమర్థవంతమైన కమ్యూనికేషన్ స్కిల్స్, విశ్లేషణాత్మక ఆలోచన మరియు స్వీయ భావవ్యక్తీకరణను ప్రోత్సహించే లక్ష్యంతో రూపుదిద్దింది. గత 6 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ పోటీ, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని నారాయణ స్కూల్స్‌ల్లో నిర్వహిస్తున్నారు. తద్వారా నారాయణ స్కూల్ ఇప్పుడు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా ఎదిగింది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నారాయణ క్యాంపస్‌లల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్ జూలై నుండి అక్టోబర్ 2025 వరకు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో కొనసాగుతోంది. 1 వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యార్థులు "నేను జంతువులతో మాట్లాడగలిగితే", "నేను సూపర్ హీరో అయితే", " ప్రపంచంలో నేను మార్చాలనుకునే ఒక విషయం" వంటి సృజనాత్మకమైన ఆలోచనాత్మక అంశాలపై ప్రసంగించారు. ఇవి విద్యార్థులలో సామాజిక చైతన్యాన్ని పెంచుతూ, తరగతి గదులను దాటి ఆలోచించే దిశగా ప్రేరేపించాయి. ఈ అంశాలు పిల్లల సృజనాత్మకత, కుతూహలంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని వెలికితీశాయి. 8 9వ తరగతి విద్యార్థులు అయితే, సంయుక్త రాజ్య సమితి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎస్డిజిఎస్) ఆధారంగా గుణాత్మక విద్య, లింగ సమానత్వం, ఆరోగ్యం మరియు శ్రేయస్సు, శుద్ధ జలము మరియు పారిశుద్ధ్యం, కాలుష్య నియంత్రణ వంటి సామాజిక, గ్లోబల్ అంశాలపై ప్రసంగించారు. విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు ప్రదానం చేశారు. పిల్లలు తమ ఆలోచనలను ఆత్మవిశ్వాసంతో వ్యక్తం చేసినప్పుడు, వారు తమ కలలకు ఒక అడుగు దగ్గరవుతారు అని నారాయణ విద్యాసంస్థ నమ్ముతోందన్నారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ సింధూర నారాయణ మాట్లాడుతూ నారాయణ స్కూల్సో ప్రతి విద్యార్థి తన స్వరాన్ని కనుగొని, దానిని అర్థవంతంగా వినిపించే ధైర్యాన్ని పొందాలని తెలిపారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ కేవలం చదువు ఒక్కటే కాదు, విద్యార్థి సమగ్రాభివృద్ధి కోసం అన్నిరకాల కార్యక్రమాలు చదువులో భాగంగా అందించటం నారాయణ ప్రత్యేకత అని పేర్కొన్నారు. మాస్టర్ ఆరేటర్, స్పెల్ బి వంటి కాంటెస్టతో విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించటంతో పాటు వారిలోని ప్రతిభను వెలికితీస్తున్నామన్నారు. విజేతలకు బహుమతుల ప్రదానం చేసి విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించేందుకు కృషి

రంగారెడ్డి జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి ఉషా



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** తూఫాను వర్షాలతో దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిణి ఉషా తెలిపారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో తూఫాను వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఉషా మాట్లాడుతూ తూఫాను వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఎవరు అదైర్య పడోద్దని, దైర్యంగా ఉండాలని, నష్టపోయిన పంటల వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఒక్క మొగిలిగిద్ద గ్రామమే కాకుండా రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ఉన్న గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులతో దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించడం జరుగుతుందని వివరించారు. రైతులు ఎటువంటి అదైర్యం పడకుండా 33శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగితే వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా సర్వే చేయించి వివరాలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏ అన్నదాత కూడా అదైర్య పడకుండా దైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అన్ని విధాల అదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్‌కుమార్, విస్తరణ అధికారి తేజ్‌కుమార్‌తోపాటు రైతులు ఉన్నారు.

### 157ఎకరాల్లో పంట నష్టం

**కేశంపేట:** తూఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మండలంలోని 12గ్రామాల్లో 157ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని కేశంపేట మండల వ్యవసాయ అధికారిణి శిరిష తెలిపారు. గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటించి పంటలు నష్టపోయిన రైతులతో మాట్లాడారు.తూఫాన్ కారణంగా జరిగిన నష్టంపై సమగ్ర నివేధిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల వారిగా వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన అన్నదాతల వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వం నుండి తగిన ఆర్థిక సహాయం వచ్చే విధంగా కృషి చేయనున్నట్లు పేర్కొన్నాకరు. దాంతో వ్యవసాయ పోలాల వద్దకు నేరుగా వెళ్ళి నష్టపోయిన పంటల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ వినయ్‌తో పాటు రైతులు ఉన్నారు.





### 4ఎకరాల బొప్పాయి తోట నేలపాలు

మొంథ తూఫాన్ కారణంగా నాగులు ఎకరాల బొప్పాయి పంట పూర్తిగా నేలపాలు అయిందని రైతు పంది రాంరెడ్డి వివరించారు. కేశంపేట మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో తూఫాన్ ప్రభావంతో ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షాలకు కాత, పూత దశలో ఉన్న 4ఎకరాల బొప్పాయి పంట నేలపాలు కావడంతో అన్నదాత పంది రాంరెడ్డి కంటతడి పెట్టి కన్నీరు మున్నీరుగా విలపించారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి బొప్పాయి తోటను సాగుచేస్తే నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని రైతు రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికొచ్చే సమయంలోనే నేలపాలు కావడంతో పంట సాగుకోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలంటూ అన్నదాత తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. తూఫాను వర్షానికి నష్టపోయిన తనను ప్రభుత్వమే ఆదుకొని పరిహారం చెల్లించేందుకు కృషి చేయాలని రైతు పంది రాంరెడ్డి కోరారు.



# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో తాండూరు ఎంఎల్ఎ

**ప్రజాపక్షం/తాండూరు :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి వెంగల్‌రావు డివిజన్ యాదగిరినగర్‌లోని 141బూత్ నుండి 145వ బూత్ వరకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. నవిన్‌యాద్‌ను అత్యాధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సక్షేమ పథకాలే తమ గెలుపుకు నిదర్శనంగా మిగులుతాయని తెలిపారు.
ఈ ఎంఎల్ఎ వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి, గోపాల్, మనోజ్, కిరణ్ తదితర, అక్బర్ బాబ తదితరులు ఉన్నారు.



## సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల మద్దతు
### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్

**కూకట్‌పల్లి/ప్రజాపక్షం :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలందరూ పెద్ద ఎత్తున తమ మద్దతు తెలియజేస్తున్నారని, జూబిహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 50వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. గురువారం జూబ్లీహిల్స్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవీన్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మహిళలు యువకుల మద్దతు కాంగ్రెస్‌కి ఉందన్నారు. టిఆర్ఎస్ పాలనపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు దోచుకుతిన్నారని విమర్శించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని నిర్ణయించుకున్నారన్నారు. ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, కిలారి మనోహర్, మందలపు సాయిబాబు, హనుమంతరావు, మల్లేష్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.





## మూడుచింతలపల్లి తహసీల్దార్ సుచరితకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మూడుచింతలపల్లి తహసీల్దార్‌గా సుచరిత గురువారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన వెంకటనర్సింహారెడ్డి బదీలిపై కలెక్టరెట్‌కు వెళ్లడంతో ఆ స్థానంలో కాప్రాలో తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సుచరిత మూడు చింతలపల్లి మండల రెవెన్యూ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. కాగా నూతన తహసీల్దార్‌గా విచ్చేసిన సుచరితను లక్ష్మాపూర్ గ్రామ యువ నాయకుడు క్యాతం మధుకృష్ణ పూలబొకేతో శాలువాతో ఘనంగా సన్మానించారు. రైతుల, ప్రజల రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుటకు కృషి చేయాలని నూతన తహసీల్దార్ సుచరితను కోరినట్లు క్యాతం మధుకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌చారి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## చిట్టిగిద్ద గ్రామంలో దత్తాత్రేయ స్వామి విగ్రహా ప్రతిష్ఠ

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలో దత్తాత్రేయ స్వామి విగ్రహా ప్రతిష్ఠ గ్రామ నాభిశిల బొడ్రాయి పునఃప్రతిష్టాపన మహోత్సవంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ పాల్గొని, స్వామి వార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ, గ్రామ నాభిశిల బొడ్రాయి పునఃప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరినారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు బొడ్రాయి నాభి పండుగను జరుపుకుంటు అమ్మవారి ఆశీస్సులు మండల ప్రజలకు ప్రతి ఒక్కరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బి బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, మాజీ ఉపసర్పంచ్ సంగారెడ్డి,దయాకర్ రెడ్డి, బందయ్య గౌడ్, రాంరెడ్డి, మల్లేష్, సురేష్, మహేష్, రాజేష్, రమేష్, పార్టీ నాయకులు, భక్తులు మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## ఘనంగా బిల్డర్ పొలిశెట్టి బాబురావు దశదినకర్మ వేడుకలు

**ప్రజాపక్షం/కాప్రా :** ఎస్‌రావు నగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ బిల్డర్ క్రాంతి బిల్డర్ ప్రొప్రైటర్ పొలిశెట్టి బాబురావు దశదినకర్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. బాబురావు చిత్రపటానికి ఎమ్మెల్సీ భాను ప్రసాద్, బిఆర్ఎస్ శ్రేణులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనిరెడ్డి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కాంగ్రెస్ పాలనలోనే ప్రజల జీవితాల్లో మార్పు
### టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి /ప్రజాపక్షం :** కాంగ్రెస్ పాలనలోనే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందని టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా నవీన్ యాదవ్‌తో కలిసి ఎర్రగడ్డ డివిజన్‌లోని ఆనంద్‌నగర్, బంజారా నగర్, ప్రేమ్‌నగర్, ఓల్డ్ సుల్తాన్‌నగర్, జామియా మసీద్, నూర్ మసీద్, న్యూస్ సుల్తాన్‌నగర్, నేతాజీనగర్, రాజీవ్ నగర్ పార్క్ కాలనీలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వవిప్,



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు డా.ఆర్. భూపతిరెడ్డి, తూడి మేఘారెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, డా.రాజేష్‌రెడ్డి, శ్రీగణేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఇన్‌చార్జీ చైర్మన్లు ఇనగాల వెంకట్‌రామ్ రెడ్డి, చైర్మన్ వరంగల్ కుడ, గుత్తా అమిత్‌రెడ్డి చైర్మన్ తెలంగాణ విజయ డెయిరీ డెవలప్‌మెంట్, తహర్‌బిన్ హమ్దాన్ చైర్మన్ ఉర్దూ అకాడమీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్ మాత్రమేనని అన్నారు. యువ నాయకుడు, విద్యావంతుడు, సేవ కార్యక్రమాలతో ప్రజలకు చేరువైన వ్యక్తి అని తెలిపారు. నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో నరసింహాయాదవ, మస్తాన్ రెడ్డి, సుంకన్న, శేఖర్ గజానంద్, రాముగౌడ్, అహమద్, హర్షద్ సోను, జెల్ల శివ, సతీష్ రెడ్డి, అరుణ్‌గౌడ్, రాము, పల్లపు వేణు, జాకిర్ పాషా, సురేందర్, కృష్ణమూర్తి స్థానిక నాయకులు, కార్యకర్తుల, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి నిరుపేదకు ఇళ్లు
### మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇళ్లు లేని ప్రతి నిరుపేదకు ఇళ్లు కట్టించే బాధ్యత నాదేనని. మేడ్చల్ నియోజకవర్గాన్ని గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతానని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. గురువారం అలియాబాద్ మున్సిపాలిటి తుర్కపల్లిలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంబించి నూతన గృహ ప్రవేశంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో బాగంగా మేడ్చల్ నియోజకవర్గానికి సూమారుగా 3 వేల ఇండ్లను కేటాయించాడని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారికి ప్రభుత్వం వెంటనే నిధులను మంజూరి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలందరు సుభిక్షంగా, సంతోషంగా ఉన్నారని ప్రజలందరు కాంగ్రెస్ పాలన కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. మరో పదేళ్లు సిఎంగా రేవంత్‌రెడ్డి కొనసాగుతారని, అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



వేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, జిల్లా ఆర్‌టిఎ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి, మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, ఎఎంసి డైరక్టర్ బిక్షపతి, అలియాబాద్ మాజి సర్పంచ్ కమతం కృష్ణారెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు ఊరడి వెంకటేష్, ఇన్‌చార్జ్ టిపివో విజయ్ కుమార్, భూమిరెడ్డి, కొమ్ము వినోద్, బండి సతీష్, లబ్దిదారులు, గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అణచివేత చర్యలకు పోతే ప్రజాగ్రహం తప్పదు : ఎంపి ఈటల

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** మోంథా తుఫాను ప్రభావంతో తీవ్ర పంట నష్టాలను చవిచూసిన రైతాంగాన్ని ఆదుకొనేందుకు అధికార యంత్రాంగం ద్వారా యుద్ధప్రాతిపదికన క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి పూర్తి స్థాయిలో ఆదుకోవాలని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ కోరారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్న మంత్రులు నష్టపోయిన రైతుల వద్దకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణా రాష్ట్రంలోని ఉత్తర జిల్లాల్లో మొంథా తుఫాను రైతాంగానికి విషాదాన్ని మిగిల్చిందన్నారు. శామీర్‌పేటలో తన నివాసంలో గురువారం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది తెలంగాణాలో అతివృష్టితో 35 శాతానికి పైగా వర్షం కురిసి తీవ్ర నష్టాలను కల్గించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరవాలని, రైతాంగ సహాయ కార్యక్రమాల్లో మంత్రులు, అధికార యంత్రాంగం పాల్గొని సహాయ కార్యక్రమాల్లో పాల్గొని ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలంటూ కళాశాల యాజమాన్యాలు డిమాండ్ చేస్తుంటే బకాయిలు చెల్లించకపోగా మరో పక్క విజిలెన్స్ దాడులతో భయభ్రాంతులకు గురిచేస్తోందన్నారు. ఈ బకాయిలను సైతం వెంటనే చెల్లించాలన్నారు.
భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఎంపి ఈటెల తన నివాసంలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాఎంపి యూనిటి మార్క్ వాల్క్ ఫర్ యూనిటి, వాల్క్ ఫర్ భారత్ పేరిట రూపొందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## జమ్ముకశ్మీర్‌లో ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు డిస్మిస్

**శ్రీనగర్ :** ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) మనోజ్ సిన్హా గురువారం ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను తొలగించారు. అధికారులు ఈ విషయాన్ని తెలియజేశారు. గత 5 సంవత్సరాలలో లెఫ్టినెంట్ గవర్నర్ నేతృత్వంలోని పరిపాలన రాజ్యాంగంలోని ఆర్టికల్ 311ని ఉపయోగించి ఇప్పటి వరకూ దాదాపు 80మంది ప్రభుత్వ ఉద్యోగులను సర్వీస్ నుండి తొలగించింది. ఉగ్రవాదంపై లెఫ్టినెంట్ గవర్నర్ అనుసరిస్తున్న 'జీరో టాలరెన్స్' విధానంలో భాగంగా, జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రవాద పర్యావరణ వ్యవస్థపై విస్తృత అణిచివేతలో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు చెప్పారు. లష్కరే తోయిబా (ఎల్‌ఇటి) సంస్థకు మద్దతు ఇచ్చే కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొన్న గులాం హుస్సేన్, మాజిద్ ఇక్బాల్ దార్ అనే ఇద్దరు ఉపాధ్యాయులను లెఫ్టినెంట్ గవర్నర్ సర్వీస్‌ల నుండి తొలగించినట్లు వారు తెలిపారు. 2004లో హుస్సేన్ రెహ్‌బార్‌ఏతాలీమ్ (ఆర్‌ఇటి) ఉపాధ్యాయుడుగా నియమితుడై 2009లో రెగ్యులరైజ్ చేయబడ్డాడని, రైసీలో మహోర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, కల్వాలో పోస్టింగ్ పొంది అక్కడ విధులు నిర్వర్తిస్తున్నాడు. వర్గా లు వెల్లడించిన ప్రకారం... హుస్సేన్ లష్కరే తోయిబా కోసం ఉగ్రవాద కార్యకలాపాలను నిర్వహించడానికి రహస్యంగా పనిచేస్తున్నాడు. ఓవర్‌గ్రౌండ్ వర్కర్ (ఓ.జి.డబ్ల్యు)గా రైసీ మరియు పరిసర ప్రాంతాలలో ఉగ్రవాద నెట్‌వర్క్‌ను బలోపేతం చేసే పనిని అతనికి అప్పగించారు. అయితే అతడు 2023లో అరెస్ట్ అయ్యాడు. చట్ట అమలు సంస్థలు, నిఘా సంస్థల నుండి దర్యాప్తు అధికారులు సేకరించిన ఆధారాల ప్రకారం.. హుస్సేన్ ఎన్‌క్రిప్టెడ్ మెస్సేజింగ్ అప్లికేషన్స్ ద్వారా లష్కరే తోయిబా ఉగ్రవాదులు మహ్మద్ ఖాసీమ్, గులామ్ ముస్తఫాలతో సంప్రదింపులు జరిపేవారని తేలింది. 'ఆఇద్దరూ ఆయన హ్యాండ్లరుగానే ఉన్నారు. గులాం హుస్సేన్ వారి ఆదేశాల ప్రకారం ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. అతడు స్థానికంగా ఒక మార్గం ద్వారా నిధులను అందుకున్నాడు. ఆ నిధులను తర్వాత ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే మార్గంగా తెలిసిన ఉగ్రవాదుల కుటుంబాలకు పంపిణీ చేశాడు. ఉగ్రవాదుల నియామకానికి డబ్బును పంపిణీ చేశాడు. అంతేకాకుండా లాజిస్టిక్స్ కోసం కూడా చెల్లించాడు' అని వర్గాలు తెలిపాయి. అతడు వివిధ మార్గాల ద్వారా క్రమం తప్పకుండా పార్శిళ్లు, వేర్వేరు మార్గాల ద్వారా ఆర్థిక సహాయం కూడా పొందుతున్నాడని వారు చెప్పారు. తన తండ్రి మరణం తర్వాత కారుణ్య కారణాలపై మాజిద్ ఇక్బాల్ దార్ పాఠశాల లాబొరేటరీ అసిస్టెంట్‌గా నియమించబడ్డాడు. తర్వాత 2019లో ఉపాధ్యాయుడిగా పదోన్నతి పొందాడు.



## అనాథాశ్రమంలో జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కాప్రా :** కాప్రా బిఆర్ఎస్ నేత రేగళ్ల సతీష్ రెడ్డి కుమారుడి కిరణ్ జన్మదిన వేడుకలను కాప్రాలోని అనాథాశ్రమంలో నిర్వహించారు. అనంతరం అక్కడ ఉంటున్న వృద్ధులకు అన్నదానం, పండ్ల పంపిణీ చేసారు. పుట్టిన రోజుల పేరిట చేసే ఆడంబర ఖర్చులను సేవాకార్యక్రమాలకు వినియోగించటాన్ని బాల్య దశ నుండి పిల్లలకు అలవరచటమే దీని లక్ష్యం అన్నారు.

## 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఎక్తా దివస్
### నవాబుపేట్ ఎస్సై జి.పుండ్లిక్



**ప్రజాపక్షం/నవాబుపేట్ :** భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఎక్తా దివస్ నిర్వహించబడును. అందులో భాగంగా నవాబ్ పేట్ ఆర్కతల ఎక్స్ రోడ్ నుండి వట్టిమీనేపల్లి గ్రామం వరకు నవాబ్‌పేట్ పోలీసుల ఆధ్వర్యంలో నేడు ఉదయం నిర్వహించే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించబడుతుంది. కావున నవాబ్‌పేట్ మండల ప్రజలు, యువకులు, విద్యార్థులు, గ్రామస్తులు అందరూ హాజరై విజయవంతం చేయగలరని నవాబుపేట్ ఎస్సై జి.పుండ్లిక్ తెలియజేశారు.



## నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి
### ఎమ్మెల్యే కాలే యాదయ్య

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** తెలంగాణ సంస్కృతిలో బొడ్రాయి (నాభి) పండుగను ఘనంగా జరుపుకుంటారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని,ఆయురారోగ్యాలతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలో శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మరియు గ్రామ నాభి శీల బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని,స్వామి వార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గారు మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మరియు గ్రామ నాభిశిల బొడ్రాయి పునః ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చేర్మెన్ పోలీస్ రాం రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## అనుమతి లేని షెడ్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం
### నిజాంపేట్ కార్పొరేషన్ అధికారులపై విమర్శల వెల్లువ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** అనుమతి లేకుండా నిర్మించిన అక్రమ షెడ్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్యులకే చట్టాలు వర్తిస్తాయా.. నేతలకు, అధికార పార్టీ నాయకులకు వర్తించవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిరుపేదలు చిన్న దుకాణం కోసం రేకుల షెడ్డుని నిర్మించుకుంటే ఫిర్యాదులు వచ్చాయంటూ ఆగమేఘాల మీద కూల్చివేసే అధికారులకు అనుమతి లేకుండా నిర్మించే అక్రమ షెడ్లు కనిపించడం లేవా అని పలువురు నిలదీస్తున్నారు. సామాన్యులు నిర్మించే అక్రమ నిర్మాణాలపై ఏ విధంగా చర్యలు తీసుకుంటారో అదేవిధంగా నేతలకు వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి గ్రామంలో ఓ కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్, మాజీ కార్పొరేటర్ అనుమతి లేకుండా భారీ షెడ్డుని నిర్మించి ఏకంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనుమతులు లేకుండా నిర్మించే బహుళ నిర్మాణాలకు, అక్రమంగా నిర్మించే షెడ్లకు కార్పొరేషన్ అధికారులు నోటీసులను జారీ చేసి చర్యలు తీసుకుంటుంటారు. కానీ బాచుపల్లిలో ఓ నేత నిర్మించిన షెడ్డుకి ఎలాంటి అనుమతులు ఉన్నాయని, కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా చూసీచూడనట్లుగా వదిలేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## నిబంధనలు గాలికొదిలిన మసాజ్ సెంటర్‌లు

**ప్రజాపక్షం/ఉప్పల్ :** ధనార్జనే ధ్యేయంగా ఇన్‌స్పెక్టర్ ర్యాంకు కలిగిన అధికారులు మాత్రమే మసాజ్ సెంటర్‌లపై దాడులు చెయ్యాలనే నిబంధనలు ఉండంతో విచ్చలవిడిగా బినామీ పేర్లతో ఉప్పల్, నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలు తుంగలో తొక్కి మసాజ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 2025లో ఉప్పల్, నాచారం, హబ్సిగూడా పరిసర ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న స్పా సెంటర్ (మసాజ్ కేంద్రాలపై) పోలీసులు దాడులు జరిపి ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 3 మసాజ్ సెంటర్లు, నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని 3 మసాజ్ సెంటర్‌లు చట్టవిరుద్ధమైన అసాంఘిక కార్యక్రమాలు క్రాస్ మసాజ్‌లు చేస్తున్నట్లు గుర్తించి రిట్ పిటిషన్ నంబర్ 16281/2010 హైకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించారని తనిఖీల సమయంలో కస్టమర్ రికార్డుల సరైన నిర్వహణ లేకపోవడం, అర్హత లేని థెరపిస్టులను నియమించడం, మూసి ఉన్న గదులను గుర్తింపు, థెరపిస్టు చేసే ప్రాంతాలలో సిసి కెమెరాలు లేకపోవడం గుర్తించి ఆయా కేంద్రాలపై కేసులు నమోదు చేసిన పోలీసులు, అలా కేసులు నమోదు చేసిన కొద్ది రోజులలోనే మళ్ళీ మసాజ్ సెంటర్ లను ప్రారంభి మళ్ళీ క్రాస్ మసాజ్ చేస్తున్నారని పలువులు మసాజ్ సెంటర్ లకు వెళ్లిన వారు ఫిర్యాదులు 100 డయల్ చేసి ఫిర్యాదులు చేస్తున్నారు.

## ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/ఉప్పల్ :** ఉప్పల్ నుండి నారాపల్లి వరకు వేసే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో పలు సంవత్సరాలుగా జాప్యం జరుగుతున్నది. 2017లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టులో ఆర్థిక సమస్యలు, మొదటి కాంట్రాక్టర్ ఒప్పుకోవడం వంటివి కారణంగా పనులు నిలిచిపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం కొత్త కాంట్రాక్టర్లతో పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ప్రభుత్వం యత్నిస్తోంది. దసరా 2026నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొనే లక్ష్యం ఉంది. ప్రస్తుతానికి రోడ్డు గుంతలు పూడ్చడం, రిపేర్లు చేయడం వంటి మార్గ సంరక్షణ కార్యకలాపాలు సదరు కాంట్రాక్టర్ల ద్వారా నిర్వహించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు, వాహనదారులు చెబుతున్నారు. పిలర్లు పూర్తి అయిన ప్రాంతాలలో రోడ్డు వేసి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేస్తే ప్రయాణం కి సులువుగా ఉంటూ ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఉంటుంది అని స్థానికులు కోరుతున్నారు. బారికేడ్లు లేకుండా వదిలివేయడంతో వాహనదారులు ఇష్టానుసారంగా ఎక్కడ పడితే అక్కడ రోడ్డు క్రాస్ చేస్తూ ప్రమాదాల బారినపడుతున్నారు అని స్థానికులు తెలుపుతున్నారు. దర్బార్ బార్ దగ్గర జలమండలి పైప్ లైన్ లీక్ కారణంగా రోడ్డు బురదగా మారి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పిలర్లు నిర్మాణ ప్రాంతాల్లో స్పష్టమైన సైన్ బోర్డులు లేకపోవడం వలన వాహనదారులు సరైన మార్గనిర్దేశం లేక ఆందోళనగా ఉన్నారు. స్థానికులు, ప్రజాసంఘాల దృష్టికి తీసుకెళ్తూ, రోడ్లు పూడ్చడం,ట్రాఫిక్ బారికేడ్లు ఏర్పాటు చేయడం, సైన్ బోర్డులను






పెట్టడం వంటి చర్యలు తక్షణమే రోడ్లు భవనాలు, మున్సిపల్, ప్రాజెక్టు అధికారులు చేపట్టాలని కోరుతున్నారు. ఇవి లేకపోవడం వలన నిత్యం ట్రాఫిక్ ప్రమాదాలు తదితర సమస్యలు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు.

# రీల్

## నవంబర్ 1, 2 తేదీల్లో సినిమాటికా ఎక్స్ పో

### సినిమాటోగ్రాఫర్ పి.జి. విందా



హైదరాబాద్ హైటెక్ సిటీలోని నవోటెల్ హెచ్ఐసిసిలో నవంబర్ 12 తేదీలలో జరిగే ఈ సినిమాటికా ఎక్స్పో 2025 ద్వారా ప్రపంచ సినిమా దిశగా మన అడుగులు వేస్తున్నాం. తెలుగు సినీ పరిశ్రమకు గర్వకారణమైన ఈ ఎక్స్పోను 'సినిక్ క్రియేటర్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో, IndiaJoy సహకారంతో నిర్వహిస్తున్నాం. ఈ 3వ ఎడిషన్లో ఫ్యూజిఫిల్మ్ వంటి ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్లు పాల్గొంటున్నాయి. సినిమాటోగ్రఫీ, వీ ఎఫ్ ఎక్స్ , వర్చువల్ ప్రొడక్షన్, ఏ ఐ ఫిల్మ్‌మేకింగ్ వంటి ఆధునిక సాంకేతికతలపై మాస్టర్ క్లాసులు, వర్క్‌షాపులు మరియు నెట్వర్కింగ్ సెషన్లు జరగనున్నాయి. ఈ సంవత్సరం మా థీమ్ భారతీయ సినిమాను గ్లోబల్ వేదికపై నిలబెట్టే మా దృక్పథం. 2023లో ఇండియాలో తొలిసారి ఫిల్మిటిక్ ఎక్స్పోగా సినిమాటికా గుర్తింపు పొందిందని ప్రముఖ సినిమాటోగ్రాఫర్ పి.జి. విందా చెప్పారు. 2024లో వర్చువల్ ప్రొడక్షన్, ఏఐ టెక్నాలజీని పరిచయం చేసి కొత్త దిశలో అడుగేసింది. 2025లో మా గౌరవనీయ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు హాలీవుడ్ టు హైదరాబాద్ కాన్సెప్టుగా భారతీయ సినిమాను అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లే కొత్త మైలురాయిగా ఈ ఎడిషన్ నిలుస్తుంది. సినిమా, టెక్నాలజీ, ఆర్ట్, మరియు కల్చర్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భారత సినిమా పరిశ్రమలో సాంకేతిక విప్లవానికి మార్గదర్శకంగా నిలవడం మా లక్ష్యం. మన దిశను ఇది మన సినిమా భవిష్యత్తు కోసం మన సమిష్టి కృషి అవసరం. హైదరాబాద్ నుంచి హాలీవుడ్ దాకా, మన సృజనాత్మకతకు గ్లోబల్ వేదికగా నిలిచే ఈ ప్రయాణంలో ప్రతి సినీ ప్రొఫెషనల్, ప్రతి టెక్నీషియన్ భాగస్వామి కావాలి అని ఆయన కోరారు.

## 'ప్రేమిస్తున్నా' ట్రైలర్ రిలీజ్ చేసిన వెంకీ



వరలక్ష్మి పప్పుల ప్రజెన్స్‌లో కనకదుర్గా రావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరి కొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లుగా నటించారు. పోస్ట్ ప్రొడక్షన్స్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ప్రేమిస్తున్నా సినిమా నవంబర్ 7న థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకీ అట్లూరి మాట్లాడుతూ... ''ప్రేమిస్తున్నా ట్రైలర్ బాగుంది, నవంబర్ 7న విడుదల కాబోతున్న ఈ సినిమా సక్సెస్ అవ్వాలని సాత్విక్ వర్మ, ప్రీతీ నేహకు మంచి పేరు రావాలని, దర్శకుడు భను కు నిర్మాత కనకదుర్గారావు గారికి బెస్ట్ విషెస్ తెలుపుతున్నాను అన్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ లభించింది, ఆలాగే ట్రైలర్ యూట్యూబ్ లో మిలియన్ వ్యూస్ తో ప్రేక్షకాధారణ పొందింది. శ్యామల ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ అందించారు, అనిల్ కుమార్ అచ్చు గట్ల ఈ సినిమాకు సంభాషణలు రాయడం జరిగింది, ఈ సినిమాకు నిర్వహణ మర్రి రవికుమార్, ఎడిటర్ శిరీష్ ప్రసాద్.

## వైవిధ్యమైన కథతో '12ఏ రైల్వే కాలనీ'



అల్లరి నరేష్ నటించిన యూనిక్ థ్రిల్లర్ '12A రైల్వే కాలనీ' ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకుంది. పొలిమేర, పొలిమేర 2 చిత్రాలతో గుర్తింపు తెచుకున్న డాక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ చిత్రానికి షోరన్నర్గా వ్యవహరిస్తూనే కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. ప్రతిష్టాత్మక శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్పై పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మించిన ఈ చిత్రంలో నాని కాసరగడ్డ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆయనే ఎడిటర్. 12ఏ రైల్వే కాలనీ నవంబర్ 21న ప్రపంచవ్యాప్తంగా బిగ్ స్క్రీన్లలోకి రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్లో అల్లరి నరేష్ ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫోజ్ లో డ్యాన్సర్స్ గ్రూప్‌తో కలిసి కనిపిస్తున్నారు. మేకర్స్ విడుదల చేసిన స్పెషల్ వీడియో ఆకట్టుకుంది.అల్లరి నరేష్ ఈ చిత్రంలో డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రను పోషిస్తున్నారు. పొలిమేర సిరీస్లో ఆకట్టుకున్న డాక్టర్ కామాక్షి భాస్కర్ల ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషించారు.కుశేంద్ర రమేష్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.అల్లరి నరేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల, సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనీష్ కురువిల్లా, మధుమణి నటిస్తున్నారు.

## ఆ క్యారెక్టర్‌ను సందీప్ రెడ్డి రిజెక్ట్

### 'ది గర్ల్ ఫ్రెండ్' - దర్శకులు రాహుల్ రవీంద్రన్



రశ్మిక మందన్న, హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు రాహుల్ రవీంద్రన్ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. నేను కాలేజ్ లో ఉన్నప్పుడు చూసిన ఒక ఇన్సిడెంట్ ఆధారంగా 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా కథ రాశాను. అప్పట్లో వచ్చిన ఓ పాట కూడా నన్ను ఈ కథ రాసేందుకు ఇన్స్ పైర్ చేసింది. ఇలా టైమ్ ఉన్నప్పుడు కొన్ని స్క్రిప్ట్స్ చేసుకున్నాను. ఆహా వాళ్లు మాకొక ప్రాజెక్ట్ చేయండి అని అడిగారు. వారికి 'ది గర్ల్ ఫ్రెండ్' కథ పంపాను. నేను, రశ్మిక, గీతా ఆరట్స్ కాంబినేషన్ లో ఒక సినిమా చేయాల్సి ఉండేది. 'ది గర్ల్ ఫ్రెండ్' కథను అల్లు అరవింద్ చదివి దీంట్లో సినిమాకు కావాల్సిన కంటెంట్ ఉంది. ఓటీటీకి వద్దు సినిమానే చేద్దామని అన్నారు. రశ్మిక, మా కాంబోలో ముందు అనుకున్న కథ పక్కనపెట్టి ఈ కథనే సినిమాగా మొదలుపెట్టాం.రశ్మికకు స్క్రిప్ట్ పంపినప్పుడు చదివి చెప్తానంది. రెండు రోజుల్లోనే స్క్రిప్ట్ మొత్తం కంప్లీట్ గా చదివి కాల్ చేసింది. ఈ మూవీ మనం వెంటనే చేస్తున్నాం, ఇలాంటి కథ ఆడియెన్స్ కు చెప్పాలి, ఒక అమ్మాయిగా నేను ఈ కథకు చాలా కనెక్ట్ అయ్యాను, బయట ఉన్న అమ్మాయిలు అందరికీ నేను ఇచ్చే బిగ్ హగ్ ఈ సినిమా అని చెప్పింది. నేను ఏ కథ రాసినా నా స్నేహితులు సమంత, వెన్నెల కిషోర్, అడివి శేష్, డైరెక్టర్ సుజీత్..ఇలా కొంతమందికి పంపిస్తుంటా. అలా 'ది గర్ల్ ఫ్రెండ్' కథ కూడా పంపాను. సమంత ఈ స్క్రిప్ట్ చదివాక, నేను కాదు మరొక హీరోయిన్ అయితేనే ఈ మూవీకి బాగుంటారని సజెషన్ ఇచ్చింది.ఒక జంట లైఫ్ లో ఇలా జరిగింది అనేది నాకు తెలిసిన పద్ధతిలో చూపించాను. అంతే కానీ ఎలాంటి సందేశాలు, నీతులు చెప్పలేదు. సినిమా చూసి ఆడియెన్స్ ఆలోచించుకుంటారనే నమ్మకం ఉంది. నేను ఇవాళ మంచిది అనుకున్నది ఐదేళ్ల తర్వాత కరెక్ట్ కాదు అని నాకే అనిపించవచ్చు. అందుకే ఎవరికీ మెసేజ్ లు ఇచ్చే ధైర్యం చేయను. ఇంటెన్స్ ఎమోషన్ ఉన్న లవ్ స్టోరీని రియలిస్టిక్ అప్రోచ్ లో చేశాం. 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ లోని విక్రమ్ క్యారెక్టర్ కోసం సెర్చ్ చేశాను. ఈ అబ్బాయి కాలేజ్ లో అడుగుపెట్టగానే చాలామంది అమ్మాయిలు ఇష్టపడతారు అనేలా కనిపించాలి అనుకున్నా. దసరా సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూలో దీక్షిత్ ను చూసి ఇతను విక్రమ్ క్యారెక్టర్ కు బాగుంటాడు అనిపించింది. మూవీలో హీరో హీరోయిన్స్ పీజీ స్టూడెంట్స్. ఒక లెక్చరర్ రోల్ ఉంది. ఆ క్యారెక్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చేస్తే బాగుంటుంది అనిపించింది. ఆయనను అప్రోచ్ అయితే వద్దు, నన్ను స్క్రీన్ మీద చూడగానే ఆడియెన్స్ నవ్వుతారు అని రిజెక్ట్ చేశారు. చివరకు ఆ రోల్ నేనే చేయాల్సివచ్చింది. అనూ ఇమ్మాన్యుయేల్ కూడా తన క్యారెక్టర్ కు పర్ఫెక్ట్ గా సెట్ అయ్యింది. హేషమ్ అబ్దుల్ వాహాబ్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. నెకట్స్ నేను డైరెక్ట్ చేయబోయో రెండు ప్రాజెకట్స్ ఓకే అయ్యాయి. వాటి వివరాలు త్వరలో తెలియజేస్తాను. ఈ రెండు సినిమాల తర్వాత రశ్మిక నేను కలిసి మరో సినిమా చేయబోతున్నాం. ఆ కథ లైన్ గా రశ్మికకు నచ్చింది. ఇంకా స్క్రిప్ట్ చేయాల్సి ఉంది. మా కాంబోలో ఆ మూవీ వస్తుంది.

## నవంబర్ 6న 'వృషభ' విడుదల

### మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్



నటించిన పాన్ ఇండియన్ మూవీ 'వృషభ'లో హీరోగా నటిస్తున్నారు. కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై 'వృషభ' చిత్రాన్ని శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహి పరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న 'వృషభ' సినిమాకు నంద కిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ప్రెస్టీజియస్ మూవీని నవంబర్ 6న ఈ సినిమా విడుదల చేస్తున్నారు.

నిర్మాత ఏక్తా కపూర్ మాట్లాడుతూ ''ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీగా రూపొందిస్తోన్న 'వృషభ' సినిమాను నవంబర్ 6న విడుదల చేస్తున్నామని తెలియజేయటానికి సంతోషిస్తున్నాం. ఇది నా హృదయానికి ఎంతో దగ్గరైన కథ. బలమైన భావోద్వేగాలు, లార్జర్ దేన్ లైఫ్ డ్రామాతో ఇండియన్ సినిమాను గొప్పగా ఆవిష్కరిస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్పీరియెన్స్ను అందించటానికి సిద్ధంగా ఉన్నాం'' అన్నారు. మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సమర్జిత్ లంకేష్, రాగిణి ద్వివేది, నయన సారిక తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. సామ్ సి.ఎస్ సంగీతం అందించిన ఈ చిత్రానికి రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్ చేశారు. ఎస్.ఆర్.కె, జనార్ధన మహర్షి, కార్తీక డైలాగ్స్ రాసిన ఈ చిత్రానికి పీటర్ హెయిన్స్, స్టంట్ సిల్వ, నిఖిల్ యాక్షన్ కొరియోగ్రఫీ చేశారు.

## మార్చి 19న 'టాక్సిక్'విడుదల



రాకింగ్ స్టార్ యశ్ హీరో గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్'. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే 'టాక్సిక్' మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాని హాలీవుడ్ స్థాయికి ధీటుగా తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్ వాయిదా పడనుందంటూ పుకార్లు వచ్చిన నేపథ్యంలో ఫిల్మ్ క్రిటిక్ తరరణ్ ఆదర్శ్ నిర్మాతలను సంప్రదించి విడుదల తేదీపై క్లారిటీ తీసుకున్నారు. 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్అప్స్' సినిమా రిలీజ్ డ్వే వచ్చిన రూమర్స్‌కి చెక్ పెట్టారు. సినిమా రిలీజ్ డేట్లో ఎలాంటి మార్పు లేదని నిర్మాతలు ప్రకటించినట్లే మార్చి 19, 2026కే విడుదలవుతుందని ప్రకటించారు. ఏప్రిల్ నెల నుంచి పోస్ట్ ప్రొడక్షన్లో భాగంగా విఎఫ్ఎక్స్ పనులు ప్రారంభమయ్యాయి. మరో వైపు యష్ ముంబైలో రామాయణ సినిమా షూటింగ్ను స్టార్ట్ చేశారు. టాక్సిక్ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ వర్క్ వచ్చే ఏడాది జనవరి నుంచి ప్రారంభమవుతుంద'ని తెలియజేశారు. ఇంకా 140 రోజులు మాత్రమే ఉన్నాయని తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. టాక్సిక్ మూవీ మార్చి 19, 2026లో విడుదలవుతుందని పేర్కొంది. కెజియఫ్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ తర్వాత యష్ నటిస్తోన్న సినిమా 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్అప్స్' . గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమా ఇంగ్లీష్, కన్నడలో తెరకెక్కుతోంది. దీన్ని హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై వెంకట్ కె. నారాయణ, యష్ సంయుక్తంగా నిర్మిస్తోన్న టాక్సిక్: ఎ ఫెయిరీ ఫర్ గ్రోన్అప్స్, దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా ఒకేసారి విడుదలవుతూ ఈ పండుగ సీజన్ను మరింత ఉత్సాహభరితంగా మార్చేందుకు సిద్ధమవుతోంది.

## అద్భుత విజయం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన చర్చల తర్వాత ట్రంప్ సానుకూల ధోరణి ప్రదర్శించినా, ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఉద్రిక్తతలు పూర్తిగా తొలగిపోయాయని చెప్పలేమని పరిశీలకులు అంటున్నారు పిటిఐ కథనం ప్రకార,. ఇరుదేశాలు తయారీ రంగంలో ఆధిపత్యం కోసం, కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో ఆధిక్యం సాధించడానికి, రష్యా–ఉక్రేన్ యుద్ధం వంటి ప్రపంచ వ్యవహారాలలో ప్రభావం చూపడానికి పోటీ పడుతున్నాయి. రెండోసారి వైట్ హౌస్ లోకి తిరిగి వచ్చిన తర్వాత ట్రంప్ విధించిన కఠిన సుంకాలు, వాటికి ప్రతిగా చైనా అరుదైన భూలోహాల ఎగుమతిపై విధించిన పరిమితులు, ఈ సమావేశానికి అత్యవసరతను తెచ్చాయి. ఇరుపక్షాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రమాదంలోకి నెడే స్థాయిలో విరోధం వద్దన్న అవగాహనలో ఉన్నట్లు కనిపిస్తోంది. కాగా, సమావేశం ప్రారంభంలో జిన్‌పింగ్ ముందుగానే సిద్ధం చేసుకున్న ప్రసంగాన్ని చదివారు. 'మన దేశ పరిస్థితులు భిన్నమైనందున ప్రతి విషయంలో ఏకాభిప్రాయం ఉండకపోవచ్చు. ప్రపంచంలోని రెండు ప్రధాన ఆర్థిక వ్యవస్థలు అప్పుడప్పుడు విభేదించడం సహజం' అని అనువాదకుడి ద్వారా జిన్‌పింగ్ తెలిపారు. ఆసియాపసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ సదస్సు ప్రధాన వేదిక గ్యోంగ్జు నగరానికి 76 కి.మీ దక్షిణంగా ఉన్న దక్షిణ కొరియా పోర్ట్ సిటీ బుసాన్‌లో జరిగిన ట్రంప్, జిన్‌పింగ్ భేటీపై చైనా ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. ట్రంప్ చైనా వస్తువులపై అదనంగా 100 శాతం దిగుమతి పన్ను విధిస్తానని ఇటీవల చేసిన హెచ్చరికను అమలు చేయబోవడం లేదని సమావేశానికి ముందు అమెరికా అధికారులు సూచన ప్రాయంగా తెలిపారు. చైనా కూడా అరుదైన భూలోహాల ఎగుమతిపై పరిమితులను సడలించడమే కాకుండా అమెరికన్ సోయాబీన్లను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్న సంకేతాలు ఇచ్చింది. దీనితో అగ్ర నేతల మధ్య భేటీలో చర్చలు ఫలవంతమయ్యాయని అంటున్నారు.

## బీమా తిరస్కరించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

వెలుపల జరిగిందని, అందువల్ల, బీమా పాలసీ పరిధికి వెలుపల ఉంది కాబట్టి బాధితుడికి లేదా బాధితుడిపై ఆధారపడినవారికి పరిహారాన్ని తిరస్కరించడం న్యాయ భావనకు అభ్యంతరకరంగా ఉంటుందని, ఎందుకంటే ప్రమాదం అతడి తప్పు లేకుండానే జరిగింది కాబట్టి అప్పుడు బీమా కంపెనీ కచ్చితంగా చెల్లించాల్సి ఉంటుంది' అని ధర్మాసనం పేర్కొంది. వాహన యజమాని, బీమా సంస్థ అయిన 'ది న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్' దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేస్తూ సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. 2014 అక్టోబరు 7న ఒ మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తిని అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపిన వాహనం ఢీకొట్టింది. ఫలితంగా అతడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మోటారు ప్రమాద క్లెయిమ్స్ ట్రిబ్యునల్ వడ్డీతో సహా రూ.18.86లక్షల పరిహారంగా చెల్లించాలని తీర్పు ఇచ్చింది. పరిహారం చెల్లించిన మొత్తంతో బాధపడుతున్న పిటిషనర్, ట్రిబ్యునల్ పరిహారాన్ని సరిగ్గా లెక్కించలేదని కర్ణాటక హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. బీమా సంస్థ పాలసీలో పేర్కొన్న షరతులను బీమాదారుడు ఉల్లంఘించారన్న కారణంపై బీమా కంపెనీ కూడా ట్రిబ్యునల్ ఆదేశాన్ని సవాల్‌చేసింది. ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును నెరవేర్చాలని బీమా కంపెనీని హైకోర్టు ఆదేశించింది. యజమాని నుండి ఆ మొత్తాన్ని తిరిగి పొందే హక్కును మంజూరు చేసింది. ముందుగా పరిహారం చెల్లించి, తర్వాత యజమాని నుండి రికవరీ చేయాలనే హైకోర్టు ఆదేశాన్ని బీమా సంస్థ సవాల్ చేయగా, యజమాని తన నుండి రికవరీకి అనుమతిస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని సవాల్ చేశాడు.

## నిందితుడు హతం

(మొదటి పేజీ తరువాయి)

తరలించగా చికిత్స పొందుతూ చనిపోయినట్లు సమాచారం. ముంబయి పవయా ప్రాంతంలోని ఆర్ఏ యాక్టింగ్ స్టూడియోలో రోహిత్ ఆర్య అనే వ్యక్తి గత నాలుగైదు రోజులుగా ఆడిషన్స్‌ను నిర్వహిస్తున్నాడు. గురువారం ఉదయం 8–14 ఏళ్ల వయసులోపు ఉన్న 100 మంది చిన్నారులు స్టూడియోకు వచ్చారు. కొంత సమయం తర్వాత చిన్నారులను బయటకు పంపించిన రోహిత్.. కొంత మందిని మాత్రం బంధించాడు. దీంతో భయాందోళనలకు గురైన పిల్లలు స్టూడియో కిటికీల నుంచి సాయం కోసం అరిచారు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమివ్వడంతో రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. నిందితుడికి సర్దిచెప్పేందుకు పోలీసులు ప్రయత్నాలు చేసినప్పటికీ వారిని విడిచి పెట్టేందుకు అతడు నిరాకరించాడు. చిన్నారులకు హాని కలిగిస్తానని బెదిరించడంతో అప్రమత్తమైన రెస్క్యూ బృందం.. బాత్‌రూమ్ ద్వారా లోనికి ప్రవేశించి 17 మంది చిన్నారులు సహా 19 మందిని సురక్షితంగా రక్షించింది. ఆ సమయంలోనే నిందితుడు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం నుంచి ఎయిర్‌గన్, కొన్ని రసాయనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అంతకుముందు ఓ ఆడియో విడుదల చేసిన నిందితుడు.. తన పేరు రోహిత్ అని, ఆత్మహత్యకు బదులు చిన్నారులను నిర్బంధించాలనే ప్లాన్ రచించినట్లు వెల్లడించాడు. తనకు డబ్బులు వద్దని, కొంతమందితో మాట్లాడాలని, వారి నుంచి కొన్ని సమాధానాలు తెలుసుకోవాలని పేర్కొన్నాడు.

## ఢిల్లీలో భారత్ ఇంటర్నేషనల్ రైస్ కాన్ఫరెన్స్

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తెలంగాణ స్టాల్




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** న్యూఢిల్లీలో నిర్వహిస్తున్నభారత్ ఇంటర్నేషనల్ రైస్ కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ బియ్యం ఎగుమతి సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ఉద్దేశంతో ఈ కాన్ఫరెన్స్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు ఆహార, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర వివరించారు. ఈ కాన్ఫరెన్స్ వచ్చిన వివిధ దేశాల ప్రతినిధుల దృష్టిని తెలంగాణ స్టాల్ ఆకర్షించిందన్నారు. కువైట్, ఆఫ్రికా దేశాల ప్రతినిధి.. ఎన్‌సిఈఎల్ ఎండి ఉనుపోమ్ కౌసిక్, ఇండియన్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రేమ్ గార్గ్, దేశ వ్యాప్తంగా ఉన్న అనేక మంది ప్రముఖ బియ్యం ఎగుమతిదారులు తెలంగాణ స్టాల్‌ను సందర్శించారని తెలిపారు. ఎంటియూ 1010, ఆర్ఎన్ఆర్ 15048, బిపిటి 5204, కెఎన్ఎం 1638, కెఎన్ఎం 118 జై శ్రీరామ్, హెచ్ఎంటీ సోనా, చిట్టిముత్యాలు వంటి ప్రీమియం రకాల బియ్యాన్ని తెలంగాణ స్టాల్‌లో ప్రదర్శించినట్లు స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో పండించే బియ్యాన్ని ఇప్పటికే పిలిప్పిన్స్‌కు ఎగుమతి చేస్తున్నామని, అలాగే మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేసేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. బియ్యం ఎగుమతి పెరిగితే.. తెలంగాణ రైతులకు చాలా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ కమిషనర్, ఎక్స్‌అఫీషియో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం. స్టీఫెన్ రవీంద్ర, సెక్రెటరీ కోఆర్డినేషన్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్ ,ఇతర పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### హైదరాబాద్‌లో నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయంలో..

## విజిలెన్స్ అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** విజిలెన్స్ అవేర్నెస్ వీక్2025 సందర్భంలో, తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, హైదరాబాద్ సిటీ–I యూనిట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆర్‌టిసి ఎక్స్ రోడ్‌లోని నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ రూరల్ డెవలప్‌మెంట్ ( నాబార్డ్ ) తెలంగాణ ప్రాంతీయ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నాబార్డ్ జనరల్ మేనేజర్ ఆర్. గణపతి, డిజిఎం (అడ్మిన్) ఎం.వి.ఎస్.ఎస్. శ్రీనివాస్, హైదరాబాద్ సిటీ–I ప్రాంతీయ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి జి. శ్రీనివాస్, నాబార్డ్ డిజిఎంలు, సిబ్బంది, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారులు హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రాముఖ్యత, పాత్ర, బాధ్యతలపై చర్చ జరిపి, ప్రతి ఉద్యోగి సమాజం పట్ల కలిగిన భాగస్వామ్య బాధ్యతను గుర్తు చేశారు. విధి నిర్వహణలో నిబద్ధత, జవాబుదారితనం, పారదర్శకత ఎంతో ముఖ్యమని నాబార్డ్ అధికారులకు వివరించారు. తాజాగా ప్రారంభించిన అధికారిక ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ హ్యాండిల్ @tgvigenfo, టోల్‌ఫ్రీ నెంబర్ 14432 లపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు.

## రేపటి నుంచి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్




**ప్రజాపక్షం/హైదరాబాద్:** డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 నవంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతుందని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వైజర్ (పిఎఫ్ఎ) హేమ సునీత తెలిపారు. ఈ మేరకు సికింద్రాబాద్ రైల్ నిలయంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 పోస్టర్‌లను హేమ సునీత గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ఆర్థిక సలహాదారు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ అభిషేకానందరావుతో పాటు పిఎఫ్ ఏ కార్యాలయం లోని ఇతర సీనియర్ అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ఎస్‌డిఆర్‌ఎఫ్, పిఆర్ నిధులు వాడుకోండి

### అప్రమత్తతతో ప్రమాదాన్ని నివారించగలిగాము

### వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తుఫాను నేపథ్యంలో సహాయ, పునరావాస చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్లు ఎస్‌డిఆర్‌ఎఫ్, పిఆర్27 నిధులను ఉపయోగించుకుని తదుపరి 30 రోజులలో రాటిఫై చేసుకోవాలని కలెక్టర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ కేబినెట్ 48 గంటలు ముందుగా అందరినీ అలర్ట్ చేయడం, ప్రభుత్వ యంత్రాంగం అందుకు అనుగుణంగా స్పందించడంతో ప్రాణ నష్టాన్ని, భారీ ఆస్తి నష్టం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగామని డిప్యూటీ సిఎం అన్నారు. రానున్న 24 గంటలు కలెక్టర్లు ఇతర అధికారులు సైక్లోన్ మాన్యువల్ ప్రకారం సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం దురదృష్టకరం, కృష్ణా జిల్లా నుంచి నల్లగొండ, ఖమ్మం జిల్లా మీదుగా వెళ్లడంతో ఉత్తర తెలంగాణలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని డిప్యూటీ సిఎం తెలిపారు. అధికారులు అప్రమత్తమై పత్తి తడవకుండా టార్పాలిన్లు కప్పడం, గోదాముల్లోకి పత్తి పంటను తరలించడంతో పత్తి పంటను కాపాడుకోగలిగామన్నారు. తుఫాను నేపథ్యంలో ఉత్తర, దక్షిణ సిఎండిలు మొదలుకుని విద్యుత్ శాఖ యావత్తు తుఫాను సహాయ చర్యల్లో నిమగ్నమయ్యాయని డిప్యూటీ సిఎం తెలిపారు. భారీ తుఫాను వచ్చినప్పటికీ ఎక్కడా విద్యుత్ సమస్య తలెత్తకుండా మొబైల్ వ్యాన్లు పెట్టుకుని సిబ్బంది ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకుంటూ ముందుకు వెళ్లారని వివరించారు.

తుఫాను నేపథ్యంలో రెండు డిసామ్‌ల పరిధిలో సబ్ స్టేషన్లు దెబ్బతినగా ఏడు సబ్ స్టేషన్ లను తిరిగి పునరుద్ధరించారని, మిగిలిన నాలుగు సబ్ స్టేషన్లను పునరుద్ధరిస్తారని వివరించారు.

## యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టాలి

### అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మెంథా తుఫాన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసేందుకు క్షేత్రస్థాయిలో బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ చేశారు. వరికి ఎకరా ఒక్కంటికి రూ.30వేలు పత్తికి 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలన్నారు. అదేవిధంగా తేమతో సంబంధం లేకుండా మార్కెట్కు వచ్చిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఇసుక మేటలు పెట్టిన భూములను చదును చేసి సేద్యానికి అనుకూలంగా తయారు చేయటానికి ఖర్చు అంచనా వేసి ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. పూర్తిగా నష్టపోయిన మిరప తోటలకు ఎకరాల 50 వేలు నష్టపరిహారం చెల్లించాలి. వరదలో కొట్టుకుపోయి మరణించిన కోళ్లు, గొర్లు, పశువులకు అంచనా కట్టి తగిన విధంగా నష్టపరిహారం అందజేయాలన్నారు.

## రాష్ట్రపతి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారత రాజ్యాంగ ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌ను నియమించేందుకు రాష్ట్రపతి సంతోషంగా ఉన్నారు. ఆయన నవంబర్ 24 నుంచి బాధ్యతలు చేపట్టనున్నారు' అని పోస్టులో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న సిజెఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com